




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 99 పేజీలు: 8+16 వెల: 6.50







# రాజన్న సేవలో ప్రధాని మోడీ



బుధవారం వేములవాడ ఆలయంలో కోడె మొక్కులు చెల్లించుకున్న ప్రధాని మోడీ



ప్రత్యేక పూజలు చేసిన పిఎం

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని బుధవారం భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దర్శించుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని వేములవాడకు వచ్చారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా వేములవాడకు చేరుకున్న మోడీకి హెలిప్యాడ్ వద్ద పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ప్రత్యేక భద్రత మధ్య ఆలయంలోని ఉత్తర ద్వార దర్శనం నుంచి గుడిలోకి చేరుకున్నారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం స్థానాచార్యులు భీమా శంకర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఆశీర్వదించి, స్వామి శేష వస్త్రంకప్పి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయంలో మోడీని కలిసేందుకు దాదాపు 150 మందికి అనుమతించారు. దర్శనం తర్వాత ప్రతి ఒక్కరికి అభివాదం చేస్తూ మోడీ ముందుకు కదిలారు. మోడీని చూసిన భక్తులు మోడీ మోడీ అంటూ కేరింతలు వేస్తూ జై శ్రీరామ్ అంటూ హర్షద్వానాలతో చప్పట్లు కొట్టారు. అనంతరం బిజెపి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించేందుకు బయలు దేరారు. దర్శనం సమయంలో ఆలయంలో అర్చకులకు తప్ప భద్రత నేపథ్యంలో ఆలయ అధికారులకు ప్రవేశం కల్పించలేదు.

# రిజర్వేషన్లు రద్దు చేయం

>> ప్రజలు చూశారని మోదీ గుర్తు చేశారు. రాజ్యాంగానికి ఎలాంటి రక్షణ లేదని, మతపరంగా రిజర్వేషన్లు ఇవ్వకూడదని స్పష్టంగా ఉన్నా కర్ణాటకలో బీసీ రిజర్వేషన్లకు కోతపెట్టి ముస్లింలకు ఇచ్చారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మాత్రం కాంగ్రెస్ వైఖరి చెప్పడం లేదని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. కేంద్రంలో మొదటిసారి బీజేపీ అధికారంలోకి వచ్చాక దళిత వర్గానికి చెందిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశాం..రెండో సారి వచ్చాక ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేశామని తెలిపారు. ఆ ఆదివాసి బిడ్డను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించి ఓడించాలని యత్నించిందని ఆరోపించారు. మన దేశంలో చాలా మంది ప్రజలు శరీరరంగు నలుపు ఉంటుందని, దాని ఆధారంగా ఆ వ్యక్తి యోగ్యతను నిర్ణయిస్తారా ..? శ్రీకృష్ణుడి రంగు కూడా నలుపు అని గుర్తించాలి అని మోదీ తెలిపారు. దక్షణాది ప్రజలు ఆఫ్రికన్లలా కనిపిస్తారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత శామ్‌పిట్రోడా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన వేళ ప్రధాని ఈ విధంగా స్పందించారు. దేశాని విభజించాలని కాంగ్రెస్ చూస్తోందని, శరీర రంగు ఆధారంగా ప్రజలను అవమానిస్తే తాను సహించబోనని ప్రధాని హెచ్చరించారు.

**ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తాం..**

ఇప్పటి వరకు దేశంలో మూడో విడత ఎన్నికలు పూర్తయ్యాయని ప్రధాని తెలిపారు. ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని మేదీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ బూతద్దం పెట్టి చూసిన కనిపించడం లేదని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు రద్దు చేయబోమని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్లు మాత్రమే రద్దు చేస్తామన్నారు. మీరు వేసే ఓటుతో ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థలో మెరుగు పడ్డామని, కాశ్మీర్ దేశంలో అంతర్భాగం అయిందని అన్నారు. వ్యవసాయ ఆర్థిక రంగాలను కాంగ్రెస్ పార్టీ సమస్యలుగా మార్చిందని ఆరోపించారు.

ఫసల్ బీమా యోజన ప్రవేశ పెట్టి రైతులను ఆదుకుంటున్నామని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ పార్టీలుగా మారి అవినీతికి కేరాఫ్ అయ్యాయని ఆరోపించారు. తెలంగాణను కాపాడాలంటే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను వెల్లగొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు బీఆర్ఎస్ ఏదో సాధిస్తుందని అనుకున్నామని, కానీ కుటుంబ ప్రయోజనాలకోసమే పని చేసిందని ఎద్దేవ చేశారు. అదే ధోరణిలో కాంగ్రెస్ పార్టీ వెళ్తుందని విమర్శించారు. అప్పటి ప్రధాని పీవీ నర్సింహా రావును కాంగ్రెస్ పార్టీ అవమానపరిచిందని, బీజేపీ మాత్రం గౌరవం ఇచ్చిందని గుర్తుచేశారు.

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎన్నో విమర్శలు చేసిందని, కాళేశ్వరం అవినీతి అయిందని అన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు దొంగలే అని విమర్శించారు. తెలంగాణ ట్రిబుల్ ఆర్ సినిమాకు ఏ విధంగా కలెక్షన్ వచ్చిందో అదే విధంగా కాంగ్రెస్‌లో జరుగుతుందని అన్నారు. డబుల్ ఆర్ విషయంలో తెలంగాణ ప్రజలు విముక్తి కావాలని కోరారు. యువ రాజు రాహుల్ గాంధీ ప్రొద్దున లేస్తే పదే పదే అంబానీ ఆదాని, అంబానీ ఆదానీ అంటూ విమర్శ చేస్తూ ఉండే వాడని, ఈ మధ్యలో అంబానీ ఆదానీలపై విమర్శలు ఎందుకు ఆపారో వాళ్ల మధ్యల ఏం జరిగిందో తెలియదన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించడానికి కృషి చేస్తున్నారని ఆరోపించారు. అక్కడ ఎంఐఎంకు బీజేపీ గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు. అయోధ్య రామ మందిరం విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో అడ్డంకులు సృష్టించిందన్నారు. రామ మందిరం నిర్మాణం ఆపేందుకు ఎన్ని కుట్రలు చేసిన ఆలయాన్ని నిర్మించుకోవడం గర్వంగా ఉందని తెలిపారు. వరంగల్, మహబూబాబాద్. కరీంనగర్, పెద్దపల్లి, ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థులు అరూరి రమేష్, సీతారామ్‌నాయక్, బండి సంజయ్, గోమాస శ్రీనివాస్, గొడెం నగేష్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీ అభ్యర్థులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విదేశాలకు వెళ్లేందుకు సిబిఐ కోర్టు అనుమతి కోరిన జగన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే8:** విదేశాలకు వెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాంపల్లిలోని సిబిఐ కోర్టు అనుమతి కోరారు. ఈనెల 17 నుంచి జూన్1 మధ్య లండన్, స్విట్జర్లాండ్,ఫ్రాన్స్ వెళ్లేందుకు అనుమతించాలని పిటీషన్ దాఖలు చేశారు. దేశం విడిచి వెళ్లొద్దన్న బెయిల్ షరతులు సడలించాలని కోరారు.

సిఎం జగన్ పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన నాంపల్లి సిబిఐ కోర్టు కౌంటరు దాఖలు చేయాలని సిబిఐని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను గురువారం నాటికి వాయిదా వేసింది.

## కాంగ్రెస్ ఓవర్సీస్ చైర్మన్ పదవికి శాంపిట్రోడా రాజీనామా

>> ముందే తాజాగా జాతి వివక్ష వ్యాఖ్యలుచేయడంపై దుమారం రేగింది. భారత్‌లోని భిన్నత్వం గురించి పిట్రోడా మాట్లాడుతూ జాతి వివక్ష వ్యాఖ్యలకు పాల్పడ్డారు. తూర్పున ఉన్నప్రజలుచైనీయుల్లాపశ్చిమవాసులు అరబ్బులుగా, ఉత్తరాదివాళ్లు శ్వేతజాతీయులుగా, దక్షిణాదివాళ్లు ఆఫ్రికన్ల మాదిరిగా కనిపిస్తారని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బిజెపినేతలుమండిపడుతున్నారు. వారసత్వ పన్నుపై ఇటీవల కాంగ్రెస్‌మేనిఫెస్టో విడుదలచేసిన అనంతరం పిట్రోడా వారసత్వ పన్నుపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. అమెరికాలో వారసత్వ పన్ను ఉంది. దానిప్రకారం ఒకవ్యక్తి దగ్గర 100 మిలియన్ల డాలర్ల విలువైన సొత్తు ఉందనుకుంటే ఆ వ్యక్తి మరణం తర్వాత అందులో సుమారు 45శాతం మాత్రమే వారసులకు బదిలీ అవుతుంది. మిగిలిన 55శాతాన్ని ప్రభుత్వం స్వాధీనంచేసుకుంటుంది. అదొక ఆసక్తికరమైన అంశం ఇది న్యాయంగానే ఉందని పిట్రోడా వ్యాఖ్యలుచేసారు. 2023లో జూన్‌లోకూడా రామమందిరంపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసి వార్తల్లోకి వచ్చారు. భారత్ ఎదుర్కొంటున్న నిరుద్యోగం,ద్రవ్యోల్బణం, విద్య,ఆరోగ్యసమస్యలను దేవాలయాలు పరిష్కరించలేవని అన్నారు.

# బీభత్సానికి భారీగా ప్రాణనష్టం

>> చేసుకుంది. అంతే కాకుండా హైదరాబాద్ సిటీలోని పలు ప్రాంతాలలో ప్రజలు వర్ష బీభత్సానికి ప్రాణాలు కోల్పోయారు. వర్షం కురిసే సమయంలో కరెంటు స్తంభాన్ని తాకి విద్యుత్ఘాతానికి గురైన ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన బహద్దూర్‌పురా ప్రాంతంలో చోటు చేసుకుంది. కాగా బాచుపల్లి ప్రాంతంలో జరిగిన దుర్ఘటన కలకలం రేపింది. కట్టడంలో ఉన్న భవంతి ప్రహరీ గోడ కూలి ఏడుగురు వలస కార్మికులు మరణించారు. మరోపక్క నాళాలో పడి వరదకు కొట్టుకొచ్చిన ఇద్దరు బేగంపేటలో శవాలై తేలారు. వర్ష తాకిడి వల్ల రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయినవారి సంఖ్య అధికారికంగా పదమూడుకు చేరగా, గల్లంతైనవారితో కలిపి ఆ సంఖ్య దాదాపు 17 వరకూ ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. మంగళవారం సాయంత్రం 5:00 గంటల నుంచి అర్ధరాత్రి వరకూ నగరంలో కురిసిన కుండపోత వర్షాపు వరదల్లో గల్లంతైన వారి సంఖ్య ఇంకా తెలియాల్సి ఉందని, నీటి వేగం వల్ల చెట్లలోనూ, మారుమూల పొదలు వంటి ప్రాంతాలలోనూ, కాలవలు, చెఱువుల్లోనూ పలువురు కొట్టుకుపోయే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు. నగర పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో నమోదయిన మిస్సింగ్ కంప్లైంట్లను పరిశీలించిన పోలీసులు ఈ మేరకు కనబడకుండా పోయిన ప్రజల ఆచూకీకై ఆరా తీస్తున్నారు.

**గోడ కూలి ఏడుగురు మృతి:** వర్షం తాకిడికి 30 అడుగుల గోడ కూలి ఏడుగురు కార్మికులు మరణించిన దుర్ఘటన బాచుపల్లి ప్రాంతంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, మేడ్చెల్ జిల్లా బాచుపల్లి ప్రాంతంలో రేణుకా ఎల్లమ్మ కాలనీలో సుమారు రెండు వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో రెసిడెన్షియల్ బిల్డింగ్ నిర్మాణంలో ఉంది. ఈ నిర్మాణంలో పని చేస్తున్న ఒడిశా, చతీస్ఘడ్ ప్రాంతాలకు చెందిన వలస కార్మికులు కన్‌స్ట్రక్షన్ జరుగుతున్న ప్రదేశంలోనే రేకుల షెడ్లలో జీవిస్తున్నారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి భవనం చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడ సరైన నాణ్యత లేకపోవడం వల్ల ఒక్కసారిగా కుప్పకూలి వలస కార్మికుల నివాసాలపై పడడంతో ప్రమాదం సంభవించింది. వారిలో ఏడుగురు సిథిలాల కింద చిక్కుకుని ప్రాణాలు కోల్పోగా, ఐదుగురు గాయాల పాయయ్యారు. మృతుల్లో ఇద్దరు మహిళా కార్మికులతో పాటూ నాలుగేళ్ళ బాబు కూడా ఉండడం వల్ల ఈ ఘటన స్థానికంగా అందరినీ కలచివేసింది. తక్షణమే సమాచారం అందడంతో హుటాహుటీన సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసులూ, జీహెచ్‌ఎంసీ సిబ్బందీ, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందీ బుధవారం తెల్లవారుఝామున వరకూ శ్రమించి గోడ సిథిలాలను తొలగిస్తూ క్రమక్రమంగా వాటి కింద నుంచి విగత జీవులను బయటకు తీశారు. గాయాలైన వారిని ఆసుపత్రికి తరలించారు. కుకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు ఘటనా స్థలాన్ని పరిశీలించి, గోడ కూలి ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు. ఈమేరకు బిల్డర్, కూలీల కాంట్రాక్టర్ తదితర సిబ్బందిపై కేసు నమోదు చేశారు.

**వరదలో కొట్టుకొచ్చిన శవాలు:** మంగళవారం కురిసిన భారీ వర్ష తాకిడికి నగరంలో డ్రైనేజిలు పొంగి పొర్లడంతో వరదలో రెండు శవాలు కొట్టుకు వచ్చిన దుర్ఘటన బేగంపేట ప్రాంతంలో చోటు చేసుకుంది. బేగంపేట ఓల్డ్ కస్టమ్స్ బస్తీ నాళాల్లో గుర్తుతెలియని ఇద్దరి యువకుల మృతదేహాలు కొట్టుకువచ్చాయి. బస్తీ వాసుల నుంచి సమాచారం అందుకున్న బేగంపేట పోలీసులు, క్లూస్ టీమ్, డీఆర్ఎఫ్ టీమ్ మృతదేహాలున్న స్థలానికి చేరుకుని, మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని శవ పరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతి చెందిన ఇద్దరి వయసూ 40 నుంచి 45 మధ్యన ఉంటుందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, గుర్తు తెలియని శవాలు ఎవరివనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

# బిజెపికి ఓట్లు శుద్ధ దండగ

>> రూపాయల బకాయిలు విడుదల చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు, నిజామాబాద్ కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి జీవన్‌రెడ్డి మచ్చలేని నాయకుడన ఆయన కితాబు ఇచ్చారు. ఆర్మూర్‌లో బిజెపికి వేసిన ఓట్లు శుద్దదండుగ అయిందని ఆయన అన్నారు. జీవన్‌రెడ్డికి వ్యవసాయం అంటే ఏంటో తెలుసు పసుపు బోర్డు సాధించుకొని వస్తాడు. రైతులు నల్లచట్టాలకు వ్యతిరేకంగా మోడీతో పోరాడిన పంజాబ్ రైతుల పౌరుషం ఈ ఎన్నికల్లో నిజామాబాద్ రైతులు చూపాలని సూచించారు. వచ్చే ఖరీఫ్ నుంచి ధాన్యం కు క్వింటాల్‌కు 500 బోనస్ ఇచ్చి కొనే బాధ్యత నాది అని ఆయన అన్నారు. 9వ తేదిలోగా రైతుబంధు వేస్తాం లేకపోతే అమరవీరుల స్థూపం వద్ద ముక్కుభూమికి రాస్తావా అని ఆయన అన్నారు. కెసిఆర్ రైతు బంధు వచ్చిందో రాదో రైతుల అకౌంట్లు చూడు అని ఆయన అన్నారు.69లక్షల రైతుల అకౌంట్లలో నిధులు వేశాం అని ఆయన తెలిపారు.ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేసి సిద్దిపేటకు పట్టినశని వదిలిస్తా అని చెప్పారు.ఆర్మూర్ సిద్దుల గుట్టసాక్షిగా చెబుతున్నా ఆగస్టు 15లోగా రుణమాఫి చేస్తా అని ఆయన అన్నారు. ఆర్మూర్ మునిసిపాలిటి నిర్మాణం కోసం 16కోట్లు మంజూరు చేస్తున్నాని ఆయన తెలిపారు.

## తెలంగాణ భవన్ జూన్ 4న క్లోజ్

>> గుర్తుచేశారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా షర్మిల బాధ్యత చేపట్టిన తర్వాత కాంగ్రెస్ కాస్త మెరుగుపడిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలుడిన తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో క్యాంపు పెట్టామని, తానుమూడు రోజులు తనకు కేటాయించిన రూమ్ నుంచి కాలు బయట పెట్టలేదని చెప్పారు.

తాను ఢీల్లీ వెళ్ళి పైరవీలు చేసుకున్నానని కొందరు ప్రచారం చేశారని తాను ఎక్కడకి వెళ్లలేదని అన్నారు. తనకు ముఖ్యమంత్రి కాదు ..మంత్రి పదవికావాలని కూడా ఢిల్లీకి పోలేదని సిఎం రేవంత్‌రెడ్డి తనకు మంచి మిత్రుడని పదేళ్లపాటు ఆయనే సిఎంగా కొనసాగుతారని కోమటిరెడ్డి పేర్కొన్నారు. అలాగే మోదీ సహా బిజెపి నేతలు చేస్తున్న ఆర్‌ఆర్ ట్యాక్స్ ఆరోపణలను కోమటిరెడ్డి ఖండించారు. తాము అధికారంలోకి వచ్చాక ఒక్కటెండర్ పిలవలేదని, జీతాలు ఇవ్వలేని పరిస్థితుల నుంచి ఒకటోతేదీనే వేతనాలు ఇస్తున్నామని వెల్లడించారు. ఇవి మోదీకి కనిపించడం లేదా? అని నిలదీశారు. ఉత్తరాదిన బిజెపి వ్యతిరేకత వచ్చిందని అందుకే దక్షిణాది సీట్ల కోసం విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## కర్ణాటక నుంచి 2.25 టిఎంసీల నీరు రాష్ట్రానికి విడుదల

>> నరగంతో పోలిస్తే కర్ణాటక జిల్లాలు,కృష్ణా బేసిన్ ప్రాజెక్టుల కింద ఉన్న నగరాల్లో పరిస్థితి మెరుగ్గా ఉందని చెప్పారు. రాబోయే మూడు నెలలకు సొంత నీటి అవసరాలను అంచనా వేసిన తర్వాత తెలంగాణ రాష్ట్రం చేసిన అభ్యర్థనపై కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ విషయంపై బెంగుళూరులో చీఫ్ ఇంజనీర్ విజయ్ భాస్కర్‌రెడ్డి, ఇతర అధికారుల బృందం కర్ణాటక నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశమై ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 09-05-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
శు.పాడ్యమి ఉ.6.22, విదియ తె.4.18
కృత్తిక రా.11.55, వర్జ్యం రా.3.09-4.40
దు.సా.ఉ.10.03-10.54, మ.3.12-4.03
శుభసమయం ఉ.6.21-8.02,
మ.12.26-2.32
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. స్థాన మార్పు సూచనలు వుంటాయి.

**వృషభం :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. మిత్రుల సహాయ సహకారాలు అందుకుంటారు.

**మిథునం:** దూరప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం:**బంధువర్గం నుండి విలువైన సమాచారం అందుతుంది. శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారమవుతాయి. చేపట్టిన పనులలో పూర్తవుతాయి.

**కన్య :** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. స్వల్పధనలాభం పొందుతారు.

**తుల :** వాహన సౌఖ్యం పొందుతారు. సోదరుల నుండి ఆసక్తి కరమైన సమాచారం తెలుసుకుంటారు.

**వృశ్చికం:**కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. బంధువుల ద్వారా ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** కుటుంబ సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఋణ వత్తిడులు తొలగుతాయి.

**కుంభం :** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. దైవ దర్శనం చేసుకుంటారు.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వాహనాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## వరంగల్‌లో నా యువ మిత్రుడిని కలిశా..

### ఓ చిన్నారిని ఎత్తుకున్న మోడీ.. ఫోటో ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే8:** వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజీ షెడ్యూల్‌తో ప్రచారంలో దిగిన ప్రధాని నరేంద్రమోడీ ఓ చిన్నారితో సరదాగా గడిపారు. వరంగల్‌లో ప్రచార ర్యాలీకి వెళ్తున్న ఆయన లక్ష్మీపురం గ్రామం వద్ద ఓ చిన్న పిల్లాడిని ఎత్తుకుని తన కారులో ఆడించారు. దీంతో అక్కడివారు ప్రధాని ఔదార్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించి ఆనందించారు. ఆ ఫోటోను ప్రధాని తన ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. దానికి 'నా యువ మిత్రుడిని కలిశా' అంటూ క్యాప్షన్ ఇచ్చారు.

## రేపు హైదరాబాద్‌లో మోడీ సభ

**హైదరాబాద్,మే 8 ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి మే 10వ తేదిన రాష్ట్రానికి వస్తున్నారు. ఎల్‌బి స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు బహిరంగ సభలలో పాల్గొన ప్రధాని శుక్రవారం ఎల్‌బి స్టేడియంలో నిర్వహించే బహిరగ సభలో పాల్గొననున్నారు. దీనికి బిజెపి నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా మే 9వ తేదిన హోంమంత్రి అమిత్ షా భువనగిరిలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటున్నారు. అదేవిధంగా 11వ తేదిన వికారాబాద్‌లో, అనంతరం వనపర్తిలో జరిగే బహిరంగ సభలలో పాల్గొంటారని పార్టీ నేతలు వెల్లడించారు. గురువారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పలు ఎన్నికల సభలో పాల్గొంటారని పార్టీ నేతలు పేర్కొన్నారు.

## ప్రియాంక పర్యటన 11కు వాయిదా

>> పాల్గొంటారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం 9న (గురువారం) కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి రానున్నారు. సాయంత్రం 4 గంటలకు నర్సాపూర్‌లో జనజాతర సభ, 6 గంటలకు ఎల్బీనగర్ సరూర్‌నగర్ స్టేడియంలో జనజాతరసభకు హాజరవుతారు.అనంతరం శంషాబాద్ నుంచి విమానంలో ఢిల్లీకి వెడతారు.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:08/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 677837
2nd Prize Rs.7000/- 29042
3rd Prize Rs.3500/-
02523 06328 07090 09654 24705
35458 53558 68649 77962 89222
4th Prize Rs.200/-
0406 1238 1254 1451 1539 7352 8469
8663 8719 9317
5th Prize Rs.100/-
0931 0946 1185 1693 5192 6110 7229
8156 8431 8904
6th Prize Rs.50/-
0105 0875 2346 3481 5338 7279 9002
0219 0892 2390 3561 5396 7437 9100
0267 0944 2533 3633 5547 7537 9106
0286 0954 2650 3750 5644 7562 9128
0331 1211 2776 3909 5649 7697 9131
0378 1237 2804 3932 5662 7731 9152
0440 1552 2811 4044 5871 7895 9263
0471 1560 2823 4167 6072 7938 9437
0611 1590 3032 4394 6217 7970 9488
0642 1654 3086 4599 6424 7974 9941
0671 1656 3115 4666 6434 8097
0706 1769 3307 4695 6838 8213
0734 1914 3376 4837 6931 8415
0738 1931 3422 4923 7017 8761
0859 2181 3466 5070 7270 8961

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 276756
2nd Prize Rs.7000/- 93171
3rd Prize Rs.3500/-
13934 14528 29335 30573 32147
57948 63354 80581 87114 87164
4th Prize Rs.200/-
0574 0898 2352 5160 6094 6735 7070
8986 9460 9656
5th Prize Rs.100/-
1333 1893 2134 2465 2856 3177 6181
6966 9369 9452
6th Prize Rs.50/-
0249 1178 2790 4222 5670 6876 9259
0254 1236 2861 4371 5698 7082 9503
0306 1303 2911 4508 5819 7548 9522
0358 1794 3052 4510 6009 7563 9569
0384 1896 3219 4515 6020 7641 9581
0436 2083 3224 4746 6124 7752 9595
0464 2213 3279 4792 6161 7849 9602
0561 2314 3280 4852 6247 7997 9814
0610 2320 3305 4921 6268 8027 9904
0654 2349 3404 5089 6318 8413 9955
0764 2534 3618 5121 6373 8531
0802 2556 3721 5331 6420 8762
1104 2560 3760 5370 6500 8797
1109 2702 3903 5389 6643 8870
1131 2772 4067 5472 6841 9044

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:08/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 432123
2nd Prize Rs.7000/- 05531
3rd Prize Rs.3500/-
03309 13908 20024 40965 42425
70956 74720 77446 80089 90456
4th Prize Rs.200/-
0091 0244 1407 1682 4139 4593 5741
6742 7651 9976
5th Prize Rs.100/-
1512 3194 3791 4622 4768 5205 8266
8476 8559 9551
6th Prize Rs.50/-
0090 1920 3025 4923 6581 7578 9139
0094 1994 3153 5038 6622 7599 9233
0231 2053 3167 5166 6788 7698 9392
0415 2217 3257 5210 6798 7719 9560
0572 2230 3290 5246 6835 7914 9669
0701 2321 3389 5749 6861 7919 9717
0781 2368 3564 5788 6862 8066 9825
0843 2395 3773 5819 6872 8453 9837
0936 2415 3889 5867 6929 8459 9851
1025 2576 4228 5950 6984 8515 9886
1179 2605 4320 6349 7192 8596
1339 2646 4390 6402 7348 8797
1517 2799 4697 6458 7366 8900
1775 2867 4717 6516 7428 8920
1826 2919 4719 6540 7480 8950

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 938845
2nd Prize Rs.7000/- 94726
3rd Prize Rs.3500/-
05267 09408 17812 18204 34586
64589 66746 70683 85084 94066
4th Prize Rs.200/-
0070 0221 0827 3104 3122 3508 5595
6293 7853 8090
5th Prize Rs.100/-
2291 2538 2577 3500 5265 5898 7093
7756 9146 9567
6th Prize Rs.50/-
0347 1712 2911 4446 5648 6770 8880
0398 1939 3113 4721 5799 7104 9179
0461 1948 3265 4926 5823 7110 9350
0529 2034 3315 4929 5830 7365 9413
0622 2068 3387 4947 5934 7453 9590
0713 2082 3398 5065 5949 7719 9615
0724 2132 3512 5067 5997 7817 9646
0734 2222 3558 5132 6060 8155 9807
0873 2348 3693 5193 6211 8165 9835
0961 2373 3961 5196 6212 8228 9872
1055 2568 4153 5226 6332 8249
1385 2604 4173 5262 6567 8475
1456 2711 4179 5292 6610 8523
1488 2790 4211 5335 6709 8770
1588 2812 4312 5397 6728 8782

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:08/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 625315
2nd Prize Rs.7000/- 77292
3rd Prize Rs.3500/-
04983 07971 10096 12211 14400
30810 45484 49802 78921 80291
4th Prize Rs.200/-
0036 1028 2637 4242 4343 6013 6342
6656 8500 8744
5th Prize Rs.100/-
0275 1091 2445 4947 4957 5201 5311
6958 9726 9987
6th Prize Rs.50/-
0001 1770 2980 4485 5739 6891 9008
0076 1837 2988 4593 5815 6989 9075
0263 1877 2989 4638 5857 6991 9346
0333 2137 3038 4810 5889 7198 9450
0425 2208 3063 4971 5943 7218 9675
0654 2283 3111 5129 6037 7406 9730
0712 2285 3205 5218 6058 7516 9813
0863 2396 3706 5301 6179 8135 9835
1084 2448 3759 5447 6192 8179 9880
1157 2490 3867 5450 6209 8233 9925
1236 2691 3887 5494 6320 8283
1284 2699 4066 5547 6365 8366
1293 2735 4158 5548 6506 8383
1309 2740 4385 5593 6706 8528
1692 2887 4458 5712 6833 8828

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 417199
2nd Prize Rs.7000/- 70768
3rd Prize Rs.3500/-
05356 07850 20865 25806 34692
37808 46273 79425 81274 83348
4th Prize Rs.200/-
3567 5142 5622 5820 6756 8404 8625
8898 9090 9316
5th Prize Rs.100/-
0750 2364 2866 4858 5898 6220 7919
8207 8735 9998
6th Prize Rs.50/-
0137 1135 3263 5285 6309 7598 9224
0189 1258 3266 5302 6424 7731 9260
0213 1295 3412 5416 6724 7846 9307
0228 1305 3507 5438 6729 7961 9321
0482 1896 3755 5467 6761 8073 9362
0547 1919 3781 5482 6875 8161 9535
0558 2128 3876 5508 6977 8314 9733
0639 2177 3888 5520 7061 8341 9867
0677 2385 4019 5606 7075 8468 9967
0702 2799 4371 5626 7096 8479 9993
0860 2893 4409 5788 7271 8537
0909 3019 4841 6004 7315 8716
1016 3045 4987 6013 7348 8816
1031 3147 4991 6083 7544 8918
1064 3166 5061 6136 7597 9187

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:08/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 197428
2nd Prize Rs.7000/- 97270
3rd Prize Rs.3500/-
09304 15680 31070 35916 53257
54768 84532 89712 95114 97165
4th Prize Rs.200/-
0757 1295 2759 3461 3999 4367 5922
6698 6752 9169
5th Prize Rs.100/-
2316 2571 2973 3267 3840 4551 5008
6286 7152 8830
6th Prize Rs.50/-
0083 1247 2363 3386 4684 6386 8791
0118 1251 2385 3452 4717 6420 9061
0149 1408 2479 3691 4809 6478 9282
0238 1414 2633 3727 4861 6507 9558
0352 1528 2656 3894 4957 6598 9564
0355 1547 2711 4024 5005 6631 9633
0394 1564 2795 4058 5315 6679 9916
0407 1568 2960 4274 5523 6851 9927
0530 1687 3014 4277 5534 7027 9971
0603 1725 3059 4279 5639 7178 9973
0610 1772 3069 4297 5870 7385
0742 1922 3254 4335 5941 7635
0905 2049 3262 4480 5985 7705
0919 2078 3277 4655 6066 8376
1234 2190 3356 4657 6376 8647

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 685555
2nd Prize Rs.7000/- 19888
3rd Prize Rs.3500/-
36433 45005 47940 53947 63042
83554 86327 88433 92710 95576
4th Prize Rs.200/-
0058 1315 3523 3576 3577 4696 6691
7643 7693 7902
5th Prize Rs.100/-
0004 2103 2454 3926 4589 6050 7478
8381 9695 9709
6th Prize Rs.50/-
0143 1277 2743 4068 5415 7067 8695
0155 1290 2745 4076 5495 7118 8868
0170 1294 3114 4081 5508 7318 9092
0229 1352 3166 4157 5594 7362 9283
0266 1459 3178 4221 5633 7404 9485
0270 1555 3188 4381 5676 7594 9608
0329 1587 3207 4493 5705 7697 9621
0356 1666 3260 4497 5878 7740 9623
0673 1767 3298 4559 6115 7866 9643
0799 1784 3306 4721 6402 7911 9887
0821 2091 3509 4729 6457 8013
0853 2266 3552 4976 6584 8279
0877 2329 3568 5179 6721 8373
0918 2377 3696 5189 6732 8428
0999 2514 3885 5307 6825 8681

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:08/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 348408
2nd Prize Rs.7000/- 87294
3rd Prize Rs.3500/-
05329 13292 17323 22287 34898
48679 51856 53731 61680 83511
4th Prize Rs.200/-
0718 0751 1314 3125 3705 4682 5587
6548 6840 9856
5th Prize Rs.100/-
2482 2877 3580 4167 4404 5238 6504
6940 7525 9213
6th Prize Rs.50/-
0238 1293 2247 3319 5414 7194 8551
0245 1368 2286 3333 5461 7218 8583
0358 1421 2299 3436 5464 7381 8661
0378 1495 2452 3438 5483 7415 8733
0379 1537 2548 3749 5591 7422 8913
0550 1539 2639 3812 5916 7512 9293
0595 1541 2640 3819 6163 7658 9304
0669 1662 2699 4142 6260 7820 9713
0689 1831 2847 4281 6520 7821 9903
0747 1999 2870 4495 6686 7836 9966
0830 2041 2896 4659 6728 7859
0833 2048 2903 4815 6783 7975
0854 2049 3001 4819 6803 8075
0861 2066 3080 5053 6875 8175
0983 2141 3110 5217 6995 8391

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 536942
2nd Prize Rs.7000/- 14231
3rd Prize Rs.3500/-
04516 19333 30740 35627 48672
52080 58189 59339 73748 94893
4th Prize Rs.200/-
0131 1945 2479 2988 3766 4543 5321
5880 6657 9828
5th Prize Rs.100/-
0415 1142 1720 1964 4483 5740 7543
8205 9192 9303
6th Prize Rs.50/-
0143 1709 3219 4686 5955 7511 9161
0180 1798 3383 4758 5959 7514 9307
0247 1841 3464 4762 6321 7747 9386
0303 1852 3494 4789 6435 7979 9546
0436 1918 3877 4796 6445 8027 9558
0449 2129 4056 4819 6496 8059 9663
0561 2175 4115 4930 6673 8152 9775
0639 2345 4141 5174 6781 8160 9799
0752 2383 4213 5325 6825 8429 9901
0916 2458 4216 5370 6872 8618 9948
0961 2489 4405 5557 7007 8642
1003 2632 4493 5685 7076 8699
1078 2681 4591 5715 7128 8719
1248 2743 4592 5939 7157 8852
1295 3040 4662 5944 7487 8876

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:08/05/24

SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 831311
2nd Prize Rs.7000/- 75839
3rd Prize Rs.3500/-
14556 16385 23412 39580 49998
59573 63404 71321 84346 93264
4th Prize Rs.200/-
1027 1097 1901 2479 2825 3293 5030
8207 8360 8720
5th Prize Rs.100/-
0316 1383 1405 2525 2888 4181 5123
5784 6141 6884
6th Prize Rs.50/-
0031 1711 2521 3840 6435 8321 9372
0072 1836 2805 3993 6663 8482 9456
0122 1919 2816 4321 6917 8536 9459
0331 1932 2907 4592 6970 8554 9532
0673 1996 2973 4739 7198 8736 9535
0963 2216 3117 4870 7402 8839 9704
0985 2243 3180 4942 7545 8847 9768
1049 2278 3242 5136 7576 8883 9846
1293 2362 3376 5369 7717 8987 9874
1312 2385 3383 5489 7841 9086 9963
1360 2420 3428 5677 7857 9115
1367 2457 3560 5745 7951 9160
1400 2484 3666 6080 8063 9176
1401 2491 3824 6128 8098 9253
1438 2520 3833 6313 8157 9284

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 396847
2nd Prize Rs.7000/- 54780
3rd Prize Rs.3500/-
17492 28759 35448 48551 59594
64106 72259 77677 84523 99976
4th Prize Rs.200/-
1258 1632 2478 4263 4724 5393 5551
7473 8871 9916
5th Prize Rs.100/-
1648 1970 2016 3938 4105 5726 5904
6836 7264 7563
6th Prize Rs.50/-
0138 1312 2664 4528 6453 7569 8919
0142 1324 2775 4678 6463 7725 8978
0231 1647 3078 4771 6520 7758 9035
0238 1801 3192 4796 6521 7788 9226
0246 1842 3200 5045 6632 7793 9344
0321 1877 3203 5049 6650 7929 9465
0362 1892 3261 5073 6654 7979 9514
0396 1912 3400 5136 6672 8214 9536
0631 1980 3436 5523 6913 8257 9555
0702 2060 3553 5630 6988 8263 9861
0735 2071 3561 5636 7102 8321
0774 2085 3888 5800 7170 8441
0855 2436 4230 6111 7376 8620
1031 2574 4395 6145 7534 8649
1268 2622 4406 6301 7548 8877

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

9-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 99 పేజీలు: 8+16 వెల: 6.50

14న ప్రధాని మోడీ వారణాసిలో నామినేషన్

జూన్ 4న దేశంలో తొలి ప్రైవేటు రైలు 5లో

## బిసి, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు

# రద్దు చేయం

రాజరాజేశ్వరుని ఆశీస్సులందుకున్నా..

ముస్లిం రిజర్వేషన్లు మాత్రమే రద్దు

కాంగ్రెస్, బిఆర్ఎస్ అవినీతి కుంభకోణాలకు కేరాఫ్‌గా మారాయి

ఆర్థికంగా ప్రపంచంలో ఎంతో ముందడుగు

దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కూటమి వస్తే యేడాదికో పిఎం

మూడు దశల్లోనే గెలుపు ఖాయమైంది

వరంగల్, వేములవాడ సభల్లో ప్రధాని మోడీ



బుధవారం వరంగల్ జనసభకు హాజరైన ప్రజలు

**వరంగల్ ప్రతినిధి/ వేములవాడ, ప్రభాతవార్త :** మూడో విడత సార్వత్రిక ఎన్నికలతోనే ఎన్డీయే విజయం ఖాయమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ నాలుగో దశ ఎన్నికల్లో భాగంగా వరంగల్ పట్టణం, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో నిర్వహించిన బీజేపీ జనసభల్లో ప్రధాని మోదీ మాట్లాడారు. వికసిత్ భారత్ కావాలని, భారతదేశ ప్రతిష్ఠ ప్రపంచ వ్యాప్తంగా కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అస్థిరత, అశాంతి, విపత్తులు నెలకొన్నాయని, భారత్ తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందకే మరోసారి బీజేపీకి ప్రజలు పట్టం కట్టాలని ప్రధాని మోదీ కోరారు. కాంగ్రెస్ పాలనలో పాపాలను >>2



బుధవారం ఆర్మూర్ రోడ్‌షోలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్

## బిజెపికి ఓట్లు శుద్ధ దండగ

### కాంగ్రెస్ వస్తే చక్కెర కర్మాగారం తెరిపిస్తాం

### 47 కోట్ల బకాయిల విడుదలకు మంత్రివర్గ ఉపసంఘం: ఆర్మూర్ రోడ్‌షోలో సిఎం రేవంత్

**హైదరాబాద్,మే8,ప్రభాతవార్త:** పార్లమెంట్‌కు సీనియర్‌నాయకుడు జీవన్‌రెడ్డిని పంపితే పసుపుబోర్డు ఏర్పాటు స్వప్నం సాకారం అవుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం ఆర్మూర్‌లో జరిగిన రోడ్‌షో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమి అధికారంలోకి వస్తే వెంటనే చక్కెర కర్మాగారం కూడా తెరిపిస్తామని హామి ఇచ్చారు. చక్కర కర్మాగారంకు సంబంధించిన 47 కోట్ల >>2



## ప్రియాంక పర్యటన 11కు వాయిదా

### 10న నల్లగొండ సభకు ఖర్గే

### నేడు నర్సాపూర్‌కు రాహుల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే8:** కాంగ్రెస్ అగ్రనేత్రి ప్రియాంకగాంధీ ఎన్నికల ప్రచార పర్యటనలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. పార్టీ వర్గాల సమాచారం మేరకు ఆమె ముందుగా నిర్ణయించినట్లు ఈనెల 10న కాకుండా 11న తెలంగాణకు వస్తున్నారు. ఆ రోజు ఉదయం కామారెడ్డి జనజాతర సభలో పాల్గొంటారు. అనంతరం కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, మణికొండలలో రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లలో ఆమె పాల్గొంటారని ప్రాథమిక సమాచారం. 10న హైదరాబాద్‌లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన ఉండటంతో ప్రియాంక ప్రచార షెడ్యూలులో మార్పు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈనెల 10న రాష్ట్రానికి రానున్నారు. ఆ రోజు హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన అనంతరం నల్లగొండలో జరిగే జనజాతర సభలో >>2



## కాంగ్రెస్ ఓవర్సీస్ చైర్మన్ పదవికి శాంపిట్రోడా రాజీనామా

**న్యూఢిల్లీ, మే 8:** సార్వత్రిక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో కీలకపరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. పార్టీలో ఒక విభాగంగా ఉన్న ఓవర్సీస్ సెల్ ఛైర్మన్‌గా శామ్‌పిట్రోగా తన పదవికి రాజీనామాచేసారు. గడచిన కొంతకాలంగా పిట్రోడాచేసిన వ్యాఖ్యలువివాదాస్పదంగా మారడంతోపాటు ఎన్నికల వేళ పార్టీకి శిరోభారంగా కూడా మారాయి. దీనితో ఆయన వ్యాఖ్యలపట్ల పార్టీ దూరంగానే కొనసాగింది. రంగు రూపాల ఆధారంగా వర్ణవివక్ష వ్యాఖ్యలుచేయడంతో ఆయన పార్టీకి ఇక రాజీనామా చేయడమే మంచిదని భావిస్తున్న తరుణంలో పిట్రోడా స్వయంగా రాజీనామా చేస్తున్నట్లుప్రకటించడంతో కాంగ్రెస్‌కు కొండంత శిరోభారం దిగినట్లయింది. తనవ్యాఖ్యలు వివాదాస్పదం కావడం వల్ల తానే స్వయంగా ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వారసత్వ పన్నుపై ఆయనచేసిన వ్యాఖ్యలకు విమర్శలు వెల్లువెత్తాయి. అవి మరువక >>2

## తెలంగాణ భవన్ జూన్ 4న క్లోజ్



### 5న కాంగ్రెస్‌లోకి 25మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

### మీట్‌ది ప్రెస్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్,మే 8,ప్రభాతవవార్త:** తనకు ఎలాంటి పదవులపై ఆశ లేదని వచ్చే పదేళ్లు రేవంత్‌రెడ్డే ముఖ్యమంత్రిగా ఉంటారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్‌దిప్రెస్‌లో విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ జూన్ 4న తెలంగాణ భవన్ మొత్తం ఖాళీ అవుతుందని ..5న 25మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్నారు. ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరిన విషయాన్ని ఈసందర్భంగా గుర్తుచేశారు. మాజీ సిఎం కెసిఆర్ సచ్చిన పాములాంటోడని ఆయన బస్సు యాత్రతో వచ్చేదిలేదు..సచ్చేది లేదని విమర్శించారు. ఎమ్మెల్సీ కవిత బతుకమ్మ చుట్టూ తిరుగుతుందని అనుకున్నామని కానీ బతుకమ్మలో బ్రాండీ బాటిల్ పెట్టుకుని తిరుగుతుందని తాము గుర్తించలేదని విమర్శించారు. కెసిఆర్‌ను హైదరాబాద్‌లో పుట్ బాల్ అడుతానన్న తలసాని మంత్రి అయ్యి గొర్రెలు, బర్రెలు,చేపలు తిన్నాడన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కంటే శంకరమ్మ చాలా తెలివైందని అలాంటి వారిని కాదని తలసాని మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. తమ జిల్లాలో పదేళ్లు మంత్రిగా ఉన్న ఒకాయన తలపైకెత్తి చూడలేదని..కిందకే చూస్తారంటూ జగదీశ్వర్‌రెడ్డిని ప్రస్తావించారు. అధికారంలో ఉన్నప్పుడు జిల్లాకు ఒక్కపనికూడా చేయలేదని విమర్శించారు. ఇప్పుడు జరగుతున్న ఎన్నికలు దేశ ప్రజలకు ఎంతో కీలకమని ఇవి దేశ రూపురేఖలను మార్చునున్నాయన్నారు. రాముడి పేరుమీద బిజెపి రాజకీయం చేస్తుందని మోదీపదేళ్లు ప్రధానిగా ఉండి ఎలాంటి అభివృద్ధి చేయకుండా రాముడు పేరుపై అడుక్కునే పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని బిజెపి నాయకులు మత కలహాలు రేపుతున్నారని మండిపడ్డారు. ఓట్లకోసం బిజెపి చిల్లర రాజకీయం చేస్తుందని ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. దేశసంపద మొత్తం అంబానీ,ఆదానీ చేతుల్లోనే ఉందని బడుగుబలహీనవర్గాలకు బిజెపి ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 14 నుంచి 15 ఎంపీ సీట్లు గెలుస్తుందని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికలపై కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీఎన్నికల్లో తమ పార్టీకి ఒక్కసీటు కూడా వచ్చేపరిస్థితి లేదని... ఏపీలో పార్టీ నష్టపోతుందని తెలిసినప్పటికీ నాడు సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని >>2

## 63 యేళ్లలో 7.8% తగ్గిన హిందువుల జనాభా 8లో



నర్సాపూర్‌లో రోడ్ షో లో మాట్లాడుతున్న మాజీ సిఎం కెసిఆర్

## కాంగ్రెస్ హామీలు గాలికే

### ఏదీ నెరవేర్చలేదు.. అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న ప్రభుత్వం

### కాంగ్రెస్, బిజెపిలకు తగిన బుద్ధిచెప్పాలి

### నర్సాపూర్ రోడ్‌షోలో మాజీ సిఎం కెసిఆర్

**నర్సాపూర్ మే, 8. ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి హామీలు గుప్పించి అధికారం చేపట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వమని బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు.పార్లమెంట్ ఎన్నికల నేసధ్యంలో బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో కెసిఆర్ రోడ్ షో: బస్సు యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీల పథకాలను ఆమలు చేస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు.కాంగ్రెస్ ఇప్పటి వరకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని మహిళలకు 2500 ఇస్తామని, కళ్యాణలక్ష్మి ఏమయ్యిందన్నారు.ఆసరా పించన్‌లు 4 వేలు ఇస్తామని, 5 వందల బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇచ్చిందాఅని ప్రజలనుఅడిగారు. కాగా ఇంతవరకు ఇవ్వలేదని ప్రజలు బదులుఇచ్చారు. రైతుబంధు ఇవ్వలేదన్నారు. రుణమాఫీ ఎక్కడ జరిగిందన్నారు. ప్రజలకు మాయా మాటలు చెప్పి మోసం చేశారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటల కరెంటుఇస్తుండగా ఇప్పుడు వస్తుందాఅన్నారు. మిషన్ భగీరథ ఎక్కడ పోయిందన్నారు. కాగా బిజెపి పార్టీ తెలంగాణాకు మొండి చెప్పి చూపించిందని ఢిల్లీల్లఓ ధర్నా చేస్తున్న రైతులు750 మంది రైతులను చంపించిన ఘనత నరేంద్ర మోడి దే నన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అంటు చెప్పడమే కాని సత్తెనాష్ చేసిన ఘనత బిజెపిదేన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్టీ లేని పోని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ నేరవేర్చక పోవడం బాదకరమన్నారు. ఈ మేరకు మెదక్ పార్లమెంట్ లోని బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలందరు కలిసి కట్టుగా ఉండి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డికి మద్దతునిచ్చి బారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.హామీలు ఇచ్చి మరిచిపోయిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తెలంగాణా కు మొండి చెయ్యి చూపిన బిజెపి పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈనెల 13 న జరుగబోయే మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సిద్దినేట ఎమ్మెల్యే హరీష్‌రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి,మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి,నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్, నాయకులు చంద్రాగౌడ్, సత్యంగౌడ, సింగాయిపల్లి గోపి, జ్ఞానేశ్వర్‌గుప్త, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, నాయకులు, కార్యకర్తలు,మహిలలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మరో 2 రోజులు ఉరుములు, మెరుపులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే8:** రెండు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు,మెరుపులతో కూడిన వర్షఫాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. బుధవారం రంగారెడ్డి,నాగర్ కర్నూల్,మహబూబ్‌నగర్,వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. గురువారం వర్షపాతం తగ్గి అక్కడక్కడ సాయంత్రం వేళ ఉరుములు మెరుపులతో కూడిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, భారీ వర్ష సూచన ఏమీ కనిపించడం లేదని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. 12వ తేదీన రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ 4రోజుల పాటు వాతావరణం చల్లబడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆదిలాబాద్,మంచిర్యాల,నిర్మల్ మినహా రాష్ట్రం మొత్తం మీదుగా 36 నుంచి 40 డిగ్రీలు మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.



## కర్ణాటక నుంచి 2.25 టిఎంసీల నీరు రాష్ట్రానికి విడుదల

### నీటి ఎద్దడి రాకుండా చర్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే8:** పార్లమెంట్ ఎన్నికలకు ముందు కర్ణాటక నుంచి అత్యవసరంగా విడుదల చేసిన 2.25 టిఎంసీల నీటిని రాష్ట్ర ప్రభుత్వం దక్కించుకుంది. రాబోయే నీటి ఎద్దడిని ఊహించి,తీవ్రమైన కొరత పరిస్థితులలో ఎగువ కృష్ణా ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయాలని తెలంగాణ ఇరిగేషన్ అధికారులు మార్చిలో కర్ణాటక ప్రభుత్వానికి అభ్యర్థన చేశారు. తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనకు కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి బుధవారం నారాయణపూర్ డ్యాం నుంచి నీటిని విడుదల చేయడం ప్రారంభించారు. కర్ణాటకలో విడుదల చేసిన నీరు 167 కిలోమీటర్ల మేర దిగువకు ప్రవహిస్తున్న జూరాల ప్రాజెక్టులోకి రావడానికి రెండున్న రోజులు పడుతుంది. కర్ణాటక ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకోవడంలో ప్రధాన ఆందోళన ఏమిటంటే వేసవిలో నీటి ఆవిరి నష్టం. గుల్జాపూర్ ప్రాజెక్టుకు (నారాయణపూర్ నుంచి 112 కి.మీ. దూరంలో)సాధారణ నీటి సరఫరాతో రాయచూర్ పవర్ స్టేషన్‌లో థర్మల్ కార్యకలాపాలకు కర్ణాటక ఇప్పటికే మద్దతు ఇస్తోంది కాబట్టి ఈసారి నష్టం కనిష్టంగా ఉంటుందని భావిస్తున్నారు. కాగా, ఆల్మట్టి,నారాయణపూర్ డ్యామ్‌ల కింద నీటి ఎద్దడి నెలకొనడంతో తక్షణమే కర్ణాటక స్పందించలేదు. కర్ణాటక నుంచి 10 టిఎంసీల నీటిని తెలంగాణ ప్రభుత్వం మొదట్లో కోరింది. ఇటీవల మరోసారి కనీసం ఐదు టిఎంసీల నీటినైనా విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా కర్ణాటక ప్రభుత్వానికి మరోసారి లేఖ రాశారు. కావేరి పరీవాహక ప్రాంతంలోకి వచ్చే బెంగుళూరు >>2

## ప్రకృతి బీభత్సానికి భారీగా ప్రాణనష్టం

### రాష్ట్రంలో ఒకే రోజు మరణించిన 23 మంది

### నల్లగొండ, సూర్యాపేట, భూపాలపల్లి, మెదక్, ఆదిలాబాద్, సిరిసిల్ల జిల్లాలో పలువురు మృతి



బేగంపేట నాలాలో కొట్టుకు వచ్చిన మృతదేహం

**హైదరాబాద్, మే8, ప్రభాతవార్త:** వర్ష తాకిడికి ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు గత ఇరవైనాలుగ్గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో చోటు చేసుకున్నాయి. గత వారం భానుడి భగభగలకు ఎంతోమంది దినసరి కూలీలూ, వృద్ధులూ, చిరు వ్యాపారులూ, రైతులు, డ్రైవర్లు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పలువురు అధికారులూ, ఉద్యోగులూ మొదలగు ఎంతో మంది ప్రజలు అసువులు బాసారు. ప్రకృతి బీభత్సా నికి మంగళవారం ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు దాదాపు 23 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం అధిక ఉష్ణోగ్రతల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఆరుగురు మృత్యువాత పడ్డారు. చనిపోయిన ఆరుగురూ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మెదక్, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. మొన్నటి వరకూ నగరంలో 46 కంటే ఎక్కువగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో కూడిన ఎండదెబ్బలకు ఓర్చుకుంటూ వేడికి తాళలేక పదుల సంఖ్యలో మృత్యువాత పడిన నగర వాసులు, మంగళవారం సాయంత్రం కురిసిన రికార్డు స్థాయి వర్షపు చల్లదనానికి కూడా బలయ్యారు. ఈదురు గాలులతో తుఫాను వలె కురిసిన వర్ష తాకిడికి రాష్ట్రంలో పలు జిల్లాల్లోనూ, నగరంలో పలు ప్రాంతాలలోనూ పలువురు ప్రాణాలు కోల్పోయారు. మెదక్ జిల్లాలో గోడ కూలి ఇద్దరు వ్యక్తులు మరణించగా, వరంగల్‌లో భారీ వర్షాలకు చెట్టు కూలి ఒక వ్యక్తి మృతి చెందాడు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాయలపూర్ గ్రామంలోని కోళ్ళఫారంలో పని చేస్తున్న ఇద్దరు వ్యక్తులు మంగళవారం కురిసిన వర్షతాకిడికి కొళ్ళఫారం గోడకూలి మీద పడడంతో ప్రాణాలు కోల్పోయారు. అదేరోజు ఈదురుగాలులతో వర్ష బీభత్సానికి చెట్టు కూలి మీద పడడంతో ఒక వ్యక్తి మృతి చెందిన దుర్ఘటన వరంగల్ జిల్లా వర్ధనపేట మండలంలో చోటు >>2

వార్త

ఇతరుల్ని కష్టపెడుతూ నువ్వు కష్టపడకపోవచ్చు కానీ సంతోష పెట్టేటప్పుడు మాత్రం నువ్వు తప్పక సంతోషంగా ఉంటావు.

-సిసిరో

# భాగ్యనగర వాసుల బాధలెన్నాళ్లు?

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని ఒక పక్క పాలకులు కృషి చేస్తుంటే మరొకపక్క కొందరు అధికారుల దళారుల అవినీతి,నిర్లక్ష్యం, ఆశ్రితపక్షపాతంతో భాగ్యనగర ప్రతిష్టకు మచ్చపడుతుందేమోననిపిస్తున్నది. హైదరాబాద్‌లో మంగళవారం సాయంత్రం ప్రారంభమైన వర్షం చేసిన బీభత్సం అంతా ఇంతా కాదు. జనజీవనం అతలాకుతలమైంది. డజన్ మందికిపైగా మరణించినట్లు అనధికార వార్తలు అందుతున్నాయి. హైదరాబాద్ బాచ్‌పల్లి సమీపంలో నిర్మాణంలో ఉన్న ఒక గోడ కూలి పసిపాపతోసహా ఏడుగురు మరణించారు. వారంతా ఛత్తీస్‌ఘడ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన కార్మికులుగా గుర్తించారు. పొట్టకూటి కోసం నగరానికి చేరుకొని భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. ఇక భారీగా వీచిన ఈదురుగాలులతో చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడ్డాయి. అనేక ప్రాంతాల్లో గంటల తరబడి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులతోసహా అనేక రోడ్లు చెరువులను తలపించాయి. వర్షపు నీరు కొన్ని లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లల్లోకి చొచ్చుకు వచ్చింది. ఇక ట్రాఫిక్ గురించి చెప్పక్కర్లేదు. వరద నీరు రోడ్లపైకి రావడంతో ఎక్కడ వాహనాలు అక్కడ ఆగిపోవడం, గంటలపాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఆఫీసుల నుండి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు పడిన అవస్థలు అన్నీఇన్నీ కావు. కొందరు ఉద్యోగులు అయితే రాత్రి రెండు గంటల వరకు రోడ్లపైనే ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మరొకపక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత సీనియర్ అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. యుద్ధప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. వర్షం కారణంగా నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అంతేకాదు ప్రభుత్వ యంత్రాంగం చేపట్టే సహాయ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. మున్సిపల్ సిబ్బంది ఉన్నతాధికా రులతోసహా బుధవారం తెల్లవారుజామున వరకు నగరం లోనే పర్యటిస్తూనే ఉన్నారు. మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చారు. సహాయ కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు. ఎన్ని ఓదార్పు మాటలు చెప్పినా, ఎంత డబ్బు ఇచ్చినా మరే సహాయం చేసినా పోయిన ప్రాణాలు తిరిగి రావు. ఓదార్పు మాటలు వారి శోకాన్ని తీర్చలేవు. దక్షిణ భారతదేశంలోనే గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరా నికి ఈ పరిస్థితి ఎందుకు వస్తున్నది? ప్రకృతి చేస్తున్న బీభత్సం సరే ఆ బీభత్సాన్ని ఎదుర్కొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై లేదా? ప్రకృతి కంటే తోటి మానవుడు చేస్తున్న కార్యక్రమాల వల్లనే నష్టాలు పెరుగుతున్నాయని, ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయనే వాదనలను కొట్టి వేయలేం. తెలంగాణ రాష్ట్రానికే కాదు దక్షిణ భారతదేశంలోనే స్థానిక సంస్థలకు ఆదర్శంగా ఉండాల్సిన ఈ కార్పొరేషన్ పరిస్థితి గత రెండు, మూడు దశాబ్దాలుగా దినదినం దిగజారిపోతున్నది. ఒకపక్క నడిరోడ్డుపై ఇల్లు నిర్మించినా పట్టించుకోరు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా కార్పొరేషన్ నుంచి పొందిన ప్లాన్లలో మార్పులు చేసి నిర్మించుకోవడం పరిపాటిగా మారిపోయింది. ఏకంగా చెరువులను ఆక్రమించుకొని ప్లాట్లు చేసి అమ్ముకునే కార్యక్రమం ఏనాడో మొదలైనా నేటికీ కొనసాగుతూనే ఉంది. చట్టాల్లో ఉన్న లొసుగులను అడ్డం పెట్టుకొని ఈ చిన్ననీటి వనరులను ఇష్టానుసారంగా ఆక్రమించుకున్నారు. చివరకు కాల్వలను కూడా వదిలిపెట్టడం లేదు. ఈ కాలువల ఆక్రమణ వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నదనేది కాదనలేని వాస్తవం. డ్రైనేజీ పైపుల సైజును పెంచకుండా ఇష్టానుసారంగా వందల సంఖ్యలో బహుళ అంతస్తుల నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. ఇటీవల కాలంలో హైరేంజ్ బిల్డింగ్స్ అంటూ ఏకంగా యాభై, అరవై అంతస్తులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. దీంతో మురికినీరు పైపుల్లో పట్టక రోడ్లపైకి వస్తున్నది. ఈ పరిస్థితుల్లో వర్షపు నీరు కలవడంతో రోడ్లు చెరువులను తలపిస్తూ పొంగిపొర్లుతున్నాయి. నాలాలపై ఉన్న ఆక్రమణలను తొలగించే కార్యక్రమం అప్పుడప్పుడు చేపట్టినా పూర్తి చేయలేకపోతున్నారు. న్యాయపరమైన ఇబ్బందులతో కొన్ని, రాజకీయ ఒత్తిడిలతో మరికొన్ని అలాగే కొనసాగుతున్నాయి. మురికి కాల్వలను ఆక్రమించుకొని కట్టిన భవనాలను కూలగొట్టేందుకు చాలాసార్లు ప్రయత్నాలు జరిగాయి. ఒకటి, రెండు నిర్మాణాలు కూలగొట్టగానే రాజకీయ జోక్యమో, మరే కారణాలేమో కానీ అర్థాంతరంగానే ఆగిపోతున్నాయి. దీంతో ఒకరిని చూసి ఒకరు పోటీపడి నాలాలను యధేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారు. దీంతో అటు వరద నీరు, ఇటు మురికి నీరు వెళ్లేదారిలేక రోడ్లపైకి పొంగిపొర్లుతున్నాయి. ఇక గల్లీల పరిస్థితి వేరే చెప్పక్కర్లేదు. అన్నీ ఇన్నీ ఆక్రమణలు కావు. ఈ మురికినీటి వ్యవస్థను ప్రక్షాళన చేయకుండా ఆక్రమణలను తొలగించకుండా ఉన్నంత కాలం సమస్య అంతకంతకు పెరుగుతుందే తప్ప తగ్గే అవకాశం లేదు. ఈ యేడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇది మొదటివర్షం. వర్షాకాలం అంతా ముందుంది. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనాలు వేస్తున్నారు.వర్షపు నీటితో వచ్చే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేం దుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

విద్య లేకపోయినప్పటికీ గర్వించేవాడు, దరిద్రుడైనప్పటికీ పెద్ద ఎత్తులు వేసేవాడు,పనులు చేయనప్పటికీ ధనాన్ని ఆశించే వాడు మూర్ఖుడు.



డబ్ల్యు ఎమర్సన్

అధికారం ఉంటేనే గొప్పవారు కారు, దాన్ని వినియోగించే తీరును బట్టి గొప్పవారు అవుతారు.



ఆస్కార్‌వైల్డ్

# కాంగ్రెస్‌కు హామీలు కలిసి వచ్చేనా!

**అధికారం చేపట్టేందుకు, బిజెపిని లోక్‌సభ ఎన్నికల్లో నిలువరించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు పెట్టిన హామీలు ఓటర్లు ఆదరించి ఆ పార్టీకి బాసటగా నిలుస్తారా.. ఎటువైపు మొగ్గు చూపుతారు అన్న చర్చ రాజకీయ వేడిని పుట్టిస్తుంది. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో వున్న బిజెపి ఓటమికి కాంగ్రెస్ ప్రకటించిన ఐదు న్యాయ'హామీ'లు విజయం తీరంవైపు నడిపిస్తాయా! హామీలు ఏ మేరకు ఫలితాలు ఇస్తాయన్న చర్చోపచర్చలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు న్యాయాలపట్ల ఒకింత ప్రజలనుంచి సానుకూలత వ్యక్తమౌతున్నప్పటికి భౌతికంగా ఓటు రూపేణ ఆ పార్టీ మల్చుకుంటుందా అన్నప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.**

గుర్రం రాం మోహన్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు ఉంచిన హామీలు వాగ్దానాలు కలిసి వచ్చేనా! అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. అధికారం చేపట్టేందుకు, బిజెపిని లోక్‌సభ ఎన్నికల్లో నిలువరించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు పెట్టిన హామీలు ఓటర్లు ఆదరించి ఆ పార్టీకి బాసటగా నిలుస్తారా.. ఎటువైపు మొగ్గు చూపుతారు అన్న చర్చ రాజకీయ వేడిని పుట్టిస్తుంది. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో వున్న బిజెపి ఓటమికి కాంగ్రెస్ ప్రకటించిన ఐదు న్యాయ'హామీ'లు విజయం తీరంవైపు నడిపిస్తాయా! హామీలు ఏ మేరకు ఫలితాలు ఇస్తాయన్న చర్చోపచర్చలు జరుగుతున్నాయి.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు న్యాయాలపట్ల ఒకింత ప్రజలనుంచి సానుకూలత వ్యక్తమౌతున్నప్పటికి భౌతికంగా ఓటు రూపేణ ఆ పార్టీ మల్చుకుంటుందా అన్నప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇండియా కూటమిలో అనేక రాజకీయ పక్షాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ హామీలతోపాటు "యువ న్యాయం','నారీ న్యాయం' రైతు న్యాయం' 'శ్రామిక న్యాయం' 'సామాజిక న్యాయం' వంటి ఐదు గ్యారెంటీలను ప్రకటించింది. సి.పి.ఐ. సి.పి.ఐ.యం, ఆర్.జె.డి, సమాజ్ వాజ్ పార్టీ, డి.యం.కె. నేషనల్ కాన్ఫరెన్సు, పీపుల్స్ డెమాక్రటిక్ పార్టీ,శివసేన, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, జార్ఖండ్ ముక్తి మోర్చ, వంటి పార్టీలు కాంగ్రెస్ పార్టీతో జతకట్టి లోక్‌సభ ఎన్నికలు-2024 పోటీపడుతున్నాయి. ఇండియా కూటమిలోఉన్న పార్టీలు వేరు వేరుగా ఎన్నికల ప్రణాళికను ప్రకటించాయి. కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీతో పలు పార్టీలు పొత్తుపెట్టుకోగా,మరికొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో జతకట్టకుండా ఆయా పార్టీలు ఎన్నికల గోదాలోకి తలపడుతున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ 5 గ్యారంటీల ప్రభావం చూపి విజయాన్ని ఏ మేరకు అందిస్తాయన్న ప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి. ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ప్రకటించిన ఎన్నికల ప్రణాళికను ఓటర్లు ఆదరిస్తారా! కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు గ్యారంటీలతోపాటు ఇతర హామీల వైపు మొగ్గు చూపుతారా అన్న అంశాలు గట్టిగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ఒక్కసారి పరిశీలిద్దాం. సమన్యాయం, గ్యారంటిలో జనగణనతోపాటు ఆర్థిక, సామాజిక అంశాలతో కూడిన కులగణన, రిజర్వేషన్ హక్కుల రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్.సి. ఎస్టి. ఓ.బి.సిలకు..రిజర్వేషన్ 50శాతం మించ కూడదనే పరిమిత తొలగింపు, ఎస్.సి,ఎస్టిలకు ఉపప్రణాళిక, ఎస్.సి,ఎస్టి వర్గాల జనాభా ప్రాతిప్రదికన వార్షిక బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు, జల్ జంగల్ జమీన్‌కై చట్టపరమైన హక్కులు అమలు, గిరిజన, ఆదివాసి సమస్యలను సత్వర పరిష్కారం చేస్తామని హామి ఇచ్చింది. రైతు సమన్యాయంలో స్వామినాథన్ కమిటీ సిఫారస్‌లను అనుసరించి పంటలకు మద్దతు ధర చట్టబద్ధత, రుణమాఫీ కమిషన్ ఏర్పాటుచేసి రుణమాఫి కోసం కృషి, పంట నష్టం జరిగిన రైతులకు పంట బీమాపథకం ద్వారా 30 రోజుల్లో పరిహారం, రైతుల లాభసాటి స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తులు, ఎగుమతులు, దిగుమతులు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ భరోసా ఇచ్చింది. కార్మిక న్యాయం, ఆరోగ్య హక్కు



చట్టం ద్వారా ప్రతి కార్మికునికి ఉచిత వైద్య పరీక్షలు మందులు, ఆపరేషన్‌తో కూడిన ఆరోగ్య రక్షణ, కనీస వేతనం రోజుకు 400 చొప్పున జాతీయ ఉపాధి పథకం అమలు, పట్టణ ప్రాంతాల కార్మికులకు ఉపాధి చట్టం హామీ, అసంఘటిత కార్మికులకు జీవిత భద్రత ప్రమాద భీమా వర్తింపు, కీలక ప్రభుత్వ రంగసంస్థల్లో కాంట్రాక్టు విధానం రద్దుచేస్తామని స్పష్టమైన హామీను ఓటర్ల ముందు ఉంచింది. యువ న్యాయం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 30 లక్షల ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్, విద్యావంతులైన యువకులకునెలకు 8500 చొప్పున సంవత్సరానికి లక్షరూపాయలు ఉపకార వేతనం, అన్ని ప్రవేశపరీక్షల లీకేజీలను అరికట్టేందుకు కొత్త చట్టం, కార్మికులకు సామాజిక భద్రతతో కూడిన అనువైన పరిస్థితులు ఏర్పాటు, యువ కిరణాల పేరిట 5వేల కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని మరో హామీని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. మహిళ న్యాయం పేరిట పేద మహిళలకు సంవత్సరానికి లక్షరూపాయలు, కేంద్ర ప్రభుత్వాల ఉద్యోగాలతో 50శాతం రిజర్వేషన్‌లు, అంగన్‌వాడి, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపు, ప్రతి గ్రామంలో మహిళల రక్షణ కోసం మహిళ అధికారిని నియమిస్తాం, ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు గృహ వసతి కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మరో గ్యారంటీని ఓటర్ల ముందు ఉంచింది. కాగా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. ఐ.టి. ఐ.ఆర్. ప్రాజెక్టు పునర్ ప్రారంభం, విభజన చట్టంలో పెర్కొన్న విధంగా ఖాజీ పేటలో కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, హైదరాబాద్ ఐ.ఐ.యం పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా, దక్షిణ భారతదేశంలో నీతి అయోగ్ కార్యాలయం హైదరాబాద్‌లో ఏర్పాటు, నూతన ఎయిర్‌పోర్టులు, మణుగూరు రామగుండం నూతన రైల్వే నిర్మాణం,నాలుగు సైనిక పాఠశాలలు ఏర్పాటు, నవోదయ విద్యాలయ సంస్థల సంఖ్య పెంపు, జాతీయ క్రీడల విశ్వవిద్యాలయం ఏర్పాటు, భారత వ్యవసాయ పరిశోధన సంస్థ ఏర్పాటు, నేషనల్ ఎవియేషన్ యూనివర్శిటి ఏర్పాటు,73, 74 రాజ్యంగ సవరణ కింద కేంద్ర ప్రభుత్వ నిధులు నేరుగా పంచాయితీలకు బదిలీ చేయటం, ప్రతి ఇంటికి సౌరశక్తి సరఫరా, హైదరాబాద్‌లో సుప్రీం కోర్టు బెంచ్ ఏర్పాటు, హైదరాబాద్ బెంగుళూరు కారిడార్, హైదరాబాద్ నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్, సింగరేణి కారిడార్ ఏర్పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో సాంస్కృతిక వినోద కేంద్రం ఏర్పాటు, మేడారం సమ్మక్క సారలక్క జాతరలకు జాతీయ హోదా కల్పిస్తామని ప్రత్యేక హామీలను కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రాంతానికి కురిపించింది. అటు జాతీయ స్థాయిలో గ్యారెంటీలను, ఇటు రాష్ట్రానికి ఇచ్చిన హామీల విషయంలో ఓటర్లు, సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతారా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. 5 గ్యారంటీలతోపాటు ఇతర హామీలను కాంగ్రెస్ ఓటర్లకు వివరిస్తూ, ఆకట్టుకునే ప్రయత్నంలో నిమగ్నమయింది. కాంగ్రెస్ పార్టీ హామీలు ఎంతవరకు ఫలితాలను ఇస్తాయన్న విషయం జూన్ 4న తేలనున్నది. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మాత్రం, తాము ఓటర్ల ముందు ఉంచిన హామీల పట్ల సానుకూలత వ్యక్తం చేస్తున్నారన్న విశ్వాసంతో ఉంది. •

# నిధుల కేటాయింపులు సరే.. ఖర్చు ఎక్కడ?

మన్నారం నాగరాజు


సమాజం ఎప్పటికప్పుడు మారుతుంది. ప్రజల్లో కూడా దానికి అనుగుణంగా మార్పులువస్తున్నాయి. ఇక రాజకీయ నాయకుల భవిష్యత్తు రాజకీయ పార్టీల భవిష్యత్తు ప్రజలు ఓటు ద్వారానే మారుస్తారని రాజకీయ నాయకులకు గుర్తెరగాలి. ఆధునిక టెక్నాలజీ అన్ని రంగాలకూ విస్తరిస్తోంది. ఈ పరిణామ క్రమంలో కులవృత్తులు, చేతివృత్తులు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంతవరకు ఈ వృత్తులపైనే ఆధారపడిన కులాలు, వర్గాలకు యాంత్రీకరణ, కార్పొరేటీకరణ దక్కాలి. కానీ ప్రస్తుతం వ్యవస్థలో అలా జరగడం లేదు. స్టీల్, ఐరన్, పరిశ్రమలతో కమ్మరి, కుమ్మరి,వడ్రంగి కులాలు తమ వృత్తులను కోల్పోయాయి. ప్లాస్టిక్ పరిశ్రమ కారణంగా అనేక వృత్తులు మరుగనపడ్డాయి.ఉమ్మడి రాష్ట్రంలో 1974లో బిసి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి 2014 వరకు దీని ద్వారా లక్షలాది మందికి సబ్సిడీ రుణాలుఅందాయి. బిసి కార్పొరేషన్, ఫెడరేషన్ల ద్వారా ఇచ్చిన మార్జిన్, మనీ రుణాలను మాఫీ చేయాలని బిసి సంఘాలు అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా 2007లో 18 లక్షల మంది బిసి లబ్ధిదారులకు చెందిన దాదాపు రూ.800 కోట్ల రుణాలను మాఫీచేశారు. మార్జిన్ మనీ రుణాల స్కీము ఎత్తేయాలని, మొత్తం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరగా 20శాతం సబ్సిడీ రుణాల పథకాన్ని ప్రారంభించారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత సబ్సిడీ రుణాల పథకానికి మాజీ సిఎం కెసిఆర్ కొత్త రూపు ఇచ్చారు. లక్ష రూపాయల రుణం వరకు 80 శాతం, రెండు లక్షల వరకు 70శాతం, మూడు లక్షలవరకు 60 శాతం, ఆపై రుణాలకు 50 శాతం సబ్సిడీ ఇచ్చేలా స్కీములను డిజైన్ చేశారు. స్కీముల డిజైన్ బావుంది కానీ రుణాలు మాత్రం ఇవ్వడం లేదు. ఈ ఏడేళ్లల్లో 2015-16లో 3.36 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 50వేల మందికి, 2018లో 5.77 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 40వేల మందికి రుణాలు మంజూరు చేశారు. రాష్ట్రంలో 60 లక్షల బిసి కుటుంబాలు ఉంటే ఏడేళ్లలో 90వేల మందికే సబ్సిడీ రుణాలు ఇచ్చారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2015లో అత్యంత వెనుకబడిన తరగతుల కోసం ఎంబిసి కార్పొరేషన్ ఏర్పాటైంది. అయితే బిసి కార్పొరేషన్, ఎంబిసి కార్పొరేషన్లకు కొన్ని ఫెడరేషన్లకు మాత్రమే బడ్జెట్ కేటాయిస్తున్నారు. సబ్సిడీ రుణాలు మాత్రం ఇవ్వడం లేదు.సబ్సిడీ రుణాలు ఇస్తామని పదేళ్లలో రెండుసార్లు నోటిఫికేషన్లు ఇచ్చిబిసికులాల అభ్యర్థుల నుంచి అప్లికేషన్లు తీసుకున్నారు. 2014-15లో నోటి ఫికేషన్ జారీచేసినప్పుడు బిసి కార్పొరేషన్ ద్వారా1,62,000 దరఖాస్తులు, బిసి కులఫెడరేషన్ల ద్వారా 1,33,000 దర ఖాస్తులు వచ్చాయి.కానీ సబ్సిడీరుణాలు మంజూరు చేయలేదు.2017లో మళ్లీ దరఖాస్తులను ఆహ్వానించగా అప్పట్లో 5,77,000 పైగా దరఖాస్తులు వచ్చాయి.2018లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు 40వేల మందికి రూ.50వేల చొప్పున సబ్సిడీ రుణాలిచ్చి చేతులుదులుపుకున్నారు.మిగతా 5,37,000 మంది రుణాలు ఎప్పుడు వస్తాయని కాళ్లుఅరిగేలా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా జవాబు చెప్పే దిక్కులేదు. ఒక్కో బిసి కుల ఫెడరేషన్‌కు రూ.200 కోట్లు కేటాయిస్తామని గత సిఎం కెసిఆర్ హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్‌లో చూస్తే పదిపైసలు కూడా కేటాయించలేదు. ఫెడరేషన్లలో పనిచేసేవారి జీతభత్యాలకు కూడా నిధులు కేటాయించ లేదు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతి దరఖాస్తు దారునికి సబ్సిడీ రుణాలు ఇస్తామని ప్రకటించారు. వాస్తవానికి రాష్ట్రంలో 60లక్షల బిసి కుటుంబాలున్నాయి. అయితే గత ప్రభుత్వంలో సరైన ప్రచారం లేకపోవడంతో సబ్సిడీ రుణాలకు 5,77,000 దరఖాస్తులే వచ్చాయి. తొమ్మిదేళ్లలో సంక్షేమానికి చేసినఖర్చు అంతంత మాత్రంగానే ఉంది. ప్రకటనలో ఊదరగొట్టడంలో ఉన్న గొప్ప అమలులో లేదన్నది ప్రభుత్వ లెక్కలే స్పష్టం చేస్తున్నాయి. బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమానికి బడ్జెట్లో కేటాయించిన నిధులు, వాస్తవంగా ఖర్చు చేసిన మొత్తం వివరాలు పరిశీలిస్తే అసలు సంగతి అర్థమైతుంది. సంక్షేమంపై చేసిన ఖర్చు వివరాలతో గతంలో ఒక రిపోర్టు తయారుచేశారు.దీంట్లో మొన్నటి వరకు ఒక్కో వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్లో ఎన్ని ఫండ్స్ ఖర్చు చేశారో పొందుపరిచారు. దీని ప్రకారం రాష్ట్రంలో వెల్ఫేర్ను పట్టించుకోలేదనేది తెలుస్తున్నది. నాలుగు వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్లలో ఒక్కదాంట్లో కూడా ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.5వేలకోట్లు దాటిఖర్చు పెట్టలేదు.గత యేడాది మాత్రమే అదీ దళితబంధు కొంతమేర అమలు చేసినందుకు ఎస్సీవెల్ఫేర్ ఖర్చు పెరిగింది.2014-15 నుంచి 2022-23 వరకు రాష్ట్ర ప్రభుత్వం బిసి, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వెల్ఫేర్కు మొత్తం రూ.1.35లక్షల కోట్ల మేర బడ్జెట్ కేటాయింపులు గత ప్రభుత్వం చేసింది. అయితే ఇందులో రిలీజ్ చేసిన నిధులు సగం మాత్రమే. రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్నబిసిలకు ప్రభుత్వం ప్రతియేటా బడ్జెట్‌లో చేస్తున్న కేటాయింపులు నాలుగు శాతం మించడం లేదు. కేటాయించిన మొత్తంలో ఖర్చు చేస్తున్నది రెండు నుంచి మూడు శాతమే ఉంది. రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు బిసి సంక్షేమానికి మొత్తం రూ. 37,862 కోట్లు కేటాయించారు. ఈ మొత్తం ఖర్చు చేసింది రూ. 24,487 కోట్లు మాత్రమే.అనేక సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోలేదు. సబ్సిడీ స్కీములు అటకెక్కాయి. కళ్యాణలక్ష్మి, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు తూతూ మంత్రంగా నిధులు విడుదల చేశారు.స్కాలర్‌షిప్‌ల కోసం రెండేళ్ల ఆగాల్సిన పరిస్థితిఉంది. రాష్ట్రంలో దళితులకుమూడెకరాల భూమి,సబ్సిడీ లోన్లు, ఇట్లా సర్కారు ఇచ్చిన హామీలన్నీ పత్తా లేకుండాపోయాయి. దళితబంధు అని ఆర్భాటంగా ప్రకటించినప్పటికీ పైలెట్ ప్రాజెక్టు మినహా స్కీమ్ ముందుకు పడలేదు. స్కీములు ప్రకటించడం, బడ్జెట్లో నిధులు కేటాయించడం తప్ప ఫండ్స్ రిలీజ్ చేసి వాటిని అమలు చేయడం లేదని దళితులు మండిపడున్నారు. ఎస్సీ డెవలప్‌మెంట్ కింద రూ.55,655 కోట్లు కేటాయించగా, రూ.29,188 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.ఎస్టీ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న ఖర్చు నామమాత్రంగా ఉంది. •

# రైతును నిర్లక్ష్యం చేస్తే పార్టీలకే ముప్పు!



డాక్టర్ సంగని మల్లేశ్వర్

రెండువేల ఇరవై నాలుగు సార్వత్రిక ఎన్నికల సమరం ఉన్నట్టుండి మరింత ఆసక్తిగా మారింది. దేశంలో రైతులు నిశ్చింతంగా ఉండేలా, ఎన్నికల్లో రైతుల సంక్షేమాన్ని సమకూర్చగలమా? గెలిచిన తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పాలకులు ప్రప్రథమంగా ఎదుర్కోవాల్సిన సవాల్ ఇది. స్వాతంత్ర్యానంతరం వ్యవసాయక పెట్టుబడులు ఇతోధికంగా పెరిగినాయి. దానితో రైతుల జీవన స్థితిగతులు దిగజారాయి. ఎన్నికల వేళా అన్ని పార్టీలు రైతు కేంద్రంగా దిగజారుతున్నాయి. అత్యాశలతో అందలం ఎక్కాలను కున్న రైతన్న సమస్యలకు పరిష్కారం దొరకక ఆత్మహత్యలే గత్యంతరం అవుతున్నాయి. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు దోచిపెట్టే విధంగా రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి, రైతన్నల నడ్డి విరిచింది. ఎన్నికల వేళ తాజా బడ్జెట్‌లో రైతులు కంటున్న కలలను నెరవేరుస్తుందని అంతా ఎదురుచూసినా వారికి దింపుడు కళ్లం ఆశలే మిగిలాయి. ఏ మాత్రం రాజకీయ సంకల్పం లేకపోతే ఇలాగే ఉంటుంది. భారతరత్న ఎం.ఎస్ స్వామినాథన్ సిఫారస్ చేసిన ప్రకారం రైతుల కుటుంబ సేవలతోపాటు సేద్యపు వ్యయం ఖర్చులకు ప్రతి వంద రూపాయలకు 50 శాతం కలిపి కనీస మద్దతు ధర ప్రకటించి, చట్టబద్ధత కల్పించాలని, శషభిషలు లేకుండా కమిషన్ చేసిన సిఫారసులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొక్కిపెట్టింది. బ్యాంకుల ద్వారా కార్పొరేట్ సంస్థలకు వేల కోట్లు మాఫీ చేసిన ప్రభుత్వం రైతుల విషయంలో మాత్రం బడ్జెట్‌లో అలాంటి ఔదార్యం చూపడం లేదనే విమర్శ ఉంది. తెలంగాణ విభజనను తప్పుబట్టి, తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని పదే, పదే ఘంటాపథంగా చెప్పిన మోడీని నమ్మి తెలంగాణలో బిజెపిని గెలిపిస్తే రైతుల మోటార్లకు మీటర్లు పెట్టడం ఖాయం. దేశీయంగా సాగు రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు సరైన ఆదాయాలు లభించేలా చూడడం ప్రభుత్వాల కనీస బాధ్యత.అయితే వ్యవసాయ రంగంలో పాలకుల అనాలోచిత నిర్ణయాలు, తాత్కాలిక విధానాల వల్ల సాగుదారులకు తీవ్ర నష్టాలు తప్పడం లేదు. మోడీ ప్రభుత్వ పాలనలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామనే నినాదం దేవుడెరుగు కానీ, తెచ్చిన మాయదారి నల్ల చట్టాలతో తలప్రాణం తోకకొచ్చింది. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఎముకలు కొరికే చలిలో, వానకు తడిచి,



ఎండకు ఎండి యేడాదిపాటు చేసిన పోరాటంలో 700 మందికిపైగా ప్రభుత్వం జరిపిన దాడిలో అసువులుబాశారు. రైతుల దయనీయ స్థితిని ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. రైతులకు ఏదో మేలు చేయాలన్న ఉద్దేశ్యం కూడా ఎక్కడా కన్పించలేదు. మనదేశంలో ఏదైనా చట్టాన్ని రూపొందించేటప్పుడు పూర్తిగా పేటెంట్ విధానానికి వెళ్లకుండా రైతుల ప్రయోజనాలను కూడా దృష్టిలో పెట్టుకొని చట్టాలు చేయాల్సిన అవసరం ఉంది. ఉత్తరభారతంలో వీస్తున్న ఎదురుగాలిని భర్తీ చేసుకునేందుకు తన మాటల గారడితో, ఎప్పటికప్పుడు అలవికాని హామీలు ప్రకటిస్తూ ఓట్ల కోసం ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగిస్తున్నారు. ఇంకా రైతులపై పైశాచికంగా దాడిచేసినా ఓట్లు తమకే దక్కుతాయన్న ధోరణిలో కేంద్ర ప్రభుత్వం ఉంది. రైతాంగాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ చట్టాలు దేశంపై దండెత్తుతుంటే వచ్చే కాలంలోనైనా రైతు సంక్షేమం తప్పనిసరిగా పట్టించుకోవాల్సిన ఎజెండాగా రాజకీయ యవనికపై నిలుస్తుందేమో చూడాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నేర్చుకోవాల్సిన పాఠం చాలా స్పష్టంగా కన్పిస్తోంది. దేశవ్యాప్తంగా వ్యవసాయ సంక్షోభంలో చిక్కుకున్న రైతులు తమ సమస్యలను ఏదో మేరకు గుర్తించి, పరిష్కరించిన చోట ప్రభుత్వాలను అందలమెక్కిస్తున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలలో రైతు భరోసాలో నియమ నిబంధనలు ఖరారు కానందున పాత పద్ధతిలోనే పెట్టుబడి సాయం అందించింది. రైతురుణ మాఫీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఆగస్టు 15లోపు త్వరితగతిన మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 'పంచ్ న్యాయ్'లో రైతులకు పెద్దపీట వేసింది. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ మాత్రం నాలుగు నెలలుగా రైతులకు జరిగిన మేలేమిటి? తెలంగాణ ప్రజలు ఆకాంక్షలు మాకు తెలిసినట్టు మరెవరికి తెలియదు. పార్లమెంట్ ఎన్నికల్లో మాకే ఓటేయ్యండని కెసిఆర్ కాలుకు బలపం కట్టుకొని తిరుగుతున్నారు.దశాబ్దాలపాటు అధికారంలోఉండి కుటుంబ సభ్యుల పెత్తనంతో చీదరించుకున్న ప్రజలతో మాకు అవకాశం ఇస్తే అద్భుతాలు జరుగుతాయని ప్రచారం చేయడం, విశృంఖల రాజకీయాలకు పూనుకున్నదనే అభిప్రాయం నెలకొంది. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో జాప్యం కాకుండా ఉండాలంటే కత్తి ఒకరికి ఇచ్చి, యుద్ధం మరొకరిని చేయమంటే ఎట్లా? అంటూ ప్రజాస్వామ్య వాదులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే రేవంత్ ప్రభుత్వం 64 లక్షల రైతులకు రైతు భరోసా సాయం అందకుండా కుట్రలు తెరలేపారు. శాసనసభ ఎన్నికల్లో రైతు సాయం అందని కారణంగా కాంగ్రెస్‌కు కలిసి వచ్చిందనే ప్రచారం ఉంది. అప్పుడు రైతుబంధు ప్రారంభంలోనే అడ్డుకుంటే, రైతు భరోసాను మధ్యంతరం ఆపడాన్ని ఏమిటని రైతాంగం ప్రశ్నిస్తున్నది. రాజకీయాల కోసం రైతును నిర్లక్ష్యం చేసిన రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో పతనం తప్పదు. •

# ప్రజావాక్కు



## మహిళా సాధికారతకు కృషి చేయాలి

రాష్ట్రంలో కొద్ది రోజుల్లో కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందేలా పథకాలు రూపొందించి అమలుచేయాలి.డ్వాక్రా, స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహకాలు అందించాలి. చేతి వృత్తుల వారికి, కుటీరపరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి బ్యాంకులద్వారా రాయితో కూడిన రుణాలను అందించాలి. స్థానికసంస్థల్లో, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలి. దారిద్ర్యరేఖకు దిగువన ఉండే కుటుంబాలకు ఉచిత,విద్య,వైద్యసదుపాయాలు కల్పించాలి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు అందేలా కృషి చేయాలి.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

## ప్రత్యేక ప్రణాళిక అవసరం

కేంద్రప్రభుత్వం సికిల్ సైకిల్‌మిషన్ ప్రవేశపెట్టిన తరువాత కూడా భారత్‌లో రక్తహీనత శాతం మునుపటి ఆరోగ్య సర్వే కంటే ఇప్పటి ఆరోగ్య సర్వేలో పెరగడం విచారించాల్సిన విషయమే. అంత మాత్రమే కాదు. ప్రభుత్వ సమగ్ర పిల్లల అభివృద్ధి కార్యక్రమాన్ని, ఇరవై సూత్రాల పథకాన్ని 1975 లో ప్రవేశపెట్టిన ఇంకా పిల్లలకు రక్తహీనత ముఖ్యంగా ఆడవాళ్లలో ఎక్కువగా ఉండడం చాలా బాధాకరం. ఇక గిరిజనుల బాధలు చెప్పనలవి కాదు. ఇంతకుముందు ఉన్న తెలంగాణ మొదటి ప్రభుత్వం గిరిగోరు ముద్దలు ప్రవేశపెట్టి అమలు అంతంత మాత్రంగా జరిపినారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని తెలంగాణలో ఉన్న గిరిజనుల కోసం ప్రత్యేక గిరిజన ప్రణాళికను తయారు చేయాలి.

-భారత అవినాష్, జనగామ

## వెనక్కు తగ్గని పుతిన్

అనుకున్నదే అయింది. రష్యా, ఉక్రెయిన్‌పై దాడులు తీవ్రతరం చేసింది. ఉక్రెయిన్‌లో మార్పు వచ్చేంత వరకు దాడులు చేస్తూనే ఉంటాం అని పుతిన్ ప్రకటించడం కలవర పెడుతోంది. ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాలు సహాయం చేస్తున్నామా సమగ్రతకు,మా సార్వభౌమాధికారానికి భంగంకలిగితే ఊరుకోం అనిఉక్రెయిన్,దాని మిత్ర దేశాలకు గట్టి హెచ్చరిక చేసింది. అందు నిమిత్తమే ఉక్రెయిన్ సమీపంలో ఆయుధవిన్యాసాలు మొదలుపెట్టాడు. అదిచూసి అయినాఉక్రెయిన్‌వెనక్కు తగ్గుతుందనిరష్యా ఆశాభావం.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

## ప్రజాస్వామ్య పండుగ

పద్దెనిమిదవ సార్వత్రిక ఎన్నికలు మనదేశంలో జరుగుతున్న వేళ, అతిపెద్ద ప్రజాస్వామ్య,లౌకికవాద దేశంగా ప్రపంచం మనల్ని చూస్తున్న వేళ, గత పదిహేడు సార్వత్రిక ఎన్నికలు పరిశీలిస్తే 70శాతం ఓటింగ్ నమోదు కాకపోవడం కొంత మన నిర్లక్ష్యానికి,ఓటువిలువ గుర్తించకపోవడానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఓటంటే ఈ దేశ ఇంటి నిర్మాణానికి ఇటుకల వంటివి. కేవలం మన ఓటు ద్వారా మాత్రమే మనదేశంలో వివేకానంద, గాంధీజీ, అబ్దుల్‌కాలం వంటి మహానుభావుల ఆశయాలను నిజం చేయగలం. ఉన్నత విద్యావంతులుగా ఉంటూ ఉన్న ఉద్యోగాలు చేసే యువ ఓటర్లు అధికంగా ఉండే పట్టణాల్లో ఓటింగ్ శాతం చాలా తక్కువగా ఉండటం ఈ దేశ భవిష్యత్తుకు ప్రమాదం. ఓటర్ల తీరు మారాలి. ఈ దేశపు రూపు మారాలి.

-పి.అరుణ్‌కుమార్, నాగర్ కర్నూల్

## ఎన్నికల్లో ఓటరు నిర్ణయమే కీలకం

ఒకనాటి పొరపాటు కాకూడదు ఐదేళ్లగ్రహపాటు అంటూ ఎన్నికల ప్రచారసరళితో ఓటరుని తమవైపు ప్రసన్నం చేసుకోవాలని ఎన్నికల్లో నిలుచున్న రాజకీయనాయకులైన అభ్యర్థులను ఎన్నుకునే విధానంలో భారతదేశ ప్రజాస్వామ్య పాలనలో ఎన్నికలు ప్రత్యేకత,వాటి అవశ్యకతను ఒకకోణంలో పరిశీలిస్తే దేశ భవిత కోసం, సంక్షేమం కోసం ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే పాలించుకునే అత్యుత్తమ ప్రజాస్వామ్య విధానం అనుసరిస్తున్న భారతదేశం పాత్ర కీలకమైనది. 18 యేళ్ల వయస్సు దాటిన తర్వాత అన్నినేపథ్యాల ప్రజలకు సమాన ఓటుహక్కు కల్పించిన మనదేశంలో మంచి ఫలితాలను ఆశిద్దాం. ఓటు హక్కును వినియోగించుకుని సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకొని ఐదేళ్ల సుఖమైన జీవితానికి బాటలు వేసిన వాళ్లమవుతాం.

-డా. చిటికెన కిరణ్ కుమార్, రాజన్న సిరిసిల్ల

## ఓటు హక్కు వజ్రాయుధం

త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతీ ఓటరు ఓటు హక్కు ఓటు వేయాలి. ప్రజాస్వామ్యం ప్రజలకు కల్పించిన గొప్ప వరం ఓటు. ఎండవేడి వడగాలులు ఉన్నాయని కారణంతో ఓటు హక్కుకి దూరంగా ఉండే అవకాశం ఉంది. ఓటింగ్ శాతం తగ్గే అవకాశం ఉందని అంటున్నారు. ఓటు హక్కు విలువైనది. ఓటర్లు మీ అమూల్యమైన ఓటును మీకు నచ్చిన నాయకుడికి వేయండి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాయబరేలీలో కొత్తశకం ఆరంభం -ప్రియాంక



**న్యూఢిల్లీ, మే 8:** కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కోసం రాయ్‌బరేలీ మరోసారి సిద్ధమవుతుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు. ఈ నియోజకవర్గంతో పార్టీకి శతాబ్దం అనుబంధం ఉందని తెలిపారు.కొత్త నాయకత్వంతో రాయబరేలీలోని ప్రజలు కొత్తశకంలోకి ప్రవేశించబోతుందని ఆమె పేర్కొన్నారు. రాయబరేలీ ప్రజలతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతీ ఒక్కరు ఉత్సాహంతో అందుకోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు.రాయ్‌బరేలీ, బచ్చ్రాన్‌లలో స్ట్రీట్ మీటింగ్స్ నిర్వహిస్తామని ప్రియాంక గాంధీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.అలాగే తుల్సాసా, మహరాజ్ గంజ్, హాలోర్,భవానీగఢ్, గూడ, తిలిందా, ఇన్ చౌలీ,సుడాలి, ప్రాంతాల్లో సైతం ఆమె ఎన్నికల ప్రచారం చేపట్టనున్నారు.

ఈ ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో నిలిచారు. ఆయన ప్రత్యర్థిగా యుపి మంత్రి దినేష్ ప్రతాప్ సింగ్‌ను బిజెపి బరిలో నిలిపింది.గత ఎన్నికల్లో అంటే 2019లో రాయ్‌బరేలీ నుంచి సోనియా గాంధీ విజయం సాధించారు.కానీ ప్రస్తుతం ఆమె రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీతంతో రాహుల్ ఈ నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో దిగారు.

మరోవైపు రాహుల్ గాంధీ అమేథీ నుంచి బరిలో దిగుతారనే ఓ ప్రచారం అయితే గతంలో వైరల్ అయింది. కానీ అనూహ్యంగా రాహుల్ గాంధీని రాయ్‌బరేలీ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. అలాగే అమేథీ అభ్యర్థిగా కేఎల్ శర్మను ఎంపిక చేసింది. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయంపై బిజెపి అగ్రనేతలు. ఆ పార్టీపై తమదైన శైలిలో విమర్శలు గుప్పించారు. రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీని బరిలో దింపడంతో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందే ఓటమిని అంగీకరించిందని ఆరోపించారు.

అందుకే రాహుల్ గాంధీ అమేథీ నుంచి బరిలో దిగిన రాహుల్ గాంధీ.. బిజెపి అభ్యర్థి స్మృతీ ఇరానీ చేతిలో ఓడిపోయిన సంగతి తెలిసిందే.ఇక అవే ఎన్నికల్లో కేరళలోని వయనాడ్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆయన గెలుపొందాడు. మరోవైపు ఈ ఎన్నికలవేళ ..ఆయన వయనాడ్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు ఆ నియోజక వర్గంలో పోలింగ్ పూర్తి అయిన అనంతరం ..రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీకి దిగారు. దీనిపై సైతం బిజెపి విమర్శల వర్షం కురిపిస్తుంది.

# 'దక్షిణాది వారు ఆఫ్రికన్లలా కన్పిస్తారు'

## మరో వివాదంలో శామ్ పిట్రోడా



**న్యూఢిల్లీ,మే 8:** భారత్‌లో భిన్నత్వంపై కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి తెరలేపాయి. దక్షిణాది వాళ్లు ఆఫ్రికన్లలా, తూర్పు భారతీయులు చైనీయుల మాదిరిగా కన్పిస్తారని ఆయన అన్నారు.లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా వ్యాఖ్యలు హస్తం పార్టీకి తలనొప్పిగా మారుతున్నాయి. ఇటీవల వారత్వం 'పన్ను'పై మాట్లాడి వివాదంలో చిక్కుకున్న ఆయన.. అది సద్దుమణగక ముందే కొత్త దుమారానికి తెర లేపారు. భారత్‌ను విభిన్న దేశంగా అభివర్ణించే క్రమంలో ఆయన చెప్పిన పోలికలు వివాదస్పద మయ్యాయి. దీనిపై బిజెపి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆయన జాతి వివక్షకు పాల్పడుతున్నారని దుయ్యబట్టింది.'ది స్టేట్స్‌మన్' పత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో భారత ప్రజాస్వామ్యం, భిన్నత్వం గురించి ఆయన మాట్లాడారు.'లౌకిక దేశాన్ని సాధించడం కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిషర్లతో పోరాడారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి మన దేశమే ఉత్తమ నిదర్శనం. మనది వైవిధ్యమైన దేశం. తూర్పునఉన్న ప్రజలు చైనీయుల్లా.. పశ్చిమ వాసులు అరబ్బులుగా కన్పిస్తారు. ఇక ఉత్తరాది వాళ్లు శ్వేతజాతీయులుగా.. దక్షిణాది వాళ్లు ఆఫ్రికన్ల మాదిరిగా ఉంటారు. ఇవన్నీ ఎలా ఉన్నా.. మనమంతా సోదర సోదరీమణులమే.. భాషలు, మతాలు, సంప్రదాయాలు, ఆహార అలవాట్లను పరస్పరం గౌరవించుకుంటాం. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం మన మూలాల్లో పాతుకుపోయాయి' అని అన్నారు. అయితే, భారతీయుల రూపురేఖలపై శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు తాజా వివాదానికి తెరలేపాయి.

దీనిపై అసోం సిఎం హిమంత భిశ్వశర్మ స్పందిస్తూ.. 'నేను ఈశాన్య భారతానికి చెందిన వ్యక్తిని. కానీ భారతీయుడిలా కన్పిస్తా, వైవిధ్య భారతావనిలో మనం విభిన్నంగా కన్పించినా మనమంతా ఒక్కటే. కాస్త మన దేశం గురించి కనీస జ్ఞానం తెలుసుకోండి' అంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.బిజెపి లోక్‌సభ అభ్యర్థి, కంగనా రనౌత్ మాట్లాడుతూ.. 'శామ్ పిట్రోడా.. రాహుల్ గాంధీ మెంటార్. భారతీయులపై ఆయన ఎలాంటి వివక్షపూరిత వ్యాఖ్యలు చేశారో చూడండి.. విభజించు-పాలించు' అనేదే కాంగ్రెస్ సిద్ధాంతం. ఇది సిగ్గుచేటు' అని మండిపడ్డారు. ఇటీవల పిట్రోడా వారసత్వ పన్ను గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.'అమెరికాలో వారసత్వ పన్ను ఉంది. దాని ప్రకారం ..ఒక వ్యక్తి సుమారు 45 శాతం మాత్రమే వారసులకు బదిలీ అవుతుంది. మిగిలిన 55శాతాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. అదొక ఆసక్తికరమైన అంశం. ఇది న్యాయంగానే ఉంది' అని అన్నారు. దీనిపై విమర్శలు వ్యక్తం కావడంతో కాంగ్రెస్ స్పందించింది. అదంతా ఆయన వ్యక్తిగత అభిప్రాయమని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.

# 'పోల్' పదనిసలు



బుధవారం నాడియాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సిపిఎం కార్యదర్శి మహ్మద్ సలీం

## 72 యేళ్లలో హిమాచల్ నుంచి కేవలం

# ముగ్గురుమహిళలే లోక్‌సభకు!

### ఈముగ్గురు రాయల్ కుటుంబాలకు చెందినవారే



**సిమ్లా, మే 8:** హిమాచల్‌నుంచి లోక్‌సభకు గడచిన 72 ఏళ్ల ఎన్నికల చరిత్రను చూస్తే కేవలం ముగ్గురు మాత్రమేమహిళలు ఎన్నికయ్యారు. ఈసారి ఇద్దరు బరిలో నిలిచారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్లలో 49శాతం మంది మహిళలే ఉన్నారు. గతంలో రాజ్‌కుమారి అమృత్‌కౌర్, చంద్రేశ్‌కుమారి, ప్రతిభాసింగ్ ఈముగ్గురే ఇప్పటివరకూ లోక్‌సభకు హిమాచల్‌నుంచి ప్రాతినిధ్యం వహించారు. అయితే ఈముగ్గురు కూడా రాయల్ కుటుంబానికిచెందినవారే. రాష్ట్రంలోని నాలుగు లోక్‌సభ స్థానాలకుగాను జూన్ ఒకటవ తేదీ ఎన్నికలు జరగనున్నాయి. బిజెపి, బిఎస్‌పి పార్టీలు రెండూ కూడా మహిళా అభ్యర్థులను బరిలోకి దించాయి.

మండి నుంచి బాలివుడ్‌నటి కంగనా రనౌత్ పోటీచేస్తుంటే బిఎస్‌పి టికెట్‌పై కాంగ్రెస్‌నుంచి రేఖారాణి పోటీచేస్తున్నారు. 49శాతం మంది ఓటర్లున్నా ఆ నిష్పత్తిమేరకు మహిళాప్రాతినిధ్యం లేదని చరిత్రపరిశోధకులు చెపుతున్నారు. హిమాచల్‌లో రాజకీయ పార్టీలు కూడా చట్టసభల్లోకి మహిళలనుప్రోత్సహించడంలేదని పరిశీలకుల అంచనా. మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పార్టీలు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళుతున్నాయే కానీ చట్టసభల్లో వీరిప్రాతినిధ్యం పెంచేవిధంగా కృషిజరగడంలేదన్నది చరిత్ర కారుల అంచనా. అంతేకాకుండా పురుషుల ఓట్లకంటేమ మహిళల ఓట్లే అత్యధికంగా పోల్ అవుతున్నాయి. దీన్నిబట్టిచూస్తే మహిళా ఓటర్లలో చైతన్యం పెరుగుతున్నదని తెలుస్తోంది. మొత్తంగాచూస్తే ఈసారి హిమాచల్ ఎంపి స్థానాల్లో కేవలం ఇద్దరు మాత్రమే పోటీపడుతున్నారు. బిజెపి అభ్యర్థి కంగనా రనౌత్‌చేసే వివాదాస్పద వ్యాఖ్యలకు ఇపుడు బిజెపి హైకమాండ్ తలపట్టుకుంటున్నది.



# ట్రంప్‌తో ఏకాంతంగా గడిపా..

### కోర్టులో శృంగార తార సాక్ష్యం

**వాషింగ్టన్, మే 8:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఏకాంతంగా గడిపానని శృంగార తార స్టార్మీ డేనియల్ పేర్కొన్నారు. ఈ విషయంపై బహిరంగంగా మాట్లాడకుండా ఉండేందుకు తనకు డబ్బులుకూడా ముట్టచెప్పారన్నారు. అధ్యక్ష ఎన్నికల సమయంలో తనపై వ్యతిరేకంగా మాట్లాడకుండా అడ్డుకోవడానికి ట్రంప్ అడ్డదారులు తొక్కారనే ఆరోపణలపై విచారణ జరుగుతోన్న క్రమంలో న్యూయార్క్ కోర్టులో ఆమె వాంగ్మూలం ఇచ్చారు. 2006లో జరిగిన ఓ గోల్ఫ్ టోర్నమెంట్‌లో ట్రంప్‌ను తొలిసారి కలిశా. ఆ తర్వాత ఓ బాడీగార్డ్ ద్వారా నన్ను డిన్నర్‌కు ఆహ్వానించారు. అనంతరం హోటల్ సూట్‌కు తీసుకెళ్లారు. ఆయన ఉద్దేశం ఏంటో అర్థమైంది. అక్కడ ఇద్దరం ఏకాంతంగా గడిపాం. ఆ తర్వాత పలుమార్లు భేటీ అయినప్పటికీ సన్నిహితంగా మెలగలేదు. మా సంబంధం గురించి ఎంతో మందికి తెలుసు అని డేనియల్ వివరించారు. 2011లో ఓ బ్లాగ్ ద్వారా ఈ విషయం బయటకు వచ్చిందని, 2016 ఎన్నికల సమయంలో 1,30,000 డాలర్ల మొత్తాన్ని ట్రంప్ న్యాయవాది మైఖేల్ కోహెన్ నుంచి స్వీకరించానని శృంగారతార తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. అయితే ట్రంప్ నుంచి డబ్బులు వసూలు చేయడం తన ఉద్దేశం కాదన్నారు. ఆమె చేసిన ఆరోపణలను ట్రంప్ తరఫున న్యాయవాదులు తోసిపుచ్చారు. కేవలం డబ్బుల కోసమే మాజీ అధ్యక్షుడిపై ఆమె తప్పుడు ఆరోపణలు చేస్తోందని వాదించారు. ఆ సమయంలో మాజీ అధ్యక్షుడు కూడా కోర్టు రూమ్‌లోనే ఉన్నారు. వాదనల సమయంలో తన న్యాయవాదులతో గుసగుసలు ఆడుతున్నట్లు కనిపించిన ఆయన ఆమె సాక్ష్యం చెబుతున్న సమయంలో ట్రంప్ తన తలను ఊపుతున్నట్లు కనిపించారు. అది సాక్షులను బెదిరించడమే అవుతుందని ట్రంప్ న్యాయవాదులకు జ్యూరీ సభ్యులు సూచించారు.

## జూన్ 4న దేశంలో

# తొలి ప్రైవేటు రైలు!

**తిరువనంతపురం,మే 8:**దేశంలో తొలి ప్రైవేట్ రైలు సర్వీసు జూన్ 4నుంచి కేరళలోని తిరువనంతపురం నుంచి గోవా మార్గంలో రాకపోకలు ప్రారంభించనుంది. ఎస్ఆర్ఎంపీఆర్ గ్లోబల్ రైల్వేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ రైలు సర్వీసును నిర్వహించనుంది. ఈ రైలు ప్రధానలక్ష్యం పర్యాటకులను ఆకర్షించడం. భారత్ గౌరవయాత్ర ప్రాజెక్టులో భాగంగా భారతీయ రైల్వే,ప్రిన్సి వరల్డ్ ట్రావెల్స్ లిమిటెడ్ సంయుక్త సహకారంతో ఈ ప్రైవేటు రైలు సర్వీసును నిర్వహించనున్నారు. తిరువనంతపురం నుంచి గోవా మార్గంలో త్రివేండ్రం, కొల్లాం, కొట్టయం, ఎర్నాకులం, త్రిస్సూర్, కోజికోడ్,కన్నూర్,కాసరగోడ్‌సహా పలు స్టేషన్లలో రైలును ఆపుతారు. ఇందులో ఏకకాలంలో 750 మంది ప్రయాణం చేయొచ్చు. 2 స్లీపర్‌క్లాస్ కోచ్‌లు, 11 థర్డ్‌క్లాస్ ఏసీ కోచ్‌లు, 2సెకండ్‌క్లాస్ ఏసీ కోచ్‌లు ఉన్నాయి. వైద్యనిపుణులు సహా మొత్తం 60మంది సిబ్బంది అందుబాటులో ఉంటారు.

## బిజెపి చీఫ్ జెపి నడ్డాకు

# బెంగళూరు పోలీసులు సమన్లు!



**బెంగళూరు, మే 8:** ఎన్నికల సీజన్‌లో వివాదాస్పద వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టి వైరల్‌చేయడం వంటి వాటికి కర్నాటక పోలీసులుచెక్‌పెట్టారు. తాజాగా భారతీయ జనతాపార్టీ చీఫ్ జెపినడ్డా, ఆ పార్టీ ఐటిసెల్‌చీఫ్ అమిత్‌మాలవీయలకు కర్ణాటక పోలీసులు సమన్లు జారీచేసారు. వారం రోజులలోపు తమ ముందుకు హాజరుకావాలని కోరుతూ సమన్లు జారీఅయ్యాయి. అంతేకాకుండా హైగ్రౌండ్స్ పోలీస్‌స్టేషన్‌లో ఇందుకు సంబంధించి ఎఫ్ఐఆర్ కూడా నమోదుచేసారు. వివాదాసప్పద పోస్టులో ఒక విడియో కూడా ఉంది. ఆ విడియోలు కాంగ్రెస్ పార్టీముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు సానుకూలంగా ఉందని, ఎస్సీ ఎస్టీ ఇతర ఒబిసిలనుంచి రిజర్వేషన్లు తీసుకుని ముస్లింలకు ఇచ్చే కుట్రలుచేస్తోందని అన్నారు.

ఇదే ఆరోపణను బిజెపికిచెందిన అనేక మంది సీనియర్ నాయకులు కూడా అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ కూడా గత కొన్నిరోజులుగా ఇదే ప్రస్తావనకు తెచ్చారు. కర్ణాటక ఎన్నికల సిఇఒ ఇందుకు సంబంధించి ఆపోస్టును వెంటనే తొలగించాలని రాష్ట్ర బిజెపి యూనిట్‌కు ఆదేశాలిచ్చారు. అయినా కూడా ఆచరణలోకి రాకపోవడంతో ఎన్నికల సంఘం సోషల్‌మీడియా దిగ్గజం ఎక్స్‌కు నోటీసులు జారీచేసి వెంటనే తొలగించాలని ఆదేశించింది. ఈ పోస్టు న్యాయపరమైన నిబంధనలు, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిందని ఎక్స్‌కు పంపించిన నోటీస్‌లో వెల్లడించింది. ఇందుకు సంబంధించి ఎఫ్ఐఆర్ ఇప్పటికే రిజిస్టరు అయిందని, అంతేకాకుండా కర్ణాటక సిఇఒ కూడా సైబర్‌క్రైమ్ డివిజన్ బెంగళూరులనుంచి ఈనెల ఐదవ తేదీ ఈ అభ్యంతరకరపోస్టు తొలగించాలనికూడా ఆదేశాలిచ్చారని కోరారు. ఐటి చట్టంపరిధిలో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని నోటీసులో వెల్లడించారు. అయినా కూడా ఈపోస్టును ఇప్పటికీ తొలగించలేదని ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది.

అయితే తాజగా ఈ పోస్టును చూడాలని ప్రయత్నిస్తేమాత్రం పేజ్ అందుబాటులో లేదని, ఎర్రర్ సందేశం వస్తోందని సైబర్‌క్రైమ్‌పోలీసులు గుర్తించారు. అయినా కూడా నడ్డా, ఐటివిభాగం చీఫ్‌లకు సమన్లు జారీచేసి వారంరోజుల్లోపు తమముందు హాజరుకావాలని పేర్కొనడంతో ఇపుడు కాంగ్రెస్, బిజెపిలమధ్య సోషల్‌మీడియా వార్ పతాకస్థాయికి చేరుకున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.

# కొవిషీల్డ్ వ్యాక్సిన్‌ను రద్దు చేసిన ఆస్ట్రాజెనెకా!



**లండన్, మే 8:** ప్రపంచ వ్యాప్తంగా ఆస్ట్రాజెనెకా సంస్థ తయారుచేసిన కొవిషీల్డ్ వ్యాక్సిన్‌ను మార్కెట్ నుంచి తొలగిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. కొన్ని వాణిజ్య కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ తెలిపింది.టీకా తీసుకున్న వారిలో థ్రోంబోసైటోపెనియా సిండ్రోమ్ (టీటీఎస్) కారణంగా చాలా అరుదుగా థ్రోంబోసిస్ అనే అనారోగ్య సమస్యలు వస్తున్నట్లు కంపెనీ అంగీకరించింది. కొన్ని మీడియా నివేదికల ప్రకారం టీకా తీసుకున్న వారిలో చాలా అరుదుగా రక్తం గడ్డకట్టడం, ప్లేట్‌లెట్‌కౌంట్ తగ్గపోవడం వంటి దుష్ప్రభావాలు ఏర్పడుతున్నాయని గుర్తించారు. ఈ మేరకు సంస్థ వీటిని ధ్రువపరుస్తూ యూకే కోర్టులో పత్రాలనుఅందజేసింది. అనంతరం ఆస్ట్రాజెనెకా తనకొవిడ్ వ్యాక్సిన్‌ను ప్రపంచ వ్యాప్తంగా ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. కొత్తకొవిడ్ వేరియంట్‌లతో పోరాడే వ్యాక్సిన్‌ను ఇకపై సంస్థ తయారు చేయదని, దానికి సంబంధించిన డ్రగ్‌ను సరఫరా చేయదని సంస్థ స్పష్టం చేసింది. ఐరోపాలో సరఫరా చేస్తున్న కొవిడ్ వ్యాక్సిన్ వాక్స్‌జెవ్రియా మార్కెటింగ్ తొలగిస్తున్నట్లు చెప్పింది. అధిక సరఫరా వల్ల దీనికి డిమాండ్ తగ్గిందని పేర్కొంది. ఇకపై ఈ వ్యాక్సిన్ ఉత్పత్తి జరగదని వివరించింది.వ్యాక్సిన్‌ను రూపొందించడానికి గతంలో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఆస్ట్రాజెనెకా ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. యూకే ఆధారిత ఫార్మా కంపెనీ కూడా ప్రపంచ వ్యాప్తంగా కొవిషీల్డ్ అందించేందుకు పరస్పరం ఒప్పందం చేసుకున్నాయి. అయితే తాజా నిర్ణయంతో ఆ ఒప్పందాలు రద్దయినట్లు తెలిసింది. యూకేకు చెందిన జామీ స్కాట్ అనే వ్యక్తి 2021లో కొవిషీల్డ్ టీకా వేయించుకున్నాడు. అప్పటి నుంచి నిత్యం అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. పూర్తి వైద్యపరీక్షలు చేసిన అనంతరం తన శరీరంలో రక్తం గడ్డకడుతుందని వైద్యులు గుర్తించారు. అయితే టీకా వేయించినప్పటి నుంచి ఈ సమస్య ఉండడంతో తన అనారోగ్యానికి అదే కారణమని అనుమానం వ్యక్తం చేశారు. మరిన్ని వైద్యపరీక్షలు చేసినతర్వాత తన పరిస్థితికి టీకా కారణమని నిర్ధారణ అయింది. తాను థ్రోంబోసైటోపెనియా, థ్రాంబోసిస్ బారిన పడినట్లు తేలింది. దాంతో యూకే కోర్టులో దావా వేశారు. తాజాగా కంపెనీ వివరణఇస్తూ చాలాఅరుదుగా ఇలాంటి అవకాశం ఉందని అంగీకరించింది.

# ప్రజ్వల్ వీడియోల స్టోరీకి డైరెక్టర్, ప్రొడ్యూసర్ కుమారస్వామే

## కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్



**బెంగళూరు, మే 8:** హాసన ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించిన అశ్లీల వీడియోల వ్యవహారంలో తనపై వచ్చిన ఆరోపణలను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్ తోసిపుచ్చారు. ఆ దృశ్యాలు వైరల్ ఆకవడం వెనుక ఉన్నది ప్రజ్వల్ బాబాయ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామే అని ఆరోపించారు. ఆయన బ్లాక్ మెయిలింగ్ కింగ్ అని ఈ మొత్తం స్టోరికి డైరెక్టర్, ప్రొడ్యూసర్, ప్రధాన పాత్రధారి ఆయనే అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ పెన్‌డ్రైవ్ వ్యవహారంగురించి కుమారస్వామికి మొత్తం తెలుసు. దీనిపై కొందరు ఇప్పటికే మాట్లాడుతున్నారు. కుమారస్వామి నా రాజీనామా అడుగుతున్నారు. వక్కళిగల నాయకత్వం కోసం పోటీ ఉన్నట్లు కనిపిస్తోంది. ఆయన కోరుకున్నట్లుగా నన్ను రాజీనామా చేయనివ్వండి అని ఎద్దేవా చేశారు. రాజకీయంగా ఒకరి తర్వాత ఒకరిని తొక్కేయడం ఆయన పని. ఆయన బ్లాక్‌మెయిలింగ్ కింగ్. అధికారులు, రాజకీయనాయకులతో సహా అందరినీ బెదిరిస్తుంటారు. ఆయన పని చేసుకోనివ్వండి. సమయం వస్తుంది. అప్పుడు అన్నింటిని అసెంబ్లీలో చర్చిద్దాం అనిఅన్నారు. ఈ వ్యవహారంలో తనపేరు, తన తండ్రి దేవెగౌడ పేరు లాగొద్దని, రేవణ్ణ కుటుంబం వేరని ఇదివరకు కుమారస్వామి వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై డికె స్పందిస్తూ మరి అలాంటప్పుడు ఆయన ఎందుకు ఆందోళన చెందుతున్నారు. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, దోషులకు శిక్ష పడాలని చెప్పిన ఆయన ఎందుకు మాట్లాడుతున్నారు అని ప్రశ్నించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ కుమారస్వామి రాష్ట్రంలో తొలివిడత ఎన్నికలకు ముందు హాసన, బెంగళూరు గ్రామీణ నియోజకవర్గాలతో పాటు రాష్ట్రమంతటా అశ్లీల వీడియోలు విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రణాళిక సిద్ధం చేసుకుందని నిందించారు. ఇందులోభాగంగా 25 వేలకు పైగా పెన్‌డ్రైవ్‌లను ఉప ముఖ్యమంత్రి శివకుమార్ సూచనతో కార్యకర్తలు పంపిణీ చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనతో పనిచేసే సిట్‌నురద్దు చేసి సిబిఐ ద్వారా ఈ కేసును విచారించాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించితే

# మేం మద్దతిస్తాం: జెజెపి



**చండీఘర్, మే 8:** హర్యానాలోని నాయిబ్‌సింగ్‌సైనీ ప్రభుత్వం మెజార్టీ కోల్పోయిందని, తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని హర్యానా కాంగ్రెస్ పార్టీ డిమాండ్‌చేసింది. ముందురోజు హర్యానాలోని నాయిబ్‌సింగ్ సైనీ ప్రభుత్వానికిముగ్గురు స్వతంత్రులు మద్దతు ఉపసంహరించడంతో మెజార్టీలో ఉన్నప్రభుత్వం మైనార్టీలో పడింది. అంతకుముందు జన్‌నాయక్ జనతాపార్టీకూడా హర్యానా ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకుంది. పార్లమెంటు ఎన్నికల వేళ హర్యానా ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభం ఒకవిధంగా బిజెపికి తలనొప్పిగానే మారిందని భావించవచ్చు. జెజెపి నాయకుడు దుష్యంత్‌చౌతాలా మాట్లాడుతూ విపక్షనేత భూపేందర్‌సింగ్ హూడా ప్రస్తుత గణాంకాలప్రకారం ప్రభుత్వాన్ని గద్దెదించాలని ప్రయత్నిస్తే అందుకు మేం సంపూర్ణమద్దతు నిస్తామని ప్రకటించారు. ఇక హర్యానాలోప్రభుత్వాన్ని గద్దెదించే అంశంపై కాంగ్రెస్ పార్టీయే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చౌతాలా అన్నారు. హర్యానా సీఎం నాయబ్‌సింగ్‌సైనీ స్వతంత్రుల మద్దతు ఉపసంహరణపై సిర్సాలో మీడియాతోమాట్లాడుతూ తమ ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏమీలేదని, ప్రభుత్వం చిక్కుల్లో లేనేలేదని స్పష్టంచేసారు. అయితే కాంగ్రెస్‌చీఫ్ ఉదయ్‌భాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం మైనార్టీలో ఉందని, ఇక ఆప్రభుత్వం కొనసాగేవీలులేదని, అందువల్లనే ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్‌చేయాలనిగవర్నర్‌కు లేఖరాస్తామని స్పష్టంచేసారు. అదేవిధంగా జెజెపికూడా ప్రభుత్వాన్ని డిస్మిస్‌చేయాలని లేఖరాయాలని సూచించారు. ఐఎన్ఎల్‌డి అభయ్‌సింగ్ చౌతాలా, స్వతంత్ర ఎమ్మెల్యే బాల్‌రాజ్ కుందులు కూడా ఇదేవిధంగా గవర్నర్‌కు లేఖలు రాస్తారన్నారు. ముగ్గురు స్వతంత్రులు తమ మద్దతును ఉపసంహరించుకుంటున్నట్లు ఇప్పటికే గవర్నర్‌కు లేఖరాసారని పిసిసిచీఫ్ అన్నారు. అయితే బిజెపి కథనం మరోలా ఉంది. సైనీ ప్రభుత్వం గత మార్చి 13వ తేదీ విశ్వాసపరీక్షలో నెగ్గిందని, సభలోమెజార్టీ నిరూపించుకోవాలనిపిస్తే మళ్లీ నిరూపించు కుంటుందని, నెగ్గితీరుతుందని బిజెపి ఎమ్మెల్యే జవహర్ యాదవ్ అన్నారు. ప్రభుత్వానికిమరో ఇద్దరుమద్దతు ఉన్నప్పటికీ మరో ఇద్దరు మద్దతు ఉంటేనేమెజార్టీ మార్కు దాటుతుంది. ప్రస్తుతం సభలో 88 మంది సభ్యులుంటే మెజార్టీ మార్కు 44 అవసరం అవుతుంది. ప్రస్తుత సభలో బిజెపికి 40 మంది ఎమ్మెల్యేలుంటే కాంగ్రెస్‌కు 30 మంది, జెజెపికి పది మంది సభలో ఉన్నారు. అవిశ్వాస పరీక్షకు తీర్మానం పెడితే బిజెపి అవసరమైతే జెజెపి ఎమ్మెల్యేలను హాజరుకావద్దని విజ్ఞప్తి చేసే అవకాశం ఉంది. కురుక్షేత్రనుంచి ఎంపిగా ఎన్నికైన సైనీ ఇపుడు కర్నాల్ అసెంబ్లీనుంచి ఉప ఎన్నికలో ఎన్నికవుతారు. ఆయన ఎన్నికయితే అసెంబ్లీలోబిజెపి బలం 41కి పెరుగుతుంది.

# 14న మోడీ వారణాసిలో నామినేషన్

## ముందురోజు నగరంలో భారీ ర్యాలీ

**న్యూఢిల్లీ, మే 8:** ప్రధాని నరేంద్రమోడీ తాను పోటీచేసే వారణాసి నియోజకవర్గంలో ఈనెల 14వ తేదీ నామినేషన్ దాఖలుచేస్తారని బిజెపి నగరఅధనయక్షుడు విద్యాసాగర్‌రాయ్ తెలిపారు. నామినేషన్‌కు ముందురోజు మోడీ నియోజకవర్గంలో 13వ తేదీ రోడ్‌షో కూడా నిర్వహిస్తారని అందుకు సంబంధించిన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నట్లు ఆయన తెలిపారు. రోడ్‌షో రూటును కూడా ఖరారుచేసామని ఆమార్గంలోనేమోడీ రోడ్‌షో జరుగుతుందన్నారు. 14వ తేదీ నామినేషన్ దాఖలుచేసిన తర్వాత వారణాసిలోకూడా మోడీ ప్రసంగిస్తారని చెప్పారు. 2019 ఎన్నికల్లోప్రధానిమోడీ 6,74,664 ఓట్లు అంటే 63.62శాతం ఓట్లు సాధించారు. ఆయన సమీప ప్రత్యర్థిసమాజ్‌వాదిపార్టీనుంచి పోటీచేసిన అభ్యర్థి షాలినీ యాదవ్‌కు 1,95,159 ఓట్లు లభించాయి. అంటే 18.40శాతం ఓట్లు పోల్ అయ్యాయి. కాంగ్రెస్‌నుంచి పోటీచేసిన అజయ్‌రాయ్‌మూడోస్థానంలో నిలిచారు. ఆయనకు 1,52,548 ఓట్లు వచ్చాయి. అంటే మొత్తం ఓట్లలో 14.38 శాతం అజయ్‌రాయ్‌కు లభించాయి. ఈసారి కూడా కాంగ్రెస్ పార్టీయుపి కాంగ్రెస్ చీఫ్ అజయ్‌రాయ్‌నే బరిలోకి దించింది. బిఎస్‌పి నుంచి అథర్‌జమాల్ లారిపోటీచేస్తున్నారు.



బుధవారం హైదరాబాద్‌లో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, జస్టిస్ ఈశ్వరయ్య,డాక్టర్ విజయభాస్కర్ తదితరులు

# బిసిలకు ప్రధాని మోడీ చేసిందేమీ లేదు

### ఇండియా కూటమికే బిసి సంఘాల మద్దతు : జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్,మే 8,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి బిసిల మద్దతు ఉంటుందని రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈమేరకు బుధవారం బిసిసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లక్డీకాపూల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇండియా కూటమికి బిసిలు ఎందుకు ఓటేయాలి.. ఎన్డీయే కూటమికి ఎందుకు వేయొద్దు అనే అంశాలతో కూడిన కోటి కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీలో రాహుల్‌గాంధీ నిర్వహించిన భేటీలో బిసిల సమస్యల పరిష్కా రానికి కట్టుబడి ఉన్నామని హామీ నిచ్చారని అధికారంలోకి రాగానే మొదటి సంతకం బిసికుల గణన, రిజర్వేషన్ల పెంపుపై చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటిం చారని తెలిపారు. 10 ఏళ్లుగా ఓబిసి ప్రధాని అయిన మోడీ బిసిలకు ఒరగబెట్టింది ఏమీ లేదని పైగా బిసిలకు వ్యతిరేకిగా మారారని ఆరోపించారు. బిజెపి పుట్టిందే ఆర్ఎస్ఎస్ పునా ధులపైనే అందువల్లే ముస్లింల రిజర్వేషన్ల రద్దు చేస్తామని ప్రకటించిందని విమర్శించారు. బిసిల హక్కుల కోసం పోటుపడు తున్న ఇండియా కూటమికి బిసిలందరూ అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిసిసంక్షేమ సంఘం జేఏసీ ఛైర్మన్ చిన్నశ్రీశైలం యాదవ్, అఖిలభారత బిసి సమాఖ్య అధ్యక్షులు విజయభాస్కర్, బిసి విద్యార్థి సంఘం కేంద్రకమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, గొడుగు మహేష్‌యాదవ్, బడేసాబ్, జాపజుల లింగంగౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు తారకేశ్వరి, ఇంద్రం రజక, వరికుప్పల మధు తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ స్లాబ్ కూలి కార్మికుడు దుర్మరణం

### తాండూరు మున్సిపల్ పరిధిలో ఘటన



కూలిపోయిన భవనం

**తాండూరు, మే 8, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో ఘోరం జరిగింది. నిర్మాణంలో ఉన్న ఓ బిల్డింగ్ స్లాబ్ కూలి ఓ కార్మికుడు దుర్మరణం పాలైన సంఘటన బుధవారం తాండూరులో తీవ్ర కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని లారీ పార్కింగ్ సమీపంలో హసన్ నగర్ ప్రాంతంలో ఓ వ్యాపారి భవన నిర్మాణాన్ని చేపట్టారు. అనుమతులు లేకుండానే సుమారు 4అంతస్తుల బిల్డింగ్ నిర్మాణం చేస్తున్నారు. ఈ బిల్డింగ్‌లో పనులు చేసేందుకు బొంరాస్‌పేట్ మండలం జానకంపల్లికి చెందిన మోతుకూర్ వెంకట య్య(42) సత్యమ్మ అనే మహిళతో కలిసి నిర్మాణ పనులు చేస్తున్నారు. వెంకటయ్య భవనం కింద ఉన్న సమయంలో 4వ అంతస్తులోని స్లాబ్ ఒక్క సారిగా కుప్పకూలి పడిపోయింది. సరిగ్గా భవనం కింద ఉన్న వెంకటయ్యపై స్లాబ్ పడిపోవడంతో శిథిలాల కింద ఇరుక్కుపోయిన వెంకటయ్య తీవ్ర గాయాలతో అక్కడిఅక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

విషయం తెలుసుకున్న పట్టణ సిఐ సంతోష్‌కుమార్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. శిథిలాల కింద ఉన్న వెంకటయ్య మృతదేహాన్ని జేసీబీ యంత్రంతో బయటకు తీశారు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మరోవైపు **ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డిని వివరణ కోరగా** తాండూరు పట్టణంలో భవనం పైకప్పు కూలి ఓ కార్మికుడు దుర్మరణం చెందినట్లు తెలిసిందని అయితే, భవన నిర్మాణా నికి మాత్రం ఎలాంటి అనుమ తులు లేవని తేల్చి చెప్పారు. అంతేకాకుండా భవన నిర్మాణానికి సంబందించిన సర్వే నంబర్ ప్రాంతం పూర్తిగా కోర్టు పరిధిలో ఉందని తెలిపారు. అందుకే ఆ ప్రాంతంలో ఎవరికి అనుమతులు ఇవ్వడం లేదని అన్నారు. ఈ విషయంపై విచారణ జరిపి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

# దారిద్ర్యరేఖ ఎగువకు తీసుకొస్తే ఉచిత బియ్యమెందుకు?

### ఆదాని, అంబాని వంటి ధనవంతులకు తప్ప పేదలకు మేలు చేయని మోడీ: వి.హనుమంతరావు

**హైదరాబాద్, మే8,ప్రభాతవార్త:** భారదేశంలో 25 లక్షల కుటుంబాలను దారిద్ర్యరేఖకు ఎగువకు తీసుకొచ్చానని మోడీ చెప్పే మాటలు నిజమను కుంటే ఉచిత బియ్యం ఎందుకు ఇస్తున్నట్లు అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమం తరావు ప్రశ్నించారు. గాంధీభవన్‌లో బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చి గత పదేళ్ళు ఆదాని అంబానిలకు ఊడిగం చేశాడని పేదలకు ఏంచేయలేదని మళ్ళీ అధికా రంలోకి వచ్చినా అంతే అని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఏం చేసిందో చెపుకోవడంలో విఫలం అవుతున్నామని ఆయన అన్నారు. మోడీ గత పదేళ్ళలో దేశం కోసం చేసింది ఏమీ లేదని ఆయన చెప్పారు. రాహుల్ కులగణన చేపడు తాడు రిజర్వేషన్‌లు పెంచుతారనిఆయన చెప్పారు. దేశం సమగ్రత దెబ్బతినకుండా ఉం డాలంటే కాంగ్రెస్ కూటమి కాపాడుతుందని ఆయన అన్నారు. ఆంధ్రాలో ఇమామ్‌లకు ఐదు వేల పింఛన్లు ఇస్తామని బిజెపి కూటమి అంటున్నది ఇక్కడ ముస్లింలు ముస్లింలుకాదా అని ఆయన అన్నారు.

స్వతంత్రం తెచ్చింది మహాత్మాగాంధీ, కానీ బిజెపి మీడియా పబ్లిసిటి అసత్య ప్రచారంకు శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి వేతనం రూ.400 చేస్తుందని ఆయన తెలిపారు.

# మోడీ అసలు హిందువే కాదు.. రాముడిపై ప్రేమలేదు

### మే10 న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ

### కాంగ్రెస్ ఎస్సీసెల్ నాయకులు గజ్జెల కాంతం, వరప్రసాద్; సతీష్ మాదిగ

**హైదరాబాద్,మే 8,ప్రభాతవార్త:** భారత ప్రధాన మంత్రి మోడీ అసలు హిందువే కాదని ఆయనకు రాముడి మీద ప్రేమలేదని కాంగ్రెస్ ఎస్సీ నాయకులు గజ్జెల కాంతం, ఊట్లవరప్రసాద్, సతీష్ మాదిగలు ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మే 10 వ తేదిన బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి అంబెద్కర్ 125 అడుగుల విగ్రహం వరకు 4000 డప్పులతో ర్యాలీ ఉంటుందని వారు ప్రకటించారు. బాబ్రీమసిదులో రామమందిరం ఉందని చెప్పిందే రాజీవ్‌గాంధీ అని ఆ తలుపులు తెరిచింది కూడా ఆయనే అని చరిత్రను గజ్జెల కాంతం వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాముని ఆలయం మూపిస్తారని ప్రధాన మంత్రి మోడీ చెప్పడం దారుణమని ఆయన ఆవేదన చెందారు. దేశప్రధానై ఉండి మోడీ అబ ద్దాలు చెపుతున్నారని ఆయన ఆయన అన్నారు. వేల మందిని చంపినమోడీ రామ మందిరంలో పూజలు చేయడం రాహుల్‌గాంధీకి నచ్చలేదు అం దుకే రామమందిరంకు పూజకు రాహుల్ వెళ్ళలేదని ఆయన అన్నారు. సతీష్ మాదిగ మా ట్లాడుతూ రాజ్యంగ పరిరక్షణ పేరుతో మే 10 ర్యాలీ సాయంత్రం నాలుగుగంటల నుంచి ఏడు వరకు 4000వేల డప్పులతో ఉంటుందని ఆయన తెలిపారు. బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. నరేంద్ర మోడీ కాదు నరేంద్ర మోసం ఆయన పేరు అని ఎద్దేవా చేశారు.

# అకాల వర్షాల వల్ల నష్టపోయిన వారిని ఆదుకోవాలి

### ప్రభుత్వానికి సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నష్టపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మే 7న ఈదురుగాలులు, వడగండ్ల వానతో ఏడుగురు మృతి చెందారని, కరెంట్ స్థంభాలు, చెట్లు విరిగిపోవడంతో అనేక ఇండ్లకు నష్టం వాటిల్లిం దని పేర్కొన్నారు. మార్కెట్లల్లో ధాన్యం తడిచి బస్తాలు కొట్టుకుపోయాయని ఇంకా యాసంగి కోతకొచ్చిన వరి పంట దెబ్బతిన్నదని అన్నారు. బొన్న, వేరుశెనగ పంటలతో పాటు, కూరగా యలు, మామిడి తదితర పండ్ల తోటలకు నష్టం కలిగిందని తమ్మినేని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే నష్టపోయిన రైతులకు, సామాన్య ప్రజలకు నష్టపరిహారం చెల్లించి అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశరు. ఇంకా రెండు రోజులపాటు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో మార్కెట్లలో తగు రక్షణ చర్యలు కల్పించాలని కోరారు. అకాల వర్షాలకు చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిం చడంతోపాటు దెబ్బతిన్న ఇండ్లకు మరమ్మత్తుల కోసం రూ. 10వేలు చెల్లించాలని అలాగే మార్కెట్‌లో ధాన్యం కొట్టుకుపోయి నష్టపోయిన వారికి తగు పరిహారం చెల్లించాలన్నారు. తడిచిన ధాన్యాన్ని ఎటువంటి కొర్రీలు లేకుండా కొనుగోళ్ల చేపట్టాలని తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

### ఉపఎన్నిక నామినేషన్లకు నేడు ఆఖరు గడువు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజ కవర్గ అభ్యర్థిని బిజెపి అధిష్ఠానం ప్రకటించింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. గత ఎన్నికల్లోనూ ఆయన పట్టభద్రుల స్థానం నుంచి పోటీ చేసి ఓటమి చవి చూశారు. ఈ స్థానం నుంచి ఎమ్మెల్సీగా కొనసాగుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగాం ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అందువల్ల ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇప్పటికే కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు ఈ స్థానానికి ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించాయి. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. గత కొన్ని రోజులుగా కమలం పార్టీ అభ్యర్థి ఎవ్వ రనే దానిపై తీవ్రంగా చర్చ జరిగింది. నామినేషన్ల దాఖలుకు గురువారం చివరి తేదీ అయినందున ఎట్టకేలకు బిజెపి అధిష్ఠానం ఉత్కంఠకు తెరదిం పింది. గురువారం(మే 9న) నల్లగొండలో ప్రేమేం దర్‌రెడ్డి నామినేషన్ వేయనున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నామినేషన్ల పర్వంలో మంగళవారం మరో ఏడుగురు అభ్యర్థులు కొత్తగా నామినేషన్ వేశారు. వీరితో కలిపి ఇప్పటి వరకు నామినేషన్ వేసిన అభ్యర్థుల సంఖ్య 29కు చేరింది. బిఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి తరఫున ప్రతిపాదకులు నామినేషన్ దాఖలు చేయగా, మం గళవారం మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి ఆయన మరోసెట్ నామినేషన్‌ను వేశారు. ప్రజావీణ పార్టీ నుంచి జాజుల భాస్కర్, స్వతంత్ర అభ్యర్థులుగా పిడిశెట్టి రాజు, పూజారి సత్యనారా యణ, భీమా గుగులోతు,పెంపాల శ్రీనివాస్, కంటె సాయన్న,అల్వాల కవకరాజులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సిహెచ్ మహేందర్‌కు నామ పత్రాలు అందజేశారు. బుధవారం కూడా పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. 10న నామినేషన్లను పరిశీలించ నున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు 13వ తేదీ తుది గడువు విధించారు. ఎమ్మెల్సీ ఎన్ని కలకు ఈనెల 27న పోలింగ్ నిర్వహించను న్నారు. ఈ నియోజకవర్గంలో 4,61,806 మంది పట్టభద్రులు తమ ఓటు వేయనున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇఎపిసెట్ అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు

> 11న ప్రాథమిక కీ విడుదల..13 వరకు అభ్యంతరాల స్వీకరణ
>
> రెండో రోజు 91.67 శాతం హాజరు
>
> నేటి నుంచి ఇంజనీరింగ్ పరీక్షలు
>
> కన్వీనర్ డీన్ కుమార్

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించిన పరీక్షల్లో భాగంగా అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్ష రెండు రోజులపాటు ప్రశాం తంగా ముగిశాయి. తెలంగాణతోపాటు ఏపీలో కూడా ఈఏపీ సెట్-2024 పరీక్షలు ప్రశాం తంగా ముగిశాయి. బుధవారం కూడా అగ్రిక ల్చర్, ఫార్మసీ పరీక్ష కొనసాగింది. నేటి(గురు వారం) నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్షలు జరగనున్నాయి. బుధవారంతో ముగిసిన అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకి సంబంధించిన ప్రాథమిక కీతోపాటు విద్యార్థుల రెస్పాన్స్ షీట్స్‌ని ఈ నెల 11 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్టు ఎప్ సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల నుంచి ప్రాథమిక కీపై అభ్యంతరాలను ఈ నెల 13న ఉదయం 11 గంటల వరకు స్వీకరించనున్నట్టు ప్రకటించారు. బుధవారం జరిగిన పరీక్షలకి 91.67 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈఏపీ సెట్-2024కి ఇంజనీరింగ్‌కి సంబంధించి 2,55,158 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 99,890 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,55,393 దరఖాస్తులు వచ్చాయి. అగ్రికల్చర్, ఫార్మసీని 135 కేంద్రాల్లో నిర్వహిం చారు. తెలంగాణలోపాటు ఏపీలోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏపీలో కర్నూల్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అగ్రికల్చర్, ఫార్మసీకి తెలంగాణ నుంచి 87,911 మంది దరఖాస్తు చేసుకోగా.. ఏపీ నుంచి 12,349 మంది దరఖాస్తు చేసుకున్నారు. మంగళవారం ప్రారంభమైన అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్ష బుధవారం కూడా కొనసాగింది. తెలంగాణ నుంచి 30,288 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 28,073 మంది హాజరయ్యారు. ఏపీలో 3139 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2568 మంది హాజరయ్యారు. మొత్తంగా 33,427 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 30,641 మంది హాజరయ్యారు. మొత్తంగా పరీక్షకి దరఖాస్తు చేసుకున్న వారిలో 91.67 శాతం మంది హాజరయ్యారు.

# కేజ్రీవాల్‌కు సౌకర్యాలు కోరుతూ వ్యతిరేక ప్రచారం ఆపాలని న్యాయవాది పిటిషన్

### తీవ్రంగా స్పందించిన ఢిల్లీ హైకోర్టు

### పిటిషన్ డిస్మిస్, న్యాయవాదికి రూ.లక్ష జరిమానా

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు తగిన వసతులు కల్పించాలని, దీంతో పాటు ఆయనపై ఎవరూ అనుచిత వ్యాఖ్యలు చేయకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని ఢిల్లీకి చెందిన శ్రీకాంత్ అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటి షన్‌ను డిస్మిస్ చేయడంతోపాటు ఈ పిటిషన్‌ను దాఖలు చేసిన న్యాయవాదికి హైకోర్టు లక్ష రూపాయల జరిమానా విధించింది. ఢిల్లీ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్, జస్టిస్ మన్‌మీత్ ప్రీతం సింగ్ అరోరాలతో కూడిన డివిజన్ బెంచ్ న్యాయవాది శ్రీకాంత్ పిటిషన్‌ను బుధవారం విచారించి దీనిని డిస్మిస్ చేయడంతో పాటు సదరు న్యాయవాదిపై ఆగ్రహం వ్యక్తం చేసి జరిమానా విధించింది. ఈ సందర్భంగా డివిజన్ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. కేజ్రీవాల్‌పై ఎవరూ ఎలాంటి వ్యాఖ్య లు చేయకుండా మేమెలా అడ్డుకోగలం ఈ విషయంలో మేము ఎమ్మర్జెన్సీ విధించాలా ? మార్షల్ చట్టాన్ని అమలు చేయాలా? రా కీయ ప్రత్యర్థులు చేసుకునే వ్యాఖ్యలను ప్రసారం చేయకుండా మేము మీడియాపై సెన్సార్‌షిప్ ఎలా విధించగలం ? అని ప్రశ్నించింది.

# ఆర్టీసీ కండక్లర్లు, మెకానిక్‌లకు అరియర్స్, బాండు డబ్బులు చెల్లించాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆర్టీసీ కార్మిక నేత రాజిరెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, మే8, ప్రభాతవార్త :** ఆర్టీసీ కండక్లర్లు, మెకానిక్‌లకు ఏరియర్స్,బాండు డబ్బులు చెల్లించాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభా కర్‌కు టీఎస్‌ఆర్టీసీ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నేత కె.రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం మంత్రి పొన్నం జన్మదినం సందర్భంగా హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల ట్యాంక్‌బండ్‌పై ఆర్టీసీ కార్మికులకు 2013 వేతన సవరణకు సంబంధించిన ఏరి యర్స్ బాండ్ల డబ్బులు చెల్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం సమక్షంలోనే ప్రకటించారనీ, కానీ, ఏప్రిల్ 1వ తేదీ నాడు కేవలం డ్రైవర్లకు మాత్రమే చెల్లించారని పేర్కొ న్నారు. ఇప్పటి వరకు కండక్టర్లు, మెకానిక్‌లకు, ఇతర సిబ్బందికి చెల్లించలేదనీ, మిగతా వారికి కూడా వెంటనే చెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పం దించిన మంత్రి పొన్నం ఏరియర్లు, బాండు డబ్బులను త్వరలోనే మిగతా సిబ్బంది అం దరికీ చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు ఈ సందర్భంగా రాజిరెడ్డి వెల్లడించారు.

# నీటిపారుదలశాఖలో పదవీ విరమణ చేసిన వారి స్థానాల్లో ఇతరులకు అదనపు బాధ్యతలు

**హైదరాబాద్,మే8,ప్రభాతవార్త:** నీటిపారుదలశాఖలో ఏప్రిల్ 30న పదవి విరమణ పొందిన వివిధ స్థాయి ఇంజనీర్ల స్థానాల్లో అదే శాఖలోని ఇతర అధికారులకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ బుధవారం నీటిపారుదలశాఖ ప్రభుత్వ కార్యదర్శి రాహుల్ బొజ్జ ఉత్తర్వులు జారీచేశారు. జగిత్యాల ఇరిగేషన్ ఎస్ ఇ జి. అశోక్‌కుమార్ ఇటీవల వరంగల్‌లో రిటైర్డు అయిన సిఇ ఎం.విష్ణు ప్రసాద్ స్థానంలో నియమించారు. సంగారెడ్డి ఎస్‌ఇ ఏ. మురళీధర్ మంచిర్యాలలో జి శ్రీనివా సరెడ్డి సిఇ రిటైర్డు వల్ల ఖాళీ అయిన స్థానంకు పూర్తి అదనపు బాధ్యతలతో పదవిలో ఉంచడానికి ఉత్తర్వులు జారీచేశారు. హైదరాబాద్ సిఇ, సిడివో ఆఫీసులో ఇఇగా పనిచేస్తున్న కె.దయాకర్‌రెడ్డి సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజనీరు కార్యా లయంలో ఎస్‌ఇగా పోస్టింగ్ ఇచ్చారు. హుస్సేన్ సాగర్ సరస్సు డివిజన్ ఇఇ పి.శంకర్‌రావు హెచ్‌ఎల్‌డబ్ల్యు బిఎం సర్కిల్ ఎస్‌ఇగా పోస్టింగ్ ఇచ్చారు.ఆదిలాబాద్ సర్కిల్ ఇరిగేషన్ ఆఫీసులో ఇఇగా పనిచేసే కె.రవీందర్‌రావు నిర్మల్ సర్కిల్ సిఇ ఇరిగేషన్ శాఖ ఎస్ ఇగా పోస్టింగ్ ఇచ్చారు. చింతపల్లి ఇఇ ఎం యాదన్‌కుమార్ నల్లగొండ డిప్యూటీ సూపరిటెండెంట్ గా పోస్టింగ్ ఇచ్చారు. నిజామాబాద్ ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పనిచేస్తున్న ఎఆర్ అశోక్‌కుమార్ నిజామాబాద్‌లోనే డిప్యూటీ సూపరి టెండెంట్‌గా పోస్టింగ్ ఇచ్చారు. బోదన్ కార్యాయలంలో ఇఇగా పనిచేసే సయ్యద్ అహ్మద్ జానీ డిప్యూటీ ఎస్‌ఇ నిజామాబాద్ సర్కిల్‌కు పూర్తిఅదనపుబాధ్యతలతో నియమించాంను. నాగర్‌కర్నూల్‌లో ఇఇగా పనిచేసే జె.శ్రీనివా స రెడ్డికి ఆచంపేట డివిజన్2లో కూడా ఇఇగా అద నపు బాధ్యతలు ఇచ్చారు.

# రాహుల్ అధికారంలోకి వస్తే బంగారం ధరలో తగ్గుదల

### పేదలకోసం శ్రీరాముడి పాలన, ధనికుల కోసం బిజెపి పాలన

### మోడీ గ్లామర్ తగ్గింది, ఇండియా కూటమి ప్రాధాన్యత పెరిగింది

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**హైదరాబాద్, మే8,ప్రభాతవార్త:** రాహుల్ అధికారం లోకి వస్తేనే బంగారం ధర తగ్గుతుందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పుజయప్రకాశ్‌రెడి అలియాస్ జగ్గారెడ్డి జోస్యం చెప్పారు. గాంధీ భవ న్‌లో ఇష్టాఘోష్టిలో ఆయన మాట్లాడుతూ సోని యాగాంధీ మన్మోహన్‌సింగ్‌ల హయాంలో తులం బంగారం 28వేలు ఉండగా మోడీ ప్రధాని అయ్యాక రూ.76వేలకు పెరిగిందని గుర్తుచేసు కున్నారు. శ్రీరాముడు పేదల కోసం పరిపాలన చేస్తే బిజెపి ధనవంతులు కోటీశ్వరులైన పెద్దల కోసం పాలన చేస్తున్నదని ఆయన ఆరోపించారు. హిందుముస్లింల మధ్యఘర్షణ పెట్టడం రాజకీ యం అని మోడీ అనుకుంటున్నారు కానీ మోడీ గ్లామర్ తగ్గింది ఇండియా కూటమికి అనుకూల వాతావరణం దేశంలో మొదలైంది అని ఆయన అన్నారు. రాహుల్ త్యాగం ముందు అమిత్‌షా, మోడీ రాజకీయం జీరో అని తేలింది. పివి కుటుంబంతో మోడీ రాజ్‌భవన్‌లో భోజనం చేసే గుర్తింపు ఇచ్చింది సోనియాగాంధీయే అని ఆయన అన్నారు. రాహుల్ మోడీ మధ్యనే జాతీయ రాజకీయ పోరాటం ప్రజల ఆర్థికపరిస్థితి మెరుగు పర్చడం మీదనే ఇండియా కూటమి దృష్టి అని ఆయన అన్నారు. మోడీ పాలన వల్ల ఇందిరమ్మ ఇచ్చిని రోటి కపుడా మకాన్ నినాదం మళ్ళీ తెరపైకి వచ్చింది అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ప్రజల మనిషి మోడీ గ్లామర్ లీడర్ పేదలు గ్లామర్ లీడర్‌ను నమ్మరు అని ఆయన అన్నారు. శ్రీరాముడి పూజా సామాగ్రిపై కూడా జిఎస్‌టి వేసిన పాలకుడు మోడీ అని ఆయన అన్నారు.

# అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** అప్పుల బాధతో తెలంగాణలో ఇద్దరు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా శంకం పట్నం మండలం అంబల్పూర్ గ్రామానికి చెందిన గొల్లేనా సమ్మయ్య (53) రెండు ఎకరా లు పొలంలో పంటలు సాగు చేశాడు. వ్యవ సాయం కోసం అప్పులు చేసి పెట్టుబడి పెట్టాడు. మరో వైపు పంటల దిగుబడి తగ్గడం తో నష్టాలు వచ్చిన నేపథ్యంలో చేసిన అప్పులు పెరిగిపోతున్నాయి. వీటిని తీర్చే మార్గంలోకి మనస్తాపానికి గురై పురుగుల మందు తాగాడు, వెంటనే అది గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ హాస్పటల్‌కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడు. అలాగే ఇదే జిల్లా వీణ వంక మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన పోచాలు (45) తనకున్న వ్యవసాయ భూమిలో మొక్కజొన్న, వరి పంటలను సాగు చేశాడు. వర్షాభావ పరిస్థితులతో పంటలకు సాగు నీరు అందకపోవడంతో అవి పూర్తిగా ఎండిపోయాయి. దీంతో సాగుకు పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేకపోగా, చేసిన అప్పులు తీరే మార్గం కనిపించక గడ్డి మందు తాగి ఆత్మహ్య యాత్రం చేశాడు. దీంతో కరీం నగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు.

# వర్షాలతో 1000 మెగావాట్లు తగ్గిన కరెంటు వినియోగం

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురు స్తున్న అకాల వర్షాలతో కరెంటు వినియోగంలో తగ్గుదల చోటు చేసుకుంది. రాష్ట్రంలో వాతా వరణం మారడంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1000మెగావాట్ల కరెంటు వాడకం గణనీయంగా తగ్గింది. విద్యుత్ శాఖ అధికారిక గణాంకాల ప్రకారం ఈ నెల 4వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 232.718 మిలియన్ యూనిట్ల (11067 మెగావాట్లు) విద్యుత్ డిమాండ్ ఉండగా, 5వ తేదీ నాటికి అది 220.927 (10331 మెగావాట్లు)కు తగ్గుదల రికార్డయింది. అదే 6వ తేదీ వచ్చే సరికి 223.95 మిలియన్ యూనిట్లు (11096 మెగావాట్లు)కు 700 మెగావాట్ల మేర ఒకింత పెరుగుదల చోటు చేసుకున్నా, 7వ తేదీ నాటికి అది 191.343 మిలియన్ యూనిట్లు (10258 మెగావాట్లు)కు పడిపోయింది.

# ట్రావెన్కోర్ బోర్డు చర్యలపై అయ్యప్ప భక్తుల నిరసనలు




సమావేశంలో చర్చిస్తున్న అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యులు

**హైదరాబాద్ (మూసాపేట్), మే 8, ప్రభాతవార్త:** శబరిమలలోని స్పాట్ బుకింగ్ సదుపాయాన్ని నిలిపివేసేందుకు ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా రోజుకు 80వేల మందిని పరిమితం చేసిన ట్రావెన్కోర్ దేవ్‌స్వామ్ బోర్డు (టీడీబీ) చర్యలపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి. బుధవారం అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల రావు దేవస్థానం బోర్డు చర్య తుగ్లక్ పరిష్కారమని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం పోలీసుల ఆధ్వర్యంలో శబరి మల వర్చువల్ క్యూ వ్యవస్థ ప్రారంభమైంది. పెద్దగా సమస్యలు లేకుండా ముం దుకు పోయిన వర్చువల్ క్యూ రెండు సంవత్సరాల క్రితం పోలీసుల నుండి ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు ఆధ్వర్యంలోకి తీసుకుంది. అప్పటి నుండి సమస్యలు ప్రారంభమయ్యాయి. అందువల్ల గత శబరిమల సీజన్‌లో తీర్థయాత్ర దర్శనం కోసం 12 గంటల నుండి 18 గంటల వరకు భక్తులు క్యూ లైన్‌లోనే వేచి ఉండడం జరిగింది. గత సంవత్సర కాలం పాటు భక్తులు వచ్చిన సీజన్‌లో కూడా ఇంతకంటే ఎక్కువ సమయం దర్శనం కోసం వేచి ఉండాల్సిన అవసరంలేదు. స్పాట్ బుక్కింగ్ నిలిపివేయబడటానికి అదనంగా ఆన్‌లైన్ బుకింగ్ మండల కాలం ప్రారంభమయ్యే ముందు మూడు నెలల్లోపు ప్రారంభం కాబోతుంది. తిరుమల తిరుపతి నమూనా అమలు గురించి దేవాదాయ శాఖ బోర్డు చెబుతోంది. తిరుపతిలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు బోర్డులు అందజేస్తున్నాయి. ఇక్కడ నీరు కూడా ఇవ్వడానికి వ్యవస్థలేదు. నిర్ణయం పునపరిశోధించకపోతే సేవ శబరిమల క్యాంపెయిన్ పునఃప్రారంభించ బడుతుందని రద్దీని నియంత్రించడానికి శాస్త్రీయ అధ్యయనం అవసరమని ఏబిఏపీ నేషనల్ ప్రెసిడెంట్ అయ్యప్పదాస్ చెప్పారు.

# మానవత్వాన్ని సజీవంగా ఉంచండి: గవర్నర్ సిపి రాధాకృష్ణన్

### రాజ్‌భవన్‌లో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్క రించుకొని బుధవారం రాజ్‌భవన్‌లో ప్రత్యేక కార్య క్రమం నిర్వహించారు. జార్కండ్,పుదుచ్చేరి, తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ సమయా భావం వలన తమ సందేశాన్ని వీడియో రూపం లో పంపించారు. ఈ సంద్భంగా రెడ్‌క్రాస్ ప్రతి నిధులకు,వాలంటీర్లకు ప్రపంచ రెడ్‌క్రాస్ దినో త్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవా కార్య క్రమాలను అభినందించారు. సంక్షోభ సమ యాలలో రెడ్ క్రాస్ వాలంటీర్లు చేపడుతున్న సేవ సహాయ కార్యక్రమాలు వెలకట్టలేనివని, వారిని అభినందించారు. ఈ సందర్భంగా గవర్నరు మాట్లాడుతూ ఈ సంవత్సరం రెడ్ క్రాస్ డే థీమ్ మానవత్వాన్ని సజీవంగా ఉంచడం' అని ప్రకటించారు. థీమ్ కమ్యూనిటీలు, దేశాలకు సేవ చేయడం ద్వారా సమాజంలోని నిజమైన మానవ త్వాన్ని ప్రతిబింబించే భావనను ప్రోత్సహిస్తుం దన్నారు. అందరూ గొప్ప సంక ల్పంతో, సమిష్టి తత్వంతో మొక్కవోని దీక్షతో, సమన్వయంగా చైతన్య పరిచే కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేపట్టినప్పుడే సంక్షోభ సమ యాలలో మనం సమర్థవంతంగా ఎదుర్కోగల మని గవర్నర్ అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో చేరి మన సమాజానికి తమ సేవలను అందించాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ చైర్‌పర్సన్ అజయ్ మిశ్రా మాట్లాడుతూ రెడ్ క్రాస్ ప్రతినిధులకు, వాలంటీర్లకు ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రెడ్ క్రాస్ రాష్ట్ర ప్రతినిదులు, జిల్లాల ప్రతినిదులు, రాజ్‌భవన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణలో ఈదురు గాలుల బీభత్సం

అకాల వర్షానికి తోడు

పలుచోట్ల వడగండ్లు

కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

వరదలో కొట్టుకుపోయిన వడ్లు

నేలరాలిన మామిడి

దెబ్బతిన్న జొన్న పంటలు

కన్నీరు పెడుతున్న రైతులు







**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త:** అకాల వర్షం నిండా ముంచింది. ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో మంగళవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఈదరుగాలులతో బీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. దీంతో పలుచోట్ల చెట్లు కూలగా, విద్యుత్ స్తంబాలు విరిగిపడ్డాయి. దీంతో ఎక్కడికక్కడ వరదనీరు నిలిచిపోయాయి.రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. మరో పక్క ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో పలుచోట్ల చెట్లు, చెట్ల కొమ్మల సైతం విరిగిపడ్డాయి. దీంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో విద్యుత్ వైర్లు తెగిపడి పలుచోట్ల కరెంట్ అంతరాయం కూడా ఏర్పడింది. కొన్ని గ్రామాలు అందకారంలో మగ్గాయి. కొన్నిచోట్ల ఇంటి పైకప్పులు కొట్టుకుపోయాయి. కాగా, నిన్నటి వరకు ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించగా, మరో వైపు రైతులకు తీరని ఆవేదన మిగిల్చింది.

**రైతులకు తీవ్ర నష్టం:** అన్నదాతకు దెబ్బమీద దెబ్బ తగులుతున్నది. మొన్నటి దాకా సాగునీరు అందక..పంటలను కాపాడుకోలేక ఆగమైతే.. ఇప్పుడు అకాల వర్షం అన్నదాతను నిండా ముంచింది. కల్లాలో ఆరోబోసుకున్న ధాన్యం, మిర్చి, మక్కలు తడిసిముద్దయింది. రెక్కలు ముక్క చేసుకొని పండించిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొస్తే సకాలంలో కొనకపోవడం, సరైన వసతులు కల్పించకపోవడంతో ఎక్కడికక్కడ తడిసిపోయింది. అనేక చోట్ల వరదలో ధాన్యం కొటుకపోయింది. కండ్ల ముందే ధాన్యం తడిసిపోతుంటే రైతన్న కన్నీరు పెట్టారు. కోతకు సిద్ధంగా ఉన్న వర్లు నేలవాలి వడ్లు రాలిపోయాయి. జొన్న పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా జొన్న పంట కోతదశకు రావడంతో రాళ్ల వర్షానికి నల్లబడింది. ప్రభుత్వ ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**మామిడి రైతుల ఆందోళన:** ఈదురు గాలులు వీస్తుడడంతో మామిడి తోటలు సాగు చేస్తున్న రైతులు తలలు పట్టుకుంటున్నారు. మంగళవారం సాయంత్రం బలంగా గాలులు రావడంతో మామిడి తోటలో కాయలు రాలిపోయాయి. మామిడి తోటల యజమానుల కౌలి చెల్లించి, తోట పోషణకు రూ.వేలు ఖర్చు చేశామని, తీరా చేతికి పంట వచ్చే సమయానికి అకాలంగా వచ్చిన గాలివానకు మామిడి కాయలు రాలిపోయి తీరని నష్టం జరిగిందని రైతులు వాపోతున్నారు. కాగా, మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉన్నాయని వాతావరణశాఖ వారు తెలుపడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది.




బుధవారం ప్రవాసి సమ్మేళన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న రాజస్థాన్ సిఎం భజన్ లాల్ శర్మ

# తెలంగాణలోనూ ఉత్తరాది ఫలితాలు

## రాజస్థాన్ సిఎం భజన్ లాల్ శర్మ

**హైదరాబాద్, మే8,ప్రభాతవార్త :** ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోనూ బిజెపి ప్రభంజనం కొనసాగుతుందని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని గగన్‌పహాడ్ సెలబ్రిటి కన్వెన్షన్ హాల్‌లో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవాసి సమ్మేళన్ పేరిట నిర్వహించిన చాయ్‌పే చర్చ కార్యక్రమంలో రాజస్థాన్ సిఎం పాల్గొని శేరిలింగంపల్లి, మహేశ్వరం,రాజేంద్రనగర్ పరిధిలో నివసించే ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు,వ్యాపారులు, ఉద్యోగులతో ఆయన చర్చించారు.అనంతరం సిఎం భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.చేవెళ్ల నుండి బిజెపి నుండి పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మోడీ తీసుకున్నటువంటి విప్లవాత్మ కమైన ఆర్థిక విధానాలతో దేశంఅభివృద్ధి పథంలో దూసుకుపోతుం దన్నారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధిలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉంద˜న్నారు. తన గెలుపు కోసం తరలివచ్చిన రాజస్థాన్ సిఎం భజన్‌లాల్ శర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజస్థాన్‌కు చెందిన మాజీ రాజ్యసభ సభ్యుడు,చీఫ్ విప్ నారాయణ్‌లాల్ పంచారియా,అహుర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఛగన్ సింగ్ రాజ్పుతోహి,చేవెళ్ల పార్లమెంట్ బిజెపి ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# రెడ్‌కార్నర్ నోటీసు ఇవ్వొద్దు

అమెరికా నుంచి అఫిడవిట్ దాఖలు చేసిన

ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకరరావు

ఫోన్ ట్యాపింగ్ కేసుపై నాంపల్లి కోర్టులో వాదనలు

**హైదరాబాద్, మే 8,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడుగా వున్న ఎస్ఐబి మాజీ బాస్ విశ్రాంత ఐజి ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ నోటీసు జారీపై నాంపల్లి కోర్టులో బుధవారం జరిగిన వాదనల సందర్భంగా అమెరికాలో వున్న ప్రభాకర్ రావు అనూహ్యంగా తన న్యాయవాది ద్వారా అఫిడవిట్‌లో వాదనలను పంపారు. ఎస్ఐబిలో వెలుగుచూసిన ఫోన్ ట్యాపింగ్‌కు తనకు ఎలాంటి సంబంధం లేదని, ఈ కేసులో తాను అమాయకుడినని ఆయన తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అప్పట్లో అనేక మంది కెసిఆర్ బాధితులు వున్నట్లుగానే తాను కూడా బాధి తుడినని ఆయన కోర్టుకు తెలిపారు. తాను నల్లగొండ జిల్లా ఎస్పిగా పనిచేసిన సమయంలో అకారణంగా తనను బదిలీ చేయడంతో పాటు చాలా కాలం పోస్టింగ్ కూడా ఇవ్వలేదని ప్రభాకర్ రావు తెలిపారు. ఇలా ఎందుకు జరిగిందనే దానికి కారణాలు తెలియవని, తనతో పాటు అప్పట్లో చాలా మందికి ఇలాగే జరిగిం దని ఆయన తెలిపారు. ఎస్ఐబి, నిఘా విభాగం పరిధిలో పనిచేస్తుందని, తనపై అధికారిగా నిఘా విభాగం అధిపతి వుంటారని ప్రభాకర్ రావు తన అఫిడవిట్‌లో వెల్లడించారు. నిఘా విభాగం పోలీసు శాఖలో కీలకమైనదని, దీనిని డిజిపి నేరుగా దీనిని పర్యవేక్షిస్తారని, వీరందరిపై సిఎం నిరంతరం పర్యవేక్షణ వుంటుందని ఆయన తెలిపారు. డిజిపితో పాటు నిఘా విభాగం అధిపతి వుండగా తాను స్వతంత్రంగా ఎలా తప్పుడు పనులకు పాల్పడగలనని ప్రభాకర్ రావు ప్రశ్నించారు. ఎస్ఐబిలో తనకు లభించిన పోస్టింగ్ సాధారణ బదిలీలలో భాగం గానే వచ్చిందని, ఇందులో ప్రత్యేకత ఏమీలేదని ఆయన తెలిపారు. తనకు ఎస్పి నుంచి డిఐజి, డిఐజి నుంచి ఐజిగా పదోన్నతి సైతం ఆలస్యంగా వచ్చిందని ఆయన తన అఫిడవిట్‌లో తెలిపారు. నక్సలైట్ల వ్యతిరేక కార్యకలాపాలలో తనకు అనుభవం వుండడంతో అనేక నక్సల్స్ ఆపరేషన్లకు తాను నాయకత్వం వహించానని, ఈ క్ర మంలోనే తాను వారి హిట్ లిస్టులో వున్నానని ప్రభాకర్ రావు తెలిపారు. ఇక నాటి సిఎం కెసిఆర్, తాను ఒకే సామాజిక వర్గానికి చెందిన వారైనందున తమ మధ్య సన్నిహిత సంబంధం వుందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది ఎంతమాత్రం సరైంది కాదని ప్రభాకర్ రావు తెలిపారు. ప్రస్తుతం తాను అమెరికాలో క్యాన్సర్ వ్యాధికి చికిత్స పొందు తున్నానని, ఇందుకోసమే అమెరికాకు వచ్చినట్లు ఆయన తెలిపారు. చికిత్స పూర్తికాగానే తిరిగి భారత్‌కు వస్తానని ఆయన తెలిపారు. తాము అమెరికాకు పారిపోయినట్లు వస్తున్న వార్తలు కూడా సత్యదూరమని ఆయన తన అఫిడవిట్‌లో తెలిపారు. ఈ కేసులో తన వాదనలను పూర్తిగా వినాలని, అప్పటి వరకు తనకు ఎలాంటి రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయవద్దని ఆయన కోర్టును అభ్యర్థించారు. అయితే ప్రభాకర్ రావు అఫిడవిట్‌లో వెల్లడించిన అంశాలను ఫో న్ ట్యాపింగ్ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు తీవ్రంగా వ్యతిరేకించారని తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సందర్భంగా వెలుగు చూసిన వివరాల ఆధారగా ప్రభాకర్ రావు ప్రధాన నిందితుడుగా తేలిన తరువాత దీనిపై కోర్టుకు మెమో దాఖలు చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. ఇదే విషయాన్ని ఈ కేసులో అరె స్టయిన న లుగురు నిందితులు వెల్లడించిన విషయాన్ని పోలీసులు ఉదహరించారు.

కాగా ప్రభాకర్ రావు తన న్యాయవాది ద్వారా పంపిన అఫిడవిట్‌ను పరిశీలించిన కోర్టు దీనిపై విచారణను వాయిదా వేసింది. ప్రభాకర్ రావు అఫిడవిట్‌పై పోలీసులు ఒకటి రెండు రోజుల్లో కౌంటర్ దాఖలు చేసే వీలుంది.

# ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు: కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై రేపు సుప్రీం తీర్పు

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చే అంశంపై శుక్రవారం నాడు తీర్పు వెలువరిస్తామని సుప్రీం కోర్టు బుధవారం నాడు కీలక ప్రకటన విడుదల చేసింది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆప్ తరపున దేశ వ్యాప్తంగా ప్రచారం చేసేందుకు వీలుగా తనకు కొన్ని రోజుల పాటు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కేజ్రీవాల్ సుప్రీం కోర్టును కోరడం తెలిసిందే. ఈ పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం సానుకూలంగా స్పందించగా లిక్కర్ స్కాంను విచారిస్తున్న ఈడీ తీవ్రంగా అభ్యంతరం తెలపడం విదితమే. అయితే ఈడీ అభ్యంతరాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్టు కేజ్రీవాల్ ప్రజల చేత ఎన్నుకోబడిన ముఖ్యమంత్రి అని వ్యాఖ్యానించింది. తరచూ నేరాలు చేసే వ్యక్తి కాదని, లోక్‌సభ ఎన్నికలు ఐదేళ్లకు ఓసారి మాత్రమే వస్తాయని, పార్టీ అధినేతగా కేజ్రీవాల్ ప్రచా రం చేయాల్సిన అవసరం వుందని సుప్రీం కోర్టు పేర్కొంది. ఇదే అంశంపై మంగళవారం అటు ఈడీ తరపు న్యాయవాదులు అటు కేజ్రీవాల్ తరపు న్యాయవాదుల మధ్య వాడి వేడిగా వాదనలు జరిగాయి. ఇరువర్గాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ఒకవేళ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇస్తే ఆయన సిఎం హోదాలో వుండరాదని, ఎలాంటి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనరాదని సూచించింది. ఇం దుకు కేజ్రీవాల్ తరపు న్యాయవాది కూడా అంగీకరించారు. అనంతరం కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీం కోర్టు ఇదే విషయమై బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ దీనిపై శుక్రవారం తీర్పును వెలువరిస్తామని పేర్కొంది.

# ఎస్సీ వర్గీకరణ కోసం ఎంఆర్‌పిఎస్ పోరాటాలు

## తూంకుంటలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆత్మీయ సమ్మేళనం

**శామీర్‌పేట, మే 8, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ కోసం ఏళ్ల తరబడిగా ఎంఆర్‌పిఎస్ పోరాటం చేస్తుందని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ మాదిగలను గుర్తించటం మాదిగలకు న్యాయం చేస్తామని అండగ ఉంటామని, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వటం జరిగిందని ఆయన అన్నారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంటలోని మొగుళ్ల రామకృష్ణరెడ్డి పంక్షన్ హాల్‌లో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియో జకవర్గ మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ మాదిగలకు బిజెపితోనే న్యాయం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ గతంలోనూ కేంద్రంలో,రాష్ట్రంలో ఎస్సీ మాదిగలను చేరదీయలేదని, ఎస్సీ వర్గీకరణకు ప్రాధాన్యత ఇవ్వలేదని ఆయన విమర్శించారు. మల్కాజ్‌గిరిలో బిజెపిని ఈటల రాజేందర్‌ను గెలిపించటానికి ఎంఆర్‌పిఎస్ మాదిగలు ఐక్యతగా ఉండి మెజార్టీతో గెలిపించటానికి కృషి చేయాలని కోరారు. ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, బృందం ఆట-పాటలతో అందరిని ఆకర్షింపజేశారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌చార్జి రాంచందర్‌మాదిగ, జిల్లా నాయకులు బి.శంకర్, మండలాల నాయకులు కృష్ణ, చంద్రశేఖర్, ప్రణయ్, ఎం.కుమార్, మేడి పెద్ద స్వామి, చిన్న స్వామి, వివిధ నియోజకవర్గాలకు చెందిన ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



బుధవారం తూంకుంటలో జరిగిన మాదిగల ఆత్మీయ సమ్మేళనం లో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ

# ఐటి ఉద్యోగి ఆత్మహత్య

**హైదరాబాద్, మే8,ప్రభాతవార్త :** ఓ ఐటి ఉద్యోగి ఇంట్లో ఫ్యాన్‌కు ఊరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలిసుల వివరాల ప్రకారం రాజేంద్రనగర్‌లోని పర మరెడ్డి హిల్స్‌లో నివాసం ఉండే ఐటి ఉద్యోగి ఇమ్రోస్ పటేల్ (28) అత్తాపూర్‌కు చెందిన ఐటి ఉద్యోగి అనుష్క ఇద్దరు ప్రేమించుకుంటున్నారు.అయితే గత కొన్ని రోజులుగా ప్రేమించిన అమ్మాయి వేరే అబ్బాయితో మాట్లాడుతూ తనను పట్టించుకోవడం లేదని మనస్థాపానికి గురైన ఇమ్రోస్ పటేల్ ఇంట్లో ఫ్యాన్‌కు ఊరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# 11 నుంచి 13 వరకు వైన్ షాపులు బంద్

## ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు

**హైదరాబాద్, మే8, ప్రభాతవార్త :** తెలంగాణలో ఈనెల 11 నుంచి 13 వరకు వైన్ షాపులు మూతపడనున్నాయి. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా రెండు రోజుల పాటు 11న శనివారం సాయంత్రం 6గంటల నుంచి 13న సోమవారం సాయంత్రం 6 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మద్యం దుకాణాలను మూసి వేయాలని బుధవారం ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వైన్‌షాపులతో పాటు కల్లు కాంపౌండ్‌లు కూడా పూర్తిగా మూసివేయాలని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.అలాగే, ఎన్నికల ఫలితాలు వెలువడే రోజైన జూన్4న సైతం వైన్ షాపులు మూతపడనున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వైన్‌షాపులు తెరిచినా అక్రమంగా మద్యం విక్రయాలు చేపట్టినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# భారీగా నగదు, బంగారం స్వాధీనం

## విస్తృతంగా పోలీసుల తనిఖీలు

**హైదరాబాద్, మే8, ప్రభాతవార్త:** ఎన్నికల నియమావళిలో భాగంగా నగర పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. బుధవారం నగరంలోని పలు ప్రాంతాలలో వాహనాల ద్వారా తరలించే డబ్బు, బంగారం వెండిని స్వాధీనం చేసుకున్నారు. సరైన ఆధారాలు లేకపోవడంతో వాటిని పోలీసులు సీజ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే, సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో ఒక కారులో రూ.3.6 కోట్లు విలువ చేసే బంగారం, వెండి, నగదును పట్టుకున్నారు. అదే విధంగా బాచుపల్లిలో రెండు ద్విచక్రవాహనాలపై తరలిస్తున్న రూ.22లక్షల నగదును పోలీసులు గుర్తించారు.మరోపక్క మేడ్చల్ ప్రాంతంలో ఏటీయంకు నగదు తరలిస్తున్న వాహనంలో రికార్డులో లేని రూ.24.91 లక్షలను గుర్తించారు. తాముఏటియంకు ఈ నగదుని చేరవేస్తున్నామని సిబ్బంది చెప్పినా సరైన క్యూఆర్ కోడ్‌లు, డబ్బుకు సంబంధించి మరే విధమైన ఆధారాలూ లేని కారణంగా ఆ డబ్బును సీజ్ చేశారు. అలాగే కూకట్‌పల్లి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వద్ద ఒక కారులో రూ.2.63 లక్షలు తరలిస్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విధంగా పలు ప్రాంతాలలో పట్టుబడిన డబ్బుకు, బంగారం, వెండి వస్తువులకు వాహనదారులు సరైన రికార్డులులేక అధికారికంగా సీజ్ చేశారు.

# కొనుగోలు కేంద్రాల అద్దె రైతులపై నెట్టొద్దు

## స్పష్టం చేసిన తెలంగాణ సర్కార్

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** స్వంత స్థలంలో కాకుండా అద్దెకు నడుపుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన రెంట్‌ను రైతుల వద్ద నుండి వసూలు చేయవద్దని తెలంగాణ సర్కార్ స్పష్టం చేసింది. అద్దె కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వాటి రెంట్‌ను ధాన్యం అమ్ముకునేందుకు తెచ్చిన రైతుల వద్ద నుండి బలవంతంగా వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీన్ని ఉపేక్షించబోమని హెచ్చరించింది. ఈ భారాన్ని రైతుల మీదకు నెట్టకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, ఇందిరా క్రాంతి పథకం (ఐకేపీ) కేంద్రాలే భరిస్తాయని తెలిపింది. అదేవిధంగా రాష్ట్రంలో ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలు, వడగండ్ల వానలతో వరి ధాన్యానికి, ఇతర పంటలకు నష్టం జరిగిందని, ఇటువంటి తడిసిన పంటను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చింది. చివరి గింజ వరకూ కనీస మద్దతు ధరకు కొంటామని, తడిచిపోయిందనే ఆందోళన రైతులకు అవసరం లేదని భరోసా ప్రకటించింది.

# గౌరవెల్లి ప్రాజెక్టు వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయండి

## గోదావరి నది యాజమాన్య బోర్డు ఆదేశాలు

**హైదరాబాద్, మే8,ప్రభాతవార్త:** జాతీయ హరిత ట్రిబ్యునల్ సూచనల మేరకు గోదావరి నది యాజమాన్య బోర్డు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని నీటిపారుదల చీఫ్ ఇంజనీర్‌ను గౌరవెల్లి రిజర్వాయర్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయానలని ఆదేశించింది. గౌరవెల్లి ప్రాజెక్టు అధికారులతో బుధవారం సమావేశమై మొత్తం ఏడు సిసికెమెరాలు ప్రాజెక్టు పరిసరాలు అన్నికోణాల్లో స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించింది. అదే విధంగా గోదావరి యాజమాన్య బోర్డు కార్యాలయంలో వాటి తాలుకు దృశ్యాలను వీక్షించేలా ఏర్పాటు కూడా చేయాలని కోరింది. గోదావరి యాజమాన్య బోర్డు అనేక పర్యాయాలు గౌరవెల్లి ప్రాజెక్టు సందర్శించగా అక్కడ గతంలో ఏర్పాటు చేసి కెమెరాలు పనిచేయడంలేదని పలుమార్లు ఫిర్యాదు చేశామని ఈ సందర్భంగా ఎల్ఎండి కార్యాలయంలో తెలిపింది.సిమ్ కార్డులు కాలహరణం కావడంతో సిసి కెమెరాలు పనిచేయడం అనేక నెలలుగా ఆగినాయని జిఆర్ఎంబి అధికారులు ఫిర్యాదు చేశారు. జిఎస్ఎం నెట్‌వర్క్ కూడా కాలహరణం చెందినదని తెలిపారు. జూన్ 4న హరిత ట్రిబ్యునల్‌లో కేసు ఉందని సిసి కెమెరాలు ఏర్పాటు చేయకపోతే ఇదీ తీవ్రపరిణామాలకు దారితీస్తుందని గోదావరి నదియాజమాన్య బోర్డు హెచ్చరికలు జారీ చేసింది.

# ముగిసిన జెఇఇ అడ్వాన్స్‌డ్ దరఖాస్తుల స్వీకరణ

2,54,284 మంది అర్హత

తెలంగాణ నుంచి 24,121 మంది.. ఏపీ నుంచి 21,844 మంది అర్హత

మే 26న పరీక్ష, జూన్ 9న ఫలితాలు

పరీక్షను నిర్వహించనున్న ఐఐటీ మద్రాస్

**హైదరాబాద్, మే8, ప్రభాతవార్త:** దేశంలో ఉన్న ఐఐటీల్లోని ఇంజనీరింగ్ సీట్లలో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) అడ్వాన్స్‌డ్-2024 దరఖాస్తు గడువు మంగళవారంతో ముగిసింది. దేశంలోని అన్ని ఐఐటీల్లో కలిపి సుమారు 17000 బీటెక్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. జేఈఈ అడ్వాన్స్‌డ్-2024కి ఏప్రిల్ 27 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించగా.. మంగళవారం(మే 7) అర్ధరాత్రి 11.59 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించారు. మే 26న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌కి ఏప్రిల్ 25న ప్రకటించిన మెయిన్ ఫలితాల అనంతరం కటాఫ్ మార్కులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రకటించింది. జనరల్ కేటగిరి విద్యార్థులకు 93.23 పర్సంటైల్, ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 81.32 పర్సంటైల్, ఓబీసీ కేటగిరిలో 79.67 పర్సంటైల్, ఎస్సీ కేటగిరిలో 60.09 పర్సంటైల్, ఎస్టీ కేటగిరిలో 46.69 పర్సంటైల్, దివ్యాంగులకు 0.0001గా నిర్ణయించారు. జేఈఈ మెయిన్-2024లో రెండు సెషన్‌లలో పైన తెలిపిన కటాఫ్ మార్కులను సాధించిన వారిలో 2,50,284 మందికి అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత సాధించారు. ఈ సారి జేఈఈ అడ్వాన్స్‌డ్‌ని ఐఐటీ మద్రాసు నిర్వహించనున్న విషయం తెలిసిందే. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను మే 26న నిర్వహిస్తామని.. పరీక్ష నిర్వహణ తేదిలో ఎలాంటి మార్పు లేదని ఐఐటీ మద్రాస్ ఇప్పటికే స్పష్టం చేసింది. మే 26న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1(బీటెక్) పరీక్షను, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2(బీఆర్క్, ప్లానింగ్) పరీక్షను నిర్వహించనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను జూన్ 9న ప్రకటించనున్నట్టు ఇప్పటికే ఐఐటీ మద్రాస్ ప్రకటించింది.

**తెలంగాణ నుంచి 24,121 మంది అర్హత**

తెలంగాణ నుంచి 24,121 మంది అర్హత సాధించగా.. మొత్తం అర్హత సాధించిన వారిలో 9.6 శాతం మంది ఉన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్-2024కి 21,844 మంది అర్హత సాధించారు. మొత్తం అర్హత సాధించిన వారిలో 8.7 శాతంగా ఉన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 45,965 మంది ఉండగా అర్హత సాధించిన వారిలో తెలుగు రాష్ట్రాల నుంచి 18.3 శాతం మంది ఉన్నారు.

# కొండెక్కిన గుడ్డు



**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** తెలంగాణలో కోడి గుడ్ల ధరలు భారీగా పెరిగాయి. సరఫరా కొరతతో గత వేసవి కాలంతో పోలిస్తే ప్రస్తుతం వీటి రేట్లు భారీగా పెరుగుదల చోటు చేసుకుంది. గత ఐదు రోజులుగా ఒక్క గుడ్డు ధర రోజు రోజుకూ పెరుగుతూ వస్తోంది. 100గుడ్ల ధర గత ఏడాది ఇదే నెల 4వ తేదీన 420 రూపాయలు ఉండగా, ఈ ఏడాది అదే సమయానికి 445 రూపాయలకు పెరిగింది. ఉష్ణోగ్రతలు పెరగడంతో ఇటీవల కాలంలో కోళ్లు చనిపోయాయని, అందువల్ల గుడ్ల ఉత్పత్తి తగ్గి ధర పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. ఇక గత నెలకు, ఈ నెలకు గుడ్డు ధర 70 పైసలు పెరిగింది. ఏప్రిల్ 5న ఒక గుడ్డు 4.35రూపాయి ఉండగా, ఈ నెల అదే తేదీ నాటికి 5.25రూపాయలకు చేరింది.బయట మార్కెట్లో రిటైల్‌షాపుల్లో ఒక గుడ్డును 6నుండి 8రూపాయల వరకూ అమ్ముతున్నారు.

# హైదరాబాద్ చేరుకున్న అమిత్‌షా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా గురువారం రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ మేరకు ఆయన బుధవారం రాత్రే హైదరాబాద్‌కు చేరుకున్నారు. గురువారం ఉదయం భువనగిరిలో జరిగే బిజెపి ఎన్నికల ప్రచార సభకు హాజరవుతారు. ఈ సభలో అమిత్‌షాతో పాటు భువనగిరి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌తో పాటు బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు,ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, ఇతర నేతలు పాల్గొంటారు. తర్వాత అమిత్‌షా తిరిగి ఢిల్లీకి వెడతారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ గురువారం వరంగల్‌తో పాటు జహీరాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలోని బాన్సువాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

# డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల డిమాండ్లు పరిష్కరించాలి

## రెండో పేరివిజన్ కమిషన్‌కు విజ్ఞప్తి

**హైదరాబాద్, మే8, ప్రభాతవార్త:** తెలంగాణ రెవెన్యూ శాఖ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్) డిప్యూటీ కలెక్టర్ల సంఘం డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ కలెక్టర్లు తెలంగాణ రాష్ట్ర వేతన సవరణ సంఘం చైర్మన్‌తో సమావేశమైంది. ఈ సందర్భంగా వేతన సవరణ ఆవశ్యకత, హేతుబద్ధతపై సమగ్రంగా మౌఖిక సమర్పణలను తెలియజేసింది. పాలనా చట్రంలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు పోషించే కీలక పాత్రను నొక్కి చెబుతూ డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ల పే స్కేలు పెంపు అంశాలను వివరించింది. డిప్యూటీ కలెక్టర్లకు ఉన్న విస్తృతమైన బాధ్యతలకు అనుగుణంగా సమానమైన వేతన స్కేల్స్, ప్రభుత్వ సహాయ కార్యదర్శులతో సమానంగా సవరించిన వేతన స్కేల్ కల్పించాలని విజ్ఞప్తి చేసింది. అలాగే, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పే స్కేల్ డిప్యూటీ సెక్రటరీలతో సమానంగా ఉండాలనీ, ఈ పదవికి సంబంధించిన సీనియారిటీ బాధ్యతల దృష్ట్యా ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీలతో కూడిన పే స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేసింది. డిప్యూటీ కలెక్టర్లు ఎదుర్కొంటున్న కేరీర్ పురోగతి పరిమితుల దృష్ట్యా ఇతర విభాగాల్లోని వారితో సమానమైన ప్రమోషన్ అవకాశాలను అందించడానికి గాను జాయింట్ సెక్రటరీ టు గవర్నమెంట్ స్కేల్‌తో నానన కేడర్ కలెక్టర్ పోస్టులను సృష్టించాలని ప్రతినిధి బృందం కోరింది. కాగా, తమ డిమాండ్లను క్షుణ్ణంగా పరిశీలిస్తామని 2వ వేతన సవరణ సంఘం చైర్మన్ హామీ ఇచ్చినట్లు తెలంగాణ రెవెన్యూ శాఖ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (ఎగ్జిక్యూ టివ్ బ్రాంచ్) డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ ప్రతినిధి ఎ.భాస్కర్‌రావు తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి అనుక్షణం పాటుపడే రెవెన్యూ శాఖ అధికారుల పనితనాన్ని గుర్తించి పే స్కేల్ ఇస్తారన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా ఆయన వ్యక్తం చేశారు.

# తెలంగాణలో బిజెపికి మద్దతు ప్రకటించిన టిడిపి

## టిడిపి నేతలతో రామచంద్రారెడ్డి చర్చలు సఫలం

## 10న హైదరాబాద్‌లో జరిగే మోడీ సభకు టిడిపి నేతలు హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** తెలంగాణలో బిజెపి పార్టీ దూకుడు పెంచింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 8 ఈసెంబ్లీ సీట్లను గెలిచి మంచి ఊపు మీదున్న బిజెపి సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ నుంచి ఎక్కువ ఎంపీ సీట్లను గెలవాలనే ప్లాన్‌తో ముందుకు పోతుంది. ఇక లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే 400 సీట్లు గెలవాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలో దిగింది. అటు బిజెపి సొంతంగా 370 ఎంపీ సీట్లు గెలవాలనే టార్గెట్ పెట్టుకుంది. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా పలు ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకుంది. ఏపీలో జనసేన, తెలుగుదేశంతో కలిసి కూటమిగా బరిలో దిగుతోంది. ఇక తెలంగాణలో ఒంటరిగానే బిజెపి పోటీకి దిగింది. తాజాగా ఈ లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ తెలుగుదేశం బిజెపికి బేషరతు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే బిజెపి నేత,మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలంగాణ టిడిపి నేతలతో చర్చలు జరిపారు. చర్చల అనంతరం తెలుగుదేశంపార్టీ తెలంగాణలో బిజెపికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించిందని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్‌కుమార్‌గౌడ్ తెలిపారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలంగాణలో బిజెపికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఈనెల 10న హైదరాబాద్‌లో ఎల్బీ స్టేడియంలో జరిగే మోడీ సభకు టిడిపి నేతలు హాజరు కానున్నారు.

# కాంగ్రెస్‌పార్టీ చేసిన రిజర్వేషన్ ప్రచారం విఫలం

## అబద్ధాల ప్రచారంలో కల్వకుంట్ల కుటుంబానికి, రేవంత్‌కు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్,మే 8 ప్రభాతవార్త:** అబద్దాల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, కల్వకుంట్ల కుటుంబాలకు ఆస్కార్ అవార్డు ఇవ్వవచ్చునని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రచారానికి ఊరూరా అద్భుతమైన స్పందన వస్తుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బిజెపికే మాఓటని చెబుతున్నారన్నారు. రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఖండిస్తున్నారు. రిజర్వేషన్ లబ్దిదారులే బిజెపిపై విశ్వాసంతో మద్దతు పలుకుతున్నారు. కాంగ్రెస్ రిజర్వేషన్ ప్రచారం ఫెయిల్ అయిందన్నారు. ఇందుకు తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రిది బాధ్యతారాహిత్యమైన విమర్శ అన్నారు. వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన మోడి, రిజర్వేషన్లను తొలగించరనే విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ పదేండ్లు అవకాశం ఇచ్చారని, అంతకు ముందు పదేండ్లు కాంగ్రెస్‌కు పీఠాన్ని ఇచ్చారన్నారు. ఈ సారి మెజారిటీ ఓట్లు, సీట్లు బిజెపికే వేయాలని నిశ్చయించుకున్నారు. ఇది చూసి కాంగ్రెస్ పార్టీలో కలవరం పెరిగిందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాల్లో ఈ అసహనం కనబడుతుందన్నారు. ఇద్దరు, ముగ్గురు జర్నలిస్టులను జైల్లో వేస్తే బుద్ధి వస్తుందన్న రేవంత్‌రెడ్డి ప్రకటనలు, ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని డబ్బులు పంచినా తెలంగాణలో బిజెపి రెండెంకల మార్కు దాటం ఖాయం అన్నారు. రాహుల్‌గాంధీకి అత్యంత సన్నిహితుడు శామ్ పిట్రోడా జాత్యాంహకార వ్యాఖ్యలు చేశారని, భిన్నత్వంలో ఏకత్వానికి భారతదేశం ప్రతీక అన్నారు. మే 10న హైదరాబాద్ ప్రధాని మోడి వస్తున్నారని, ఎల్‌బి స్టేడియంలో బహిరంగ సభల్లో పాల్గొంటారని, అదేవిధంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మరో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వస్తున్నారన్నారు.

# 65యేళ్లలో 7.8% తగ్గిన భారత్ హిందూ జనాభా

## పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో పెరిగిన ముస్లిం జనాభా



**న్యూఢిల్లీ, మే 8:** భారత్‌లో అత్యధికంగా ఉన్న హిందూ జనాభా రానురాను తగ్గిపోతోంది. 1950 నుంచి 2015 వరకూ పరిశీలన చేస్తే 7.8శాతం హిందూ జనాభా తగ్గినట్లు ప్రధాని ఆర్థిక సలహా మండలి ప్రకటించింది. అలాగే పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో మైనార్టీషేర్‌పెరిగింది. ఇక భారత జనాభాలో మైనార్టీగ్రూపుల జనాభా మాత్రం భారీగా పెరుగుతూ వచ్చింది. ఇదే కాలంలో బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో ప్రత్యేకించి ముస్లిం జనాభా పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా 123 దేశాల్లో ప్రధాన మతాలకు చెందిన జనాభా తగ్గుతున్నట్లు అధ్యయనివేదికలో వెల్లడి అయింది. హిందూ జనాభా తగ్గుతుంటే ముస్లిం, క్రిస్టియన్, బౌద్ధ, సిక్కుల జనాభా పెరుగుతోంది. అలాగే జైనులు, పార్సీల జనాభాకొంతమేర తగ్గుతున్నట్లు తేలింది. 1950 నుంచి 2015 మధ్యకాలంలో ముస్లిం జనాభా 43.15శాతంపెరిగింది. క్రైస్తవ జనాభా 5.38శాతం, సిక్కులు 6.58శాతం, బౌద్ధ మతస్తులు స్వల్పంగా పెరుగుదల ఉన్నట్లు పిఎం సలహా మండలి ప్రకటించింది. 1950 నాటికి హిందూ జనాభా 84శాతం ఉంటే 2015 నాటికి 78శాతానికి తగ్గింది. అదే దామాషాలో ముస్లింలు 9.84శాతంనుంచి 14.098శాతానికి పెరిగారు. 65 ఏళ్లలో జనాభా పరంగా విభిన్న మతాల్లో ఎన్నో మార్పులు సంభవించినట్లు పిఎం ఆర్థిక సలహా మండలి అంచనావేసింది. భారత్‌తోపాటునేపాల్‌లోనిమెజార్టీ హిందూ మతం జనాభా కూడా 3.6శాతం తగ్గింది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ మతాల జనాభాలో వస్తున్న మార్పులపై రూపొందించిననివేదికను ఈనెలలో విడుదలచేసారు. మొత్తం 167 దేశాల్లో జనాభా పెరుగుదల అంశంపైనే కేంద్రీకరించి నివేదిక రూపొందించారు. భారత్‌లో హిందూ జనాభాతగ్గుతుంటే పొరుగుననే ఉనన బంగ్లాదేశ్‌లోమాత్రం ముస్లింలు 18.5శాతం, పాకిస్థాన్‌లో 3.75 శాతం, ఆఫ్ఘనిస్తాన్‌లో 0.29శాతం చొప్పున పెరిగారు. పాక్‌లో ఎక్కువగా హనాఫి ముస్లిం తెగవాసులజనాభాయే పెరిగింది. అలాగే 1971లో దేశం ఏర్పడిన తర్వాత బంగ్లాదేశ్‌లో జనాభా 10శాతం పెరిగింది. తూర్పువైపున పొరుగుదేశంగా ఉన్న మైన్మార్‌లో గడచిన 65 ఏళ్లలో 10శాతం బౌద్ధ జనాభా క్షీణించింది. అలాగే మరో పొరుగుదేశం నేపాల్‌లోకూడా మెజార్టీ హిందూ జనాభా 3.6శాతం క్షీణించిందని ప్రధాని ఆర్థిక సలహా మండలి వెల్లడించింది. ఇక మాల్దీవులపరంగాచూస్తే షఫీ సున్నీ తెగ ముస్లింలు 1.47శాతం తగ్గింది. ఇక భూటాన్, శ్రీలంకల పరంగాచూస్తే వరుసగా 17.6శాతం, 5.25శాతం బౌద్ధజనాభా పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగాచూస్తే మొత్తం 123 దేశాల్లోమెజార్టీ మతానికిచెందిన జనాభా గణనీయంగా తగ్గింది. 99శాతం లైబీరియాలో తగ్గితే 80శాతం నమీబియాలో పెరిగింది.

# ఆగస్టు 15 నాటికి వైరా రిజర్వాయర్‌లోకి గోదావరినీళ్లు

## పంటల బీమాకు ప్రీమియం మేమే చెల్లిస్తాం: కిసాన్ సమ్మేళనంలో మంత్రి తుమ్మల

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి రాష్ట్రంలోనే భారీ మెజారిటీ తేవాలని కాంగ్రెస్ శ్రేణులకు రైతు నాయకులకు కార్యకర్తలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిసాన్ సమ్మేళనం కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా కాంగ్రెస్ అక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి ఐదు లక్షల మెజారిటీ తెస్తామని ఖమ్మం జిల్లా దానికంటే ఎక్కువ మెజారిటీ సాధించి సత్తా చాటాలని ఆయన అన్నారు.

**ఆగస్టు 14నే రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తాం-**

ఆగస్టు 14వతేదిన రెండు లక్షల రుణమాఫీ రైతులకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఇవ్వబోతున్నాం అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ నిధుల కొరత ఉన్నప్పటికి ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇస్తున్నామని అవ్వ తాతలకు పెన్షన్లు ఇస్తున్నామని మొత్తం 66లక్షల మంది రైతులకు రైతుబంధు కూడా చెల్లించామని ఆయన పేర్కొన్నారు. రైతుబంధు ప్రస్తుతానికి పాత స్కీమే నడుస్తుందని కొత్తగా పూర్తిస్థాయి బడ్జెట్ ఏర్పాటు అయిన తర్వాత రైతుభరోసా 15000 స్కీము అమల్లోకి వస్తుందని తుమ్మల చెప్పారు. ఆ స్కీంలో ఎన్ని ఎకరాలు ఉన్న రైతుకు ఇవ్వాలనే అంశంపై రైతుల సలహాలు తీసుకుంటామని అందరి సలహాలను పరిగణలోకి తీసుకొని ఆ స్కీమును నూరు శాతం అమలు చేస్తామని ఆయన అన్నారు. పంటల భీమా పాలసీలో సమూల మార్పులు చేసి రైతులకు ధీమాగా మారే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయశాఖ మంత్రి రైతులకు తెలిపారు. ఇదిలా ఉంటే రైతులు రుణాలు తీసుకున్నప్పుడు బ్యాంకులు ఆ సొమ్ములో నుంచి పంటల బీమా ప్రీమియం కింద డబ్బులు కట్ చేసేవారని ఇకపై అలా జరగడానికి వీలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుం దన్నారు. వచ్చే ఆగస్టు 15 నాటికి గోదావరి జలాలు సీతారామ లింక్ కెనాల్ ద్వారా వైరా నదిలోకి నీరువిడుదల చేస్తామని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇందుకోసం అవసరమయ్యే 100కోట్ల రూపాయలను మంజూరీ చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. 7500కోట్ల రూపాయల ఖర్చు చేసిన ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికి కూడా ఇప్పటి వరకు నీరు ఇవ్వలేదని తుమ్మల ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసరి దానియేలు,మాజీ రైతు నాయకుడు నల్ల మల వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, జిల్లా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య, గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఓడిపోయిన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

# 13,14వ తేదీల్లో ప్రత్యేక రైలు సర్వీసుల ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** దక్షిణ మధ్య రైల్వే కీలక ప్రకటన చేసింది. తెలుగు రాష్ట్రాల్లో లోక్‌సభ,అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఈనెల 13,14వ తేదీల్లో రెండు రోజులు ప్రత్యేక రైళ్ల నడుపుతున్నట్లు ప్రకటించింది. 13,14 తేదీల్లో... సికింద్రాబాద్-కాకినాడ, కాకినాడ-సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడపున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటించింది. ఈ మేరకు బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది.లోక్‌సభ ఎన్నికల్లో 4వ విడతలో భాగంగా ఏపీ, తెలంగాణలో పోలింగ్ జరగనుంది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కూడా తెలంగాణతో పాటు 13న పోలింగ్ జరుగనుంది.ఏపీకి చెందిన చాలా మంది ఓటర్లు హైదరాబాద్‌తో పాటు తెలంగాణ లోని పలు చోట్ల ఉన్నారు. దీంతో వారి ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ఈ నిర్ణయం తీసుకుంది.

# ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ తుది ఫలితాలు

## టాప్ 10 ర్యాంకర్లు రిత్విక్ పాండే, కాలే ప్రతీక్ష తదితరులు

## మరోసారి సత్తా చాటిన తెలుగుతేజాలు పోతుపురెడ్డి, అజయ్, భార్గవ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ పరీక్ష ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యుపిఎస్సీ) బుధవారం విడుదల చేసింది. గతేడాది నవంబర్ 26 నుంచి డిసెంబర్ 3 వరకు మెయిన్ పరీక్ష నిర్వహించగా, ఏప్రిల్ 22 నుంచి మే1 వరకు ఇంటర్వ్యూలు నిర్వహించి తుది ఫలితాలను యుపిఎస్సీ విడుదల చేసింది. అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా ర్యాంకర్ల జాబితాను విడుదల చేసింది. ఈ మేరకు 147 మంది అభ్యర్థులు పరీక్షలో ఉత్తీర్ణులైనట్లుగా కమిషన్ అధికారిక ప్రకటనలో తెలిపింది. అందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన పోతుపురెడ్డి భార్గవ్‌కు 22వ ర్యాంకు, మన్నెం అజయ్‌కుమార్‌కు 44వ ర్యాంకు,భార్గవ్‌కుమార్ 124వ ర్యాంక్ సాధించారు. జనరల్ కేటగిరీలో 43 మందిని ఎంపిక చేయగా, ఈడబ్ల్యుఎస్ 20,ఓబీసీ 51,ఎస్సీ 22, ఎస్టీ 11 మంది చొప్పున ఎంపికయ్యారు. పరీక్ష రాసిన అభ్యర్థులు యుపిఎస్సీ వెబ్‌సైట్‌క వెళ్లి చెక్ చేసుకోవాలని అధికారులు తెలిపారు. కాగా, టాప్ టెన్ ర్యాంకర్లు సాధించిన అభ్యర్థులు వీరే... రిత్విక్ పాండే, కాలే ప్రతీక్ష నానా సాహెబ్, స్వస్తిక్ యదువంశీ, పండిట్ షిరిన్ సంజయ్,విద్యాన్షు శేఖర్ ఝా, రోహన్ తివారి, కావ్య వైఎస్, జి. ఆదర్శ్, పంకజ్ చౌదరి, శశాంక్ భరద్వాజ్ తదితరులు టాప్ టెన్‌లో ఉన్నారు.

# ప్రైవేటు జూనియర్ కాలేజీలకు గుర్తింపు ఇవ్వకుండానే.. ఇంటర్ అడ్మిషన్ల షెడ్యూల్ జారీ

## జూన్ 30 వరకు మొదటి విడత అడ్మిషన్లు

## జూన్ 1 నుంచి క్లాసులు ప్రారంభం

## షెడ్యూల్ విడుదల చేసిన ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా

## బుధవారం రాత్రి వరకు ఒక్క ప్రైవేటు కాలేజీకి అనుమతిచ్చిన ఇంటర్ బోర్డు

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు 2024-25 విద్యాసంవత్సరానికి గుర్తింపు ఇవ్వకుండానే.. ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు షెడ్యూల్‌ను జారీ చేసింది. బుధవారం రాత్రి వరకు ఇంటర్ బోర్డు రాష్ట్రంలోని మేడ్చల్ జిల్లాలోని ఒకే ఒక్క కాలేజీకి 2024-25 విద్యా సంవత్సరంలో గుర్తింపు ఇచ్చినట్టు బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. ఇంటర్ బోర్డు ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు ఇవ్వాల్సిన అనుబంధ గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయకుండానే రాష్ట్రంలో ఇంటర్ అడ్మిషన్లకు షెడ్యూల్‌ను జారీచేసింది. నేటి(గురువారం) నుంచి ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లను తీసుకోవడానికి షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా బుధవారం జారీ చేశారు. జూన్ 30 వరకు మొదటి విడతఅడ్మిషన్ల ప్రక్రియను కొనసాగించడానికి అనుమతి ఇచ్చారు.జూన్ 1 నుంచే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాసులను ప్రారంభించనున్నట్టు షెడ్యూల్‌లో పేర్కొన్నారు.

**సమాచారం ఇవ్వని ఇంటర్ బోర్డు అధికారులు..**

రాష్ట్రంలోని ఎన్ని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్ బోర్డు అనుబంధ గుర్తింపుకి దరఖాస్తు చేసుకున్నాయో కూడా అధికారులు చెప్పడం లేదు. వాటిలో ఎన్ని కాలేజీలకు గుర్తింపు ఇచ్చారని వార్త ప్రతినిధి ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులను సంప్రదించగా సమాధానం ఇవ్వలేదు.

# అద్దంకి దయాకర్‌పై కేసు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** కాంగ్రెస్ సీనియర్ నేత అద్దంకి దయాకర్‌పై నిర్మల్‌లో కేసు నమోదైంది. ఆదిలాబాద్ సభలో శ్రీరాముడు, హిందువులపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ వివాదస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆయనపై బిజెపి నేతలు పోలీసులు ఫిర్యాదు చేశారు. నిర్మల్ పోలీస్ స్టేషన్‌లో ఐపిసి సెక్షన్ 504,505/2 కింద అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 5న జిల్లాలో నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభలో అద్దంకి దయాకర్ హిందూ దేవతలు రాములు,సీతపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు.తెలంగాణలో బిజెపి,ఇతర హిందువులు రాముని వారసులు అని చెప్పుకుంటున్నారని, మీరు ఏ విధంగా రాముడి వారసులు అవుతారని ప్రశ్నించారు. రాముడు మీకు చిన్నాయన,సీత మీకు చిన్నమ్మ అని అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో హిందూ సంఘాలు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈవ్యాఖ్యలపై బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండసాగర్ పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఉప్పల్‌స్టేడియంలో ఓపెనర్లతోనే మ్యాచ్ గెలిచిన ఆరెంజ్ ఆర్మీ

## 9.4 ఓవర్లలోనే ఎల్‌ఎస్జీపై విజయం సాధించిన సన్‌రైజర్స్




**ఉప్పల్(హైదరాబాద్), మే 8:** ఐపిఎల్ 2024 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌జట్టు ఏడో విజయాన్ని నమోదుచేసింది. ఉప్పల్ స్టేడియంలో లక్నో సూపర్‌జెయింట్స్‌ను పదివికెట్ల తేడాతో చిత్తుచిత్తుగా ఓడించింది. లక్నో నష్టపడుతూ చేసిన 165 పరుగులను కేవలం 9.4 ఓవర్లలోనే వికెట్ కూడా నష్టపోకుండా ఛేదించింది. ఓపెనర్లు అభిషేక్‌శర్మ 75, ట్రావిస్‌హెడ్ 89 అజేయ అర్థశతకాలతో చెలరేగిపోయారు. ఈ విజయంతో సన్‌రైజర్స్ ప్లేఆఫ్స్‌కు మరింతచేరువగా వచ్చింది. కీలకమైన మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ అద్భుతాలుచేసింది. కీలకమైన ప్లేఆఫ్స్ ముందు హైదరాబాద్‌జట్టు బ్యాటర్లు భీకర ఫామ్‌లోకి వచ్చారు. కొన్ని మ్యాచ్‌ల్లో ఆశించినంతమేర రాణించలేకపోయిన ఓపెనర్లు సొంతగడ్డపై లక్నో జట్టుతోజరిగిన మ్యాచ్‌లో బౌలర్లకు చుక్కలు చూపించారు. లక్నో నిర్దేశించిన 166 పరుగుల లక్ష్యాన్ని సన్‌రైజర్స్ 9.4 ఓవర్లలోనే వికెట్‌కోల్పోకుండా ఛేదించింది. రన్‌రేట్ మెరుగుపరుచుకుని ప్లే ఆఫ్స్ దిశగా మరో అడుగు ముందుకేసింది. ట్రావిస్ హెడ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. 166 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ ఓపెనర్లు తొలి బంతి నుంచి ఎదురుదాడికి దిగారు. హోమ్‌గ్రౌండ్‌లో వచ్చినబంతినివచ్చినట్లే స్టాండ్స్‌లోకి పంపించేసారు. లక్నో బ్యాటర్లు పరుగులుచేసేందుకు తీవ్రంగా కష్టపడిన ఇదే పిచ్‌పై అవలీలగా ఫోర్లు,సిక్సర్లు కొట్టారు. ఈ సీజన్‌లో విశేషంగా రాణిస్తున్న ట్రావిస్ హెడ్, అభిషేక్‌శర్మ జోడీ అదేజోరుతో మ్యాచ్ గెలిపించారు. పవర్‌ప్లేముగిసే సరికే 107/0తో విజయం ఖరారు చేసారు. ఈ మ్యాచ్‌లో పవర్‌ప్లే ముగిసేసమ యానికి లక్నో 27/2 మాత్రమే చేయగలిగింది. ఆ తర్వాతకూడా అదేజోరు కొనసాగించిన అభిషేక్‌శర్మ ట్రావిస్ హెడ్‌లు అర్థసెంచరీలు పూర్తిచేసుకున్నారు. హెడ్ 16 బంతుల్లో 50 పరుగుల మార్కును చేరుకోగా అభిషేక్ 19 బంతుల్లో ఈఫీట్‌సాధించాడు. ఇన్నింగ్స్ ఆద్యంతం ఇదేజోరు కొనసాగించిన ఈజోడీ పది ఓవర్లుకూడా పూర్తికాకముందే మ్యాచ్‌ను ముగిం చింది. 9.4ఓవర్లలోనే సన్‌రైజర్స్ జట్టు విజయం సాధించింది. ట్రావిస్‌హెడ్ 30 బంతుల్లో 89 పరుగులు, అభిషేక్‌శర్మ 28 బంతుల్లో 75 పరుగులు చేసి అజేయంగా నిలిచారు. అంతకుముందు టాస్‌గెలిచి బ్యాటింగ్‌చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 165/4 పరుగులకు పరిమితం అయింది. కెప్టెన్ కెఎల్‌రాహుల్ 33 బంతుల్లో 29 పరుగులుచేసేందుకు తీవ్రంగా శ్రమించాడు. ఒకదశలో 66 రుగులకే నాలుగు వికెట్లు నష్టపోయిన లక్నో చివరిలో పూరన్ 26 బంతుల్లో 48 పరుగులుచేసారు. అయుష్‌బదౌనీ 30 బంతుల్లో 55 పరుగులుచేయడంతో మంచిస్కోరుకే పరిమితం అయింది. సన్‌రైజర్స్ బౌలర్లలో భువనేశ్వర్‌కుమార్‌మరోసారి ట్యాలెంట్ చూపించాడు.మూడు ఓవర్లు వుఏసి 12 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీస్తే కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఒక వికెట్‌తీసాడు. ఈ విసయంతో సన్‌రైజర్స్ పాయింట్లపట్టికలోమూడోస్థానానికి చేరింది. ఈసీజన్‌లో 12 మ్యాచ్‌ల్లో ఏడు విజయాలు సాధించినసన్‌రైజర్స్ మిగిలిన రెండింటిలో ఒక్కటి గెలిచినా ప్లే ఆఫ్స్ చేరుతుంది. ఇక వరుసగా రెండు మ్యాచ్‌ల్లోచిత్తుగా ఓడిన లక్నోర నెట్‌రన్‌రేట్ కోల్పోయి ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టంచేసుకుంది.

# సీనియర్ ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్‌ను కొట్టేసిన 'క్యాట్'



**విజయవాడ,మే8, ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ ఐపీఎస్ అధికారి బీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్‌ను కేంద్ర పరిపాలన ట్రెబ్యునల్( క్యాట్) కొట్టివేసింది. ఆయనను రెండోసారి సస్పెండ్ చేయడం చట్టవిర్దుమని ఈ సందర్భంగా క్యాట్ వ్యాఖ్యానించింది.ఒకే కారణంతో ప్రభుత్వం తనను రెండు సార్లు సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ క్యాట్‌ను ఏబీవీ రావు ఆశ్రయించారు.ఈ అంశంపై క్యాట్ సుదీర్ఘ విచారణను జరిపింది.చివరికి ఇటీవల విచారణ ముగించి క్యాట్ నేడు తీర్పును ప్రకటించింది.ఆయన సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.ఆయనకు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని సస్పెన్షన్ కాలానికి జీతభత్యాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.రక్షణ సామాగ్రి కొనుగోలు వ్యవహారంలో జరిగిన అక్రమాల వ్యవహారాల్లో రావు పాత్ర ఉందని అనుమానిస్తూ ఏపీ ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసింది. దీనిపై రావు క్యాట్‌ను ఆశ్రయించారు.క్యాట్ రావును ప్రభుత్వం సస్పెండ్ చేయడాన్ని సమర్ధించింది. దాంతో ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.ఆ న్యాయస్తానం సస్పెన్షన్ కొట్టివేసింది. హైకోర్టు తీర్పును ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. సర్వీసులో ఉన్న అధికారిని రెండేళ్ళ కంటే ఎక్కువ కాలం సస్పెన్షన్‌లో ఉంచొద్దని ఆదేశిస్తూ ఏబీ వెంకటేశ్వరరావుపై సస్పెన్షన్ రద్దు చేసింది. ఏబీ వెంకటేశ్వరరావుకు పోస్టింగ్‌ను న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది.,ఈ పరిణామాల నడుమ కొద్ది రోజులకే గతంలో ఏ కారణంతో సస్పెండ్ చేసారో,తిరిగి అదే కారణంతో మరోసారి ప్రభుత్వం రావును సస్పెండ్ దీంతో క్యాట్‌ను రావు ఆశ్రయిచడంతో విచారణ అనంతరం ఆయన సస్పెన్షన్‌ను కొట్టివేసింది.

# కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలన్నీ గారడీలే

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 8 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలు అభివృద్ధి చెందలేదని, రాష్ట్రంలో మార్పు రావాలి... మార్పు కావాలంటూ ప్రచారం చేస్తూ అమలు కానీ హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మార్పు వచ్చిందా... మార్పు అంటే ఇదేనా అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 12 సీట్లు గెలిస్తే 6 నెలల్లో రాష్ట్ర రాజకీయాలను కేసీఆర్ శాసిస్తారని, గుంపు మేస్త్రీ ఇంటికి వెళ్తారని ఆయన జోస్యం చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో భాగంగా కల్వకుర్తి, అచ్చంపేటలో మాజీ ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, గువ్వల బాలరాజుల అధ్యక్షతన నిర్వహించిన రోడ్ షో కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అయితే తన సోదరి కవిత జైల్లో ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. మనుషుల మనసుల్లో విషం నింపి ప్రధాని మోడీ రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో బంఫరాఫర్‌లు ఆర్ఎస్పీకి ఇచ్చిన అవేవి పట్టించుకోకుండా మన కోసం బీఆర్ఎస్‌లోకి వచ్చారని కేటీఆర్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# అనాథ పిల్లలకు క్రికెట్ మ్యాచ్ తిలకించే అవకాశం కల్పించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో 30 మంది అనాథ పిల్లలకు క్రికెట్ మ్యాచ్ తిలకించే అవకాశం దక్కింది. బిఎన్‌రెడ్డి నగర్-సేఫ్ చారిటబుల్ ఫౌండేషన్,ఎల్బీనగర్-అనాథ విద్యార్థి గృహాలకు చెందిన 30 మంది అనాథ పిల్లలకు ఉప్పల్ స్టేడియంలో బుధవారం సాయంత్రం క్రికెట్ మ్యాచ్ చూసే అవకాశం సిఎం రేవంత్‌రెడ్డి కల్పించారు. హైదరాబాద్ సన్ రైజర్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ మధ్య మ్యాచ్ జరిగింది. అనాథ పిల్లలను క్రికెట్ మ్యాచ్‌కు తీసుకువెళ్లే కార్యక్రమాన్ని సిఎం రేవంత్‌రెడ్డి కుమార్తె నైమిషా స్వయంగా పర్యవేక్షించారు.



# కర్ణాటక నుంచి 2.25 టిఎంసి తాగునీరు

## తడిసిన ధాన్యం ఎంఎస్‌పి ధరకు కొనుగోలు

## సాగునీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, మే8,ప్రభాతవార్త:** కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని రిజర్వాయర్లలో నీటి మట్టం తగ్గుతుండటంతో ఎగువన ఉన్న కర్నాటక రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మన రాష్ట్రానికి 2.25టిఎంసిల నీరు తాగునీటి అవసరాల కోసం జూరాలకు విడుదల చేస్తుందని సాగునీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విలేఖరులతో ఇష్టాఘోష్ఠిగా మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటుకు ఆనాటి ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని 2019లో బ్యారేజికి పగుళ్ళు వచ్చాయని క్షేత్రస్థాయిలో పనిచేసే ఇంజనీర్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఆనాటి పాలకులు పట్టించుకోలేదు. 2019లోనే మేడిగడ్డకు జరిగిన లోపాలను సరిచేసేందుకు నిర్మాణసంస్థ చెప్పిన విధంగా బ్యారేజిలో నీటిని ఖాళీ చేసి వుంటే ఇంత నష్టం జరిగి ఉండక పోయేదని జాతీయ ఆనకట్టల భద్రతప్రాధికార సంస్థ తన మధ్యంతర నివేదికలో పేర్కొందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరిం చారు. వేసవిలో కురిసిన వర్షాలకు పిడుగుపడి మృతి చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ఉత్తమ్ తెలిపారు. మిల్లర్లు తరుగు ఎక్కువ తీసుకుంటున్నారని అలా చేసినవారిపై కఠినంగా చర్యలుతీసుకొంటామని సివిల్‌సప్లయ్‌శాఖ మంత్రి హెచ్చరించారు. ఇండియా కూటమి జూన్ 9న రాహుల్ ప్రధానిగా ప్రమాణ స్వీకారంచేసి అధికారంలోకి వస్తుందని ఆయన ఎండమావి నీళ్ళుతాగి గుండె మంటలార్పుకునే ప్రయత్నం చేశారు. ప్రజాస్వామ్యయుతంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతోందని ఆయన స్వోత్కర్షలు చెప్పుకున్నారు. బిజెపి పాలన అప్రజాస్వామికమైందని ఉత్తమ్ నిందించారు.

# ఓటు బిజెపికి వేసినా, బిఆర్ఎస్‌కు వేసినా ఒక్కటే

## నిజామాబాద్ కార్నర్ మీటింగ్‌లో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** బిజెపిని గెలిపించాలని బిఆర్ఎస్ అంతర్గతంగా కుట్రలు చేస్తోందని,ఓటు బిజెపికి వేసినా బిఆర్ఎస్‌కు వేసినా ఒక్కటేనని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసినప్పుడు వంద రోజుల్లో చక్కెర పరిశ్రమలు తెరిపిస్తానని కవిత హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. రైతులకు మాట ఇచ్చి మోసం చేస్తే బండకేసే కొడతామని,నిజామాబాద్ రైతులు నిరూపించారని,పార్లమెంట్ ఎన్నికల్లో పాతరేశారని సిఎం వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం నిజామాబాద్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్న మోడీ ఎన్నికల ముంగిట పసుపు బోర్డు ప్రకటన చేశారని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్,యుపిలో ప్రకటన చేస్తే పదేళ్ల నెరవేరకుండా ఉంటుందా? అని ఆయన ప్రశ్నించారు. మన ప్రాంత ప్రజలంటే మోడీకి చులకనని, సులువుగా మోసం చేయొచ్చని భావిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. పంజాబ్,హరియాణా రైతులు మోడీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారని, నిజామాబాద్,ఆర్మూర్ రైతులు కూడా ఉత్తరాది రైతుల వలే పోరాడాలని సిఎం రేవంత్ పిలుపునిచ్చారు. చక్కెర కర్మాగారం తెరిపించేందుకు తమ ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, రూ.42 కోట్ల బకాయిలు చెల్లించేందుకు నిధులు విడుదల చేసినట్లు గుర్తు చేశారు. మే 9లోపు రైతు భరోసా పూర్తి చేస్తామని కెసిఆర్‌కు సవాల్ విసిరానని, చెప్పిన తేదీ కంటగే ముందే మే 6న రైతు భరోసా నిధులు వేసినట్లు పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామన్న వారిని గద్దె దించాలని, రిజర్వేషన్లు రద్దు చేస్తామంటున్న బిజెపి ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నారు.




# బిఆర్‌ఎస్‌కు లోక్‌సభ ఎన్నికలు సవాలే!

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్

2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించి ఇటీవల అసెంబ్లీఎన్నికల్లో అనూహ్యంగా ఓటమి పాలైన బిఆర్‌ఎస్‌కి వెంటనే లోక్‌సభ ఎన్నికలు రావడం కాస్త ఇబ్బంది గానే మారింది. అయినప్పటికీ ఈ ఎన్నికలను బిఆర్‌ఎస్ అధిష్ఠానం సవాలుగా తీసుకుంది. ఈ ఎన్నికల్లో గులాబీ పార్టీ పరువు దక్కించుకోవాలని, ఎంతో కొంత వైభవాన్ని పునరుద్దరించుకోవాలని భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు పొందిన లోక్‌సభ స్థానాలతోపాటు తక్కువ తేడాతో ఓడిపోయిన చోట తిరిగి ఆధిక్యం సాధిస్తుందా? అన్నది చర్చనీయాంశంగా మారింది. కొందరు సిట్టింగ్‌ఎంపీలు, ఎమ్మెల్యేలు,పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు పార్టీని వీడిన నేపథ్యంలో కెడిఆర్‌ను సమాయత్తం చేసి గట్టి పోటీ ఇచ్చి ఎక్కువ ఎంపీ స్థానాలను గెలిచేందుకు బిఆర్‌ఎస్ యత్నం చేస్తోంది. ఓటింగ్ శాతం పెంపుపై కూడా దృష్టి పెట్టింది. అసెంబ్లీఎన్నికల తర్వాత నిరుత్సాహంలో ఉన్న పార్టీ ఇటీవల కాలంలో మళ్లీ కార్యక్రమాలు పెంచింది. దానికి లోక్‌సభ ఎన్నికలుకూడా రావడంతో ఉత్సాహాన్నిపెంచుకుంది. ఇదేసమయంలో కెసిఆర్ కరువు ప్రాంతాల పర్యటనలు కూడా దీనికి తోడయ్యాయి. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి చేపట్టిన బస్సుయాత్రతో శ్రేణుల్లో జోష్ వస్తున్నట్లు భావిస్తోంది. సాగు, విద్యుత్ అంశాలపై దృష్టికేంద్రీకరించి కెసిఆర్ మాట్లాడుతూ ఆయా ఎంపీ స్థానాల పరిధిలో పార్టీ యంత్రాంగంలో ఉత్సాహం నింపేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ ముఖ్యనాయకులు కెటిఆర్,హరీశ్‌రావులు కూడా రాష్ట్ర వ్యాప్తంగా సభలు, రోడ్‌షోలలో పాల్గొంటున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి దీటుగా ఈఎన్నికల్లో నిలబడేందుకు బిఆర్‌ఎస్ ప్రయత్నిస్తోంది. మెదక్ సీటును కచ్చితంగా గెలుస్తామనే విశ్వాసంబిఆర్‌ఎస్‌లో ఉన్నా, ప్రస్తుతం అక్కడ త్రిముఖ పోటీ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్,బిజెపిలు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ లోక్‌సభ స్థానం పరిధిలో బిఆర్‌ఎస్‌కు 6.68లక్షల ఓట్లు, కాంగ్రెస్‌కు 4.2లక్షలు, బిజెపికి 2.2లక్షలు వచ్చాయి. బిఆర్‌ఎస్‌కు అత్యధిక మెజారిటీ వచ్చినా, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట అసెంబ్లీ సెగ్మెంట్‌తో పాటు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ కూడా ఈ స్థానం పరిధిలోనే ఉన్నాయి. బిఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థిగా మాజీ కలెక్టర్, ప్రస్తుత ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డిని బరిలోకి దింపింది. హరీశ్‌రావు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం చేస్తున్నారు. కాగా, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి,ద్వితీయ శ్రేణి నాయకులు అనేకమంది కాంగ్రెస్,బిజెపిలలో చేరారు. బిజెపి,కాంగ్రెస్ పార్టీలు ఇక్కడహోరాహోరీగా పోరాడుతున్నాయి. లోక్‌సభఎన్నికల్లో బిఆర్‌ఎస్ తప్పక గెలిచే స్థానాల్లో మెదక్ ఒకటని భావించినా పోలింగ్ సమీపించే కొద్దీ ముక్కోణపు పోటీ వాతావరణం నెలకొంది. సికింద్రాబాద్‌లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఆరింటిని బిఆర్‌ఎస్ గెలుసు కోగా, ఒక చోట ఎంఐఎం గెలిచింది. బిఆర్‌ఎస్‌కు 4.63 లక్షల ఓట్లు రాగా, కాంగ్రెస్‌కు 2.8లక్షలు, బిజెపికి 2.16 లక్షలు వచ్చాయి. ఖైరతాబాద్ నుంచి బిఆర్‌ఎస్ తరఫున గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరి సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా బరిలోనిలిచారు. బిజెపినుంచి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పోటీ చేస్తున్నారు. బిఆర్‌ఎస్ నుంచి సికింద్రాబాద్ ఎమ్మెల్మే పద్మారావుగౌడ్‌ను లోక్‌సభ అభ్యర్థిగా బరిలో నిలిచారు. జిహెచ్‌ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్, పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. ఇక్కడ త్రిముఖ పోటీ వాతావరణం నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల్లో లక్షా 80వేల ఓట్ల ఆధిక్యాన్ని సాధించిన బిఆర్‌ఎస్‌కు ఇప్పుడు బిజెపి,కాంగ్రెస్‌లు సవాలుగా నిలిచాయి. చేవెళ్ల పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో బిఆర్‌ఎస్ నాలుగు, కాంగ్రెస్ మూడు గెలుచుకున్నాయి. బిఆర్‌ఎస్‌కు ఏడు లక్షలఓట్లు రాగా, కాంగ్రెస్‌కు ఆరులక్షలు, బిజెపికి3.35లక్షలు వచ్చాయి. బిఆర్‌ఎస్ సిట్టింగ్ ఎంపీరంజిత్‌రెడ్డి కాంగ్రెస్‌లోచేరి ఆపార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. బిజెపి అభ్యర్థి కొండావిశ్వేశ్వర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నుంచి కాసానిజ్ఞానేశ్వర్ రంగంలో ఉన్నారు. ఆదిలాబాద్ ఎంపీ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో బిజెపి కంటే బిఆర్‌ఎస్‌కు 17వేలఓట్లు అధిక్యం వచ్చింది. అయితే అసెంబ్లీ ఎన్నికల తర్వాత సిర్పూర్, ముథోల్, నిర్మల్‌లో పార్టీ తరఫున పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థులు, పలువురు ద్వితీయశ్రేణి నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ లోకసభ నియోజకవర్గం పరిధిలో మూడో స్థానంలో నిలిచిన ఆ పార్టీ ఇప్పుడు సర్వశక్తులూ ఒడ్డుతోంది. కరీంనగర్‌లోక్‌సభ నియోజకవర్గంపరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో బిఆర్‌ఎస్‌కు కాంగ్రెస్ కంటే ఐదువేలఓట్ల అధిక్యంవచ్చింది. మాజీ ఎంపీ, పార్టీ సీనియర్ నాయకుడు వినోద్‌కుమార్ బరిలో ఉన్నారు. ఇటీవల బిఆర్‌ఎస్,కాంగ్రెస్‌ల కంటే రెండున్నరలక్షల ఓట్లు పొందిన బిజెపి ఇప్పుడు ప్రధాన పోటీదారుగా మారింది. సిటింగ్ ఎంపీ బండిసంజయ్ తిరిగి పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి వెలిచాల రాజేందర్‌రావు రంగంలో ఉన్నారు. ఉద్యమగడ్డ కరీంనగర్‌లో మళ్లీ గులాబి జెండా ఎగరేసేందుకు బిఆర్‌ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నా త్రిముఖ పోటీలో ఏ మేరకు సఫలీకృతం అవుతుందో చూడాల్సి ఉంది. కెటిఆర్ ప్రాతినిధ్యం వహించే సిరిసిల్ల అసెంబ్లీ సెగ్మెంట్ కూడా ఈ ఎంపీ స్థానం పరిధిలోనే ఉంది. నిజామాబాద్ పరిధిలోని ఏడు అసెంబ్లీస్థానాల్లో కలిపి కాంగ్రెస్ కంటే కేవలం ఐదువేల ఓట్లు మాత్రమే బిఆర్‌ఎస్‌కు ఎక్కువగా వచ్చాయి. ఇక్కడ బిజెపికి కూడా బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లలో పోటా పోటీగా ఓట్లు లభించాయి. త్రిముఖ పోటీ ఏర్పడిన ఈ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్‌కు ముగ్గురు ఎమ్మెల్యేలు ఉండగా, కాంగ్రెస్, బిజెపిలకు ఇద్దరేసి ఉన్నారు. అయితే ద్వితీయ శ్రేణి నాయకులు పలు చోట్ల పార్టీని వీడిన నేపథ్యంలో ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు బిఆర్‌ఎస్‌కు సవాల్‌గానే మారాయి. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లను బిఆర్‌ఎస్ గెలుచుకోవడమే కాకుండా అన్ని చోట్లా భారీ ఆధిక్యాలు సాధించింది. మొత్తం 9.38 లక్షల ఓట్లు పొందింది. ఇక్కడ కాంగ్రెస్ 5.83లక్షలతో రెండో స్థానం, బిజెపి 4.25 లక్షలఓట్లతో మూడోస్థానంలో నిలిచాయి. ఇక్కడి నుంచి ఎంపీ అభ్యర్థిగా బిఆర్‌ఎస్ తరఫున రాగిడి లక్ష్మారెడ్డి పోటీలో ఉన్నారు. బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతామహేందర్‌రెడ్డి హస్తం పార్టీ తరఫున, మాజీ మంత్రి ఈటల రాజేందర్ బిజెపి పక్షాన బరిలో నిలిచారు. అందరికంటే ముందే ఈటల రాజేందర్ ప్రచారం ప్రారంభించారు. మల్కాజ్‌గిరి ఎంపీ స్థానం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత ఎన్నికల్లో గెలిచినది కావడంతో కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. బిఆర్‌ఎస్ తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్న బిజెపి, కాంగ్రెస్‌లు గట్టి పోటీదారుగా ఉన్నాయి.



## పూతలపట్టుపై 'పట్టు' ఎవరికి!

(ప్రభాతవార్త - చిత్తూరు) నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా పూతలపట్టు(ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గం కొత్తగా ఏర్పాటయ్యింది. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు పలమనేరు, వేపంజేరి, చంద్రగిరి, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వున్న మండలాల్లో ఒకొక్క మండలాన్ని విడదీసి పూతలపట్టు(ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గంను ఏర్పాటు చేశారు. పూతలపట్టు ఎస్సీ నియోజకవర్గంలో పూతలపట్టు, బంగారు పాళ్యం, యాదమరి, తవణంపల్లి, ఐరాల మండలాలున్నాయి. 2008 సంవత్సరంలో ఏర్పాటయిన పూతలపట్టు నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ మూడు ఎన్నికల్లో ఒక్కసారి ఇక్కడి నుండి కాంగ్రెస్ విజయం సాధించగా మరో రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించింది. మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో ఇక్కడి నుండి పోటీ చేసి తెలుగుదేశం పార్టీ ద్వితీయ స్థానంకే పరిమితం కావాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుండి మరోసారి విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేయాలని వైకాపా సర్వశక్తులు ఒడ్డుతుంది. మరోవైపు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లోనైనా విజయం సాధించి పూతలపట్టు(ఎస్సీ) నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి తెలుగుదేశం ఓడిపోతుందనే అపప్రదను తొలగించాలని తెలుగుదేశం నాయకులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. 2024 ఎన్నికల్లో ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ పోటీ చేస్తుండగా తెలుగు దేశం అభ్యర్థిగా డాక్టర్ మురళీమోహన్‌లు పోటీ చేస్తున్నారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రస్తుత వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్‌బాబు ఎన్నికల బరిలో నిలిచివున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎస్ బాబు సిట్టింగ్ ఎమ్మెల్యేకావడం, నియోజకవర్గ పరిధిలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్ బాబుతో మంచి పరిచయాలు వుండటంతో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ చీల్చే ఓట్లతో తమ పార్టీ ఎమ్మెల్యే కుర్చీ సునాయాసంగా కైవసం చేసుకుంటుందని తెలుగుదేశం నాయకులు అంచనా వేస్తున్నారు. పూతల పట్టు(ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడిన అనంతరం 2009లో జరిగిన మొదటి ఎన్నికల్లో ఇక్కడి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ పూతలపట్టు రవి పోటీ చేశారు. అలాగే ఇక్కడినుండి తెలుగుదేశం అభ్యర్థిగా మాజీఎమ్మెల్యే ఎల్.లలిత కుమారి పోటీ చేశారు. అలాగే పి.పుష్పరాజ్ ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా ఇక్కడి నుండి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పూతలపట్టు రవి 961ఓట్ల స్వల్ప మెజార్టీతో సమీప తెలుగుదేశం అభ్యర్థి మాజీఎమ్మెల్యే ఎల్.లలిత కుమారిపై విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పూతలపట్టు రవికి 64,484 ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఎల్.లలిత కుమారికి 63,533 ఓట్లు లభించాయి. ఇక్కడి నుండి ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీ చేసిన పి.పుష్పరాజ్‌కు 17,627 ఓట్లు లభించాయి. అనంతరం 2014లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగుకావడం, దానిస్థానంలో వైకాపా ఆవిర్భవించడంతో ఈ నియోజకవర్గంలో వైకాపా, తెలుగుదేశం పార్టీలు ప్రత్యర్థులుగా మారాయి. 2014 ఎన్నికల్లో ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా డాక్టర్ సునీల్‌కుమార్ తెలుగుదేశంఅభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ తెలుగుదేశం అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారిపై 902 ఓట్ల స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి డాక్టర్ ఎం.సునీల్‌కుమార్‌కు 83,200 ఓట్లు రాగా తెలుగుదేశం అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారికి 82,298ఓట్లు లభించాయి. ఈ క్రమంలో 2019 సంవత్సరంలో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థిగా ఎంఎస్ బాబు ఇక్కడి నుండి పోటీ చేయగా తెలుగుదేశం అభ్యర్థిగా మరోసారి మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారి ఇక్కడి నుండి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో సైతం వైకాపా అభ్యర్థి ఎంఎస్ బాబు తెలుగుదేశం అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారిపై భారీ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ఎంఎస్ బాబుకు 1,03,265 ఓట్లు రాగా తెలుగుదేశం అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారికి 74,102 ఓట్లు లభించాయి. ఈఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ఎంఎస్ బాబు తెలుగుదేశం అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారిపై 29,163 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ప్రస్తుతం మళ్లీ ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా డాక్టర్ సునీల్‌కుమార్, తెలుగుదేశం అభ్యర్థిగా డాక్టర్ మురళీమోహన్, కాంగ్రెస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్‌బాబులు పోటీపడుతున్నారు. వైకాపా అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఇదివరకు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా వుండటంతో ప్రజలతో కొంత పరిచయాలు వుండటం, వైకాపా నాయకులు డాక్టర్ సునీల్ విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతుండటంతో ఈ సారి ఇక్కడి నుండి హ్యాట్రిక్ విజయం సాధిస్తామని వైకాపా నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే పాత్రికేయ వృత్తి నుండి రాజకీయాల్లోకి కొత్తగారావడం, తెలుగుదేశం శ్రేణులు కలిసికట్టుగా విజయం కోసం శ్రమిస్తుండటంతో నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి తెలుగు దేశం పార్టీకి అందని ద్రాక్షగా వున్న విజయం ఈ సారి ఎలాగైనా సాధించాలని తెలుగుదేశం నాయకులు వ్యూహాలు రచించి అమలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల మధ్య ప్రస్తుత వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు కాంగ్రెస్ అభ్యరిగా బరిలో వుండటంతో తమకు లాభిస్తుందని తెలుగుదేశం అంచనా వేస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఒకొక్క మండలం నుండి 2 వేల ఓట్ల వరకు తెచ్చుకోగలిగితే తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం సులభం అవుతుందని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు.








## పార్వతీపురం మన్యంలో పాగా వేసేదెవరో!

(ప్రభాతవార్త - పార్వతీపురం): పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురంలో ఎన్నికల పోరు నువ్వా నేనా అనే చందంగా ఉంది. ప్రస్తుత ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి అలజంగి జోగారావు, కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం నుంచి బోనెల విజయచంద్రల మధ్య పోరు గట్టిగానే ఉంది. రెండోసారి గెలవాలనే పట్టుదలతో జోగారావు, ఎలాగైనా ఈసారి పార్వతీపురంలో జోగారావును ఓడించి పాగా వెయ్యాలని విజయచంద్ర పట్టుదలగా ఉన్నారు. అదే స్థాయిలో ప్రచారం కూడా చేస్తున్నారు. పార్వతీపురం నియోజకవర్గానికి మొట్టమొదటి ఎన్నికలు 1952లో నిర్వహించారు. మొదటి ఎమ్మెల్యేగా వీరభద్రదేవ్ బహుదూర్ జాతీయ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికయ్యారు. ఆయన 1952 నుంచి 1962 వరకు ఎమ్మెల్యేగా ఉన్నారు. తరువాత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి మరిశర్ల వెంకటరామనాయుడు ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిపొందారు. అనంతరం 1987లో జరిగిన ఎన్నికల్లో వెంకట్రామనాయుడు కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అలాగే 1972లో చీకటి పరుశురాం నాయుడు ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1978లో కాంగ్రెస్ ఐ పార్టీ తరపున పోటీ చేసిన చీకటి పుశురాం నాయుడు ఎమ్మెల్యేగా గెలిచారు. 1989లో ఎర్ర కృష్ణమూర్తి తెలుగుదేశం తరపున పోటీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994లో కూడా తెలుగుదేశం తరపున ఎర్ర కృష్ణమూర్తి గెలుపొందారు. 1997లో కృష్ణమూర్తి మృతి చెందడంతో ఉప ఎన్నిక జరిగింది. ఉప ఎన్నికల్లో కృష్ణమూర్తి భార్య ఎ ర్ర అన్నపూర్ణమ్మ టీడీపీ తరపున పోటీ చేసి గెలిచారు. 1999లో కాంగ్రెస్ అభ్యర్థి మరిచర్ల శివున్నాయుడు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన శత్రుచర్ల విజయరామరాజు గెలుపొందగా, 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా సవరపు జయమణి గెలుపొందారు. 2014లో బొబ్బిలి చిరంజీవులు టీడీపీ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2019లో వైసీపీ అభ్యర్థి అలజంగి జోగారావు గెలుపొందారు. ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీ తరపున జోగారావు పోటీ చేస్తుండగా, కూటమి అభ్యర్థిగా బోనెల విజయ్‌చంద్ర పోటీ చేస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో పలువురు అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ పోటీ ప్రధానంగా జోగారావు, విజయచంద్రల మధ్యే ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యే జోగారావు రెండోసారి ఈ నియోజకవర్గానికి పోటీ చేస్తున్నారు. ఐదేళ్ళ జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ రెండోసారి తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన ఓటర్లకు హామీ ఇస్తూ ప్రచారం చేస్తున్నారు. ఆయనపై వినవస్తున్న ఆరోపణలు ఆయనకు మైనస్ పాయింట్. అయితే, తనకున్న పరిచయాలు, దూసుకుపోయే మనస్తత్వం ప్లస్ పాయింట్. ఇక కూటమి అభ్యర్థి విజయ్‌చంద్ర యువకుడు, విద్యావేత్త, సామాజిక స్పృహ ఉన్న వ్యక్తి అయినప్పటికీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం ఇదే మొదటిసారి. నియోజకవర్గానికి, స్థానిక రాజకీయానికి కొత్త వ్యక్తి కూడా. ఈయనకి కూడా పార్టీలో వర్గ పోరు ఉంది. నిన్న మొన్నటి వరకూ నియోజకవర్గంలోను, పట్టణ కేంద్రంలోను సీనియర్ నాయకులతోను దూరంగానే మసిలారు. ఈయన పిలవడం లేదని సీనియర్లు, వాళ్ళే వస్తారనే ధీమాతో విజయచంద్ర చాలా కాలం కాలక్షేపం చేశారు. ఇప్పటికీ పార్టీలో కొంత మంది నేతలు ఈయనతో కడుపులో కత్తులు పెట్టుకుని కౌగలించుకున్న చందంగానే వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత, వైసీపీ అభ్యర్థిపై వినవస్తున్న ఆరోపణలు తనను గెలిపిస్తాయనే ధీమాతో విజయచంద్ర ప్రచారం చేస్తున్నారు. కలిసి వస్తున్న నాయకులతో పాటు కలిసి రాని నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో ఆయన నిమగ్నమయ్యారు. ప్రస్తుతానికి పోటీ నువ్వా నేనా అన్నట్లుగానే ఉంది. మరి చివరి రోజుల్లో పోల్ మేనేజ్మెంట్‌లో ఎవరు ముందుంటారో, ఇద్దరు అభ్యర్థుల్లో ఎవరి పంథా ఎలా ఉన్నా ప్రజలు ఎవరి వైపు మొగ్గుచూపుతారనేది ఆసక్తికరంగా మారింది.





## బందరులో మళ్లీ రాజకీయ వారసుల పోటీ

(ప్రభాతవార్త ప్రతినిధి / విజయవాడ) ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలకమైన నియోజకవర్గాల్లో మచిలీపట్నం అసెంబ్లీ సిగ్మెంట్ ఒకటి. ఈ నియోజకవర్గంలో అధికార వైసీపీ, జనసేన. బిజెపి అభ్యర్దుల నడుమ రసవత్తర పోటీ జరుగుతుంది. కృష్ణా జిల్లాలోని పరిధిలోని ఈ నియోజకవర్గం కేవలం ఒక్క మండలంలోనే విస్తరించిఉంది. ఇది బందరు లోక్‌సభ నియోజక వర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇది ఒకటి. ప్రస్తుతం ఈ నియోజకవర్గానికి వైకాంగ్రెస్ పార్టీకి చెందిన పేర్ని వెంకటరామయ్య (పేర్ని నాని) ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈ నియోజకవర్గంలో గతంలో పలు మండలాల గ్రామాలతో ఉన్నా 2009 నాటికి ఒక్క మండలానికే పరిమితమైంది. ఈ మండల పరిధిలోనే మచిలీపట్టణం నగరం ఉంది. 2019 నాటికి, నియోజకవర్గంలో మొత్తం 184,506 మంది ఓటర్లు ఉన్నారు. డిలిమిటేషన్ ఆర్డర్స్ (2008) ప్రకారం 2008లో నియోజకవర్గం స్థాపించబడింది. ఇక 2009 నుంచి 2019వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఒకసారి పరిశీలిస్తే, ఒకసారి కాంగ్రెస్, ఒకసారి టీడీపీ, ఒకసారి వైసీపీ పార్టీలు ఈ మచిలీపట్నం నియోజకవర్గం నుంచి గెలుపొందాయి. 2009లో కాంగ్రెస్‌పార్టీ నుంచి పోటీ తన సమీప టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర పై పేర్నినాని గెలుపొందారు. ఆయన ఆ టెర్మ్‌లో ప్రభుత్వ విప్‌గా పనిచేసారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి సన్నిహితుడిగా ఉన్నారు. జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పుడు ఆయన వెంట నడిచారు. తెలంగాణా వేరుపడిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 2014లో టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర తన సమీప వైసీపీ అభ్యర్థి పేర్ని నానిపై విజయం సాధించారు. కొల్లు రవీంద్ర చంద్రబాబు మంత్రి వర్గంలో కీలకమైన ఎక్సైజ్ శాఖను నిర్వహించారు.ఇక 2019 ఎన్నికల్లో మళ్లీ వీళ్లద్దరి మధ్య పోటీ జరిగింది. ఈ ఎన్నికల్లో సుమారు 6వేల మెజార్టీతో వైసీపీ నేత పేర్ని నాని. టీడీపీ నేత కొల్లు రవీంద్రపై విజయం సాధించారు. పేర్నినాని 2019 నుంచి ఇంచుమించు మూడు సంవత్సరాల పాటు సీఎం జగన్ మంత్రి వర్గంలో సమాచార, రవాణ శాఖా మంత్రి పదవులు నిర్వహించారు.మంత్రి వర్గ పునర్వవస్థీకరణలో ఆయనకు తిరిగి బెర్త్ దక్కలేదు .మంత్రిగా ఉన్నప్పుడు లేనప్పుడు కుడా ఆయన అధికార వైకాంగ్రెస్ పార్టీకి అధికార ప్రతినిధిగా వ్యవహరించారు. టీడీపీ నేతలపైన, జనసేన అధినేతలపైన ఆయా సందర్భాల్లో విరుచుకుని పడేవారు. ఇప్పటికి అదేతంతు. ఈ క్రమంలో ఆయన రాజకీయాలకు దూరంగాఉంటానని, ఎన్నికల్లో పోటీ చేయని స్పష్టంచేసారు. బందరు పోర్టు నిర్మాణం పనులు తన హయంలో ప్రారంభమై ముగింపుకు వచ్చాయని, మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేసుకుని తరగతులు జరుగుతున్నాయని నాని చెబుతుంటారు. తాను ఇంకా రాజకీయాల్లో ఉండనంటారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసానని టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానిస్తుంటారు. పేర్నినాని తన తండ్రి మాజీ మంత్రి పేర్నికృష్ణ మూర్తి అయితే, కొల్లు రవీంద్ర తన మామ, మాజీ మంత్రి నడికుదిటి నరసింహరావుకు రాజకీయ వారసుడు. కొల్లు రవీంద్ర మే13న జరిగే ఎన్నికల్లో వైకాంగ్రెస్ అభ్యర్థి పేర్ని సాయి కృష్ణమూర్తి (కిట్టు) తో పోటీ పడుతున్నారు. 2009 నుంచి ఈ అసెంబ్లీ స్థానంలో ఎన్నికల్లో పోటీ చేసే ప్రత్యర్దులు రాజకీయ వారసులు కావడం విశేషం. ప్రస్తుతం ఈ నియోజకవర్గం నుంచి అధికార వైకాంగ్రెస్ అభ్యర్థిగా కిట్టు, టీడీపీ కూటమి అభ్యర్థిగా కొల్లు రవీంద్ర, కాంగ్రెస్ అభ్యర్థిగా అబ్దుల్ మతిన్ పోటీ పడుతున్నారు. 2019లో ఈ నియోజక వర్గంలో వైకాంగ్రెస్ అభ్యర్ది పేర్నినానికి 66,141 ఓట్లు (44.3శాతం) ఓట్లు. టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్రకు 62.23 (40.36 శాతం) ఓట్లు లభించాయి. జనసేప పార్టీ అభ్యర్థి,ఆర్కె హోటల్స్ యాజమాని బండి రామకృష్ణకు 18,807 ఓట్లు(12.61శాతం) లభించాయి.కాపు సామాజిక వర్గం అధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో మత్స్యకారులు ఓట్లు కీలకమే! మత్స్యకార వర్గం నుంచి కొల్లు రవీంద్ర, కాపు సామాజిక వర్గం నుంచి పేర్ని కిట్టు పోటీ చేస్తున్నారు.బీసీల్లో అటు అధికార పార్టీకి, ఇటు కూటమికి మంచి పట్టే ఉంది. మైనార్టీలు, ఎస్సీలు,ఎస్టీ వర్గాల్లో వైకాంగ్రెస్‌కు పట్టు ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మైనార్టీ వర్గం నుంచి అభ్యర్దిగా అబ్దుల్ పోటీ చేస్తున్నారు.ఆయప ఈ వర్గంపై ఎంత వరకు ప్రభావం చూపుతారనేది విషయం ప్రశ్నార్థకమే ! ఈ సీటుపై జనసేన ఈ ఎన్నికల్లో నమ్మకం పెట్టుకుంది. అలియెన్స్‌లో సీటును టీడీపీ కేటాయించారు. జనసేన నాయకుల్లోనూ, క్యాడర్‌లో పైకి కనిపించపోయినా అసంతృప్తి ఉంది. వారు ఎటు మొగ్గ చూపుతారనే ప్రశ్న తలెత్తినా పార్లమెంటుకు కాపు సామాజిక వర్గానికి చెందిన ఎంపీ వల్లభనేని శౌరి పోటీ చేస్తున్నందున జనసేన ఓట్లు చీలక పోవచ్చునంటున్నారు.








## కడపలో ముప్పై యేండ్లుగా మైనార్టీలదే ఆధిపత్యం

(ప్రభాతవార్త బ్యూరో / కడప) రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువైన కడపలో ముప్పైయేండ్లుగా ముస్లిం మైనార్టీల ఆధిపత్యం కొనసాగుతుంది. పార్టీ ఏదైన మైనార్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలుపొందుతున్నారు. 1994 నుండి ఇప్పటి వరకు రెండు సార్లు టీడీపీ గెలుపొందగా మిగిలిన అన్నీ సార్లు కాంగ్రెస్, వైసీపీ పార్టీలు విజయఢంకా మోగిస్తున్నాయి. ఈ పార్టీలకు వైఎస్ కుటుంబం అండగా నిలవడమే. ఈ కారణంగా కాంగ్రెస్ హయాంలో వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ఆర్ పార్టీలో జగన్ మోహన్‌రెడ్డిలు బలపరచిన అభ్యర్థులే ఇక్కడ గెలుపు గుర్రాలుగా నిలుస్తున్నారు. ఈ సారి ఎలాగైన గెలవాలని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. గతంలో కేంటే భిన్నంగా ఈ సారి అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తోంది. లక్కిరెడ్డిపల్లెకు చెందిన మాజీ మంత్రి ఆర్. రాజగోపాల్‌రెడ్డి కోడలు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి భార్య మాధవిరెడ్డి టీడీపీ తరుపున పోటీలో ఉన్నారు. వైసీపీ తరుపున ఉప ముఖ్యమంత్రి అంజద్ భాషా పోటీ చేస్తున్నారు. ఈయన ఇప్పటికి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో అంజాద్‌భాషాను ఉపముఖ్యమంత్రి పదవీ వరించింది. ఈసారి హ్యాట్రిక్ విజయంపై గురిపెట్టారు. మంత్రికి వివాదరహితునిగా పేరుంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో కడప నగరాన్ని అభివృద్ధివైపు నడిచే ప్రయత్నంచేస్తున్నారు. ముఖ్యంగా సర్కిల్స్, కూడళ్లను అందంగా తీర్చిదిద్ది డ్రైనేజీలు రోడ్లు వేయించి కడపను మరింత సుందరంగా ఆదునీకరిస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా నెలకొన్ని ఆక్రమణల సమస్యకు పరిస్కారం చూపారు. పట్టణం నడిబొడ్డు గోకుల్ లాడ్జీ సెంటర్, కృష్ణా సర్కిల్, వై జంక్షన్‌లలో ఆక్రమణలు తొలగించి రోడ్లను విస్తరించడం కత్తిమీద సాముగా మారిన పరిష్కారం చూపదంతో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోయింది. దీంతోపాటు సిఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తన గెలుపుకు దోహద పడతాయని ధీమాగా ఉన్నారు. 1994లో మొదలైన మైనార్టీల ప్రస్తానం 2024 వరకు కొనసాగింది. 1994లో మాజీ డాక్టర్ ఖలీల్‌భాషా గెలుపొందారు. 1999లో కూడా రెండవ సారి విజయకేతనం ఎగురవేశారు. 2004లో జరిగిన ఎన్నికల్లో అహమ్మదుల్లా కాంగ్రెస్‌పార్టీ తరుపున పోటీ చేసి గెలిచారు. 2009 ఎన్నికల్లో మరోసారి అదే పార్టీ తరుపున విజయం సాధించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి క్యాబినెట్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా అవకాశం దక్కింది. రాష్ట్ర విభజన తరువాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. 2014లో ఆ పార్టీ తరుపున అంజాద్‌భాషా పోటీ చేసి గెలుపొందారు. 2019లో రెండసారి గెలిచి మైనార్టీ సంక్షేమ ఉప ముఖ్యమంత్రిగా అవకాశం లభించింది. కార్పోరేటర్ స్థాయి నుండి మంత్రి వరకు అంజాద్ భాషా అనతి కాలంలోనే ఎదిగారు. ఇదిలా ఉండగా 2004 నుండి కడపలో టీడీపీ ఓటమీ చవిచూస్తూనే ఉంది. అప్పటి నుండి జరిగిన ప్రతి ఎన్నికల్లో అభ్యర్థి ఎవరైన విజయం మాత్రం ప్రత్యర్ధి పార్టీలనే వరిస్తుంది. ముప్పై యేండ్లుగా సైకిల్ పార్టీ తిరోగమనంలో పయనిస్తోంది. ఈ ఎన్నికల్లో ఎలాగైన గెలవాలని పావులు కొదుపుతోంది. ఈసారి ప్రయోగాత్మకంగా మహిళా అభ్యర్థి బరిలో నిలిపారు. టీడీపీ తరుపున మాధవీరెడ్డి, అంజాద్‌భాషాతో తలపడనుంది. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి రావడం అనర్గళంగా మాట్లాడుతూ అందరిని ఆకట్టుకుంటుండడం ఆ పార్టీకి కలిసొచ్చే అంశం కడప రెడ్డమ్మగా పేరు తెచ్చుకొని టీడీపీలో ఫైర్ బ్రాండ్‌గా మారింది. అయితే ఈమె బావ మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి రాయచోటి ఎమ్మెల్యే సీటు దక్కక పోవడంతో ఇటీవలే వైసీపీలో చేరారు. ఆయనను ఆ పార్టీలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు. వైసీపీ తరుపున ప్రెస్‌మీట్లు నిర్వహించి టీడీపీపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సందిస్తున్నారు. రమేష్‌రెడ్డివైసీపీ గూటికి చేరడం మాధవిరెడ్డికి కొంత ఇబ్బంది కరంగా మారింది.



# ఒకే సారి ఐపిఎల్, పిఎస్ఎల్

## ఏదో ఒక టోర్నీకే ప్లేయర్లు పరిమితం
## ఫ్రాంచైజీలతో పాక్ చర్చలు
## సూపర్ లీగ్ షెడ్యూల్‌లో మార్పులు




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్), పాకిస్థాన్ సూపర్ లీగ్ (పిఎస్ఎల్)లు ఒకే సారి జరగనున్నాయి. వచ్చే ఏడాది ఈ రెండూ టోర్నీలు ఒకే సారి నిర్వహించే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందు కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ఇప్పటికే సంబంధిత ఫ్రాంచైజీలతో చర్చలు సైతం జరిపింది. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025 జరగనుంది. ఇందులో భాగంగా పాకిస్థాన్ సూపర్ లీగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌లో మార్పులు చేయాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భావిస్తోంది. ఇందులో భాగంగానే పిఎస్ఎల్‌ను ఏప్రిల్ 7 నుండి మే 20 వరకూ నిర్వహించాలని నిర్ణయించుకుంది. ఇక భారత్ ఎప్పటి మాదిరిగానే ఐపిఎల్- 2026ను ఏప్రిల్, మే నెలల్లో నిర్వహించనుంది. ఇదే జరిగితే ఐపిఎల్, పిఎస్ఎల్ రెండు లీగ్‌ల్లోనూ ఆడే ఆటగాళ్లకు ఇక అది సాధ్యం కాదు. ఏదో ఒక లీగ్‌ను మాత్రమే ఎంచుకోవాల్సి ఉంటుంది. మరోపక్క ఐపిఎల్-2025 నిర్వహణపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కసరత్తు చేస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీ 2008 సంవత్సరంనుండి ప్రారంభమైనప్పటి నుండి విజయవంతంగా కొనసాగుతోంది. దీన్ని ఆదర్శంగా తీసుకుని ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో లీగ్‌లు వచ్చినా, అవి ఐపిఎల్ దరిదాపుల్లోకి రాలేకపోయాయి. చివరికి ఐపిఎల్ ప్రపంచంలోనే రిచ్చెస్ట్ లీగ్‌గా మారిపోయింది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లోని స్టార్ ప్లేయర్లు సైతం ఈ లీగ్‌లో ఆడేందుకు ఆసక్తి చూపడంతో ఈ ఐపిఎల్‌కు అగ్రస్థానం లభించింది. అత్యంత ఉత్కంఠ భరింతంగా ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లు ప్రతీ ఏడాదీ ఏప్రిల్, మే నెలల్లో జరుగుతుంటాయి. ప్రస్తుతం ఐపిఎల్ 17వ సీజన్ గతంలో జరిగిన వాటికి భిన్నంగా అత్యధికంగా స్కోర్లు నమోదవుతూ వివిధ విభాగాల్లో పలు రికార్డుల పరంపర కొనసాగుతోంది. అయితే ఈ ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీ స్ఫూర్తితో భారత్ దాయాది దేశం పాకిస్థాన్ కూడా ఓ లీగ్‌ను నిర్వహిస్తోంది. పాకిస్థాన్ సూపర్ లీగ్ పేరిట ఈ టోర్నీని పాక్ క్రికెట్ బోర్డు నిర్వహిస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొనే పలువురు విదేశీ క్రికెటర్లు పాకిస్థాన్ సూపర్ లీగ్ టోర్నీలో పాల్గొనడం సర్వసాధారణం. ఇందుకు అనుగుణంగా ప్రతీ ఏటా ఐపిఎల్ ప్రారంభానికి ముందే పాక్ సూపర్ లీగ్‌ను నిర్వహిస్తోంది. అయితే వచ్చే పాకిస్థాన్ సూపర్ లీగ్-2025ను ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లు జరిగే సమయంలో నిర్వహించే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. దీంతో ఒకే సారి ఈ రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరగనుంది. దీంతో సూపర్ లీగ్ షెడ్యూల్‌ను మార్చాలని పిసిబి భావిస్తోంది. దీనిపై ఇప్పటికే ఆయా ఫ్రాంచైజీలతో పాక్ బోర్డు చర్చలు జరిపింది. ఈ విషయమై పిసిబి సిఓఓ సల్మాన్ నసీర్ స్పందిస్తూ ఇంటర్నేషనల్ క్రికెట్ ట్రోఫీ-2025కి తాము ఆతిథ్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. తమ దేశంలో జరిగే పాకిస్థాన్ సూపర్ లీగ్‌ను ఏప్రిల్ 7 నుండి మే 20 వరకూ నిర్వహించాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. అయితే దీనిలో మార్పులు చేర్పులు చేసే అవకాశం ఉందన్నారు. ఇతర దేశాలకు చెందిన ఆటగాళ్లు రెండు లీగ్‌ల్లోనూ అంటే ఐపిఎల్, పిఎస్ఎల్‌లో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారికి అసౌకర్యం కలుగకుండా ఆయా ఫ్రాంచైజీలు చర్యలు తీసుకోవాల్సి ఉందని చెప్పారు.


# అంపైర్‌తో పెద్ద గొడవ ఫలితం..

## ఆర్‌ఆర్ కెప్టెన్ సంజూకు భారీ జరిమానా



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్), 17వ సీజనులో అంపైర్‌తో పెద్ద గొడవ పడిన ఫలితంగా రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్‌కు భారీ జరిమానా పడింది. మ్యాచ్ ఫీజులో 30 శాతం ఫైన్ వేస్తూ నిర్ణయం తీసుకుంది.ఐపిఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించినందుకు గాను అతడిపై ఇండియన్ ప్రీమియర్ లీగ్ అడ్వైజరీ కమిటీ ఈ చర్య చేపట్టింది. ఆర్టికల్ 2.8 లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు తేల్చింది. కాగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో తాజాగా జరిగిన ఉత్కంఠ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 20 పరుగుల తేడాతో ఓడిపోయిన నేపథ్యంలో ఈ వివాదం ఏర్పడింది. సంజు శాంసన్ 86 పరుగులతో ఒక్కడే తన బ్యాట్‌తో పోరాడాడు. క్రీజులో దూకుడుగా ఆ డిన సంజు ముఖేశ్ కుమార్ వేసిన 16వ ఓవర్లో షార్ట్ పిచ్ బాల్‌ను లాంగాన్ వైపు సిక్సర్ బాదేందుకు ప్రయత్నం చేశాడు. అయితే బౌండరీ లైన్ వద్ద ఉన్న హోప్ బంతిని క్యాచ్‌ను పట్టుకున్నాడు. క్యాచ్ పట్టగానే అతడి ఎడమ పాదం బౌండరీ హద్దును తాకింది. అంటే దాదాపుగా తాకినట్లు రీప్లేలో కనిపించింది. అతడి షూకు, బౌండరీ లైన్‌కు మధ్య అస్సలు ఖాళీనే కనిపించ లేదు. కానీ రీప్లే చూసి మూడో అంపైర్ ఔట్ ప్రకటించాడు. బాల్ బౌండరీ హద్దును తాకిందని చెప్పడానికి స్పష్టమైన ఆధారం కనిపించ లేదు. దీంతో సంజు అసంతృప్తి వ్యక్తం చేశాడు. అంపైర్‌తో దీనిపై వాదించినా ఫలితం దక్క లేదు. ఈ నేపథ్యంలో వివాదాస్పద ఔట్‌తో క్రీజును విడిచాల్సి వచ్చింది. దీంతో రాజస్థాన్ రాయల్స్ ఓటమి బాధ తప్పలేదు. దీన్ని దృష్టిలో మ్యాచ్ రిఫరీ నిర్ణయం మేరకు ఐపిఎల్ అడ్వైజరీ కమిటీ జరిమానాను విధించింది.

# పాక్ సిరీస్ నుండి ఐర్లాండ్ పేసర్ ఔట్




**ఢిల్లీ:** దేశం కంటే ఇండియన్ ప్రీమియరల్ లీగ్ (ఐపిఎల్)కే ప్రాధాన్యత ఇస్తూ ఐర్లాండ్ ఫాస్ట్ బౌలర్ జోష్ లిటిల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఈ స్టార్ పేసర్ అంతర్జాతీయ మ్యాచ్‌ల కంటే ఐపిఎల్ ఆడటానికే ఆసక్తి చూపిస్తూ పాకిస్థాన్ సిరీస్ నుండి తప్పుకున్నాడు. జోష్ లిటిల్ పాకిస్థాన్‌తో జరగబోయే మూడు టీ 20 మ్యాచ్‌ల సిరీస్‌లో ఆడాల్సి ఉంది. అయితే ఈ సిరీస్ నుండి అతడు అనూహ్యంగా వైదొలగాడు. జూన్ 1వ తేదీ నుండి టీ 20 వరల్ట్ కప్ జరగనుంది.

వెస్టిండీస్, అమెరికా ఈ మెగా టోర్నీకి సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ప్రతిష్టాత్మకమైన ఈ ప్రపంచ కప్ సమరానికి ఐర్లాండ్ తమ 15 మందితో కూడిన ప్రాబబుల్స్‌ను ప్రకటించింది. పాల్ స్టిర్లింగ్ ఈ జట్టుకు కెప్టెన్సీ చేయున్నాడు. ఈస్క్వాడ్‌లో జోష్ లిటిల్‌కు స్థానం దక్కింది. ప్రస్తుతం లిటిల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఈ 17వ సీజనులో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతూ బిజీగా ఉన్నాడు. వరల్డ్ కప్‌కు ముందు ఐర్లాండ్ జట్టు పాకిస్థాన్, నెదల్లాండ్స్‌తో టీ 20 సిరీస్ ఆడనుంది. పాకిస్థాన్‌తో మూడు టీ 20 మ్యాచ్‌లు ఈ నెల 10 నుండి 14వ తేదీ వరకూ జరగనున్నాయి. ఈ సిరీస్ తర్వాత ఈ నెల 19 నుండి 24 వరకూ నెదర్లాండ్స్, స్కాట్‌లాండ్‌లతో సిరీస్ ఆడాల్సి ఉంది. అయితే ఈ రెండు సిరీస్‌లకు లిటిల్ దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాడు. ప్రపంచ కప్ సమయానికి లిటిల్ ఐర్లాండ్ జట్టులో చేరతాడు. ఒక వేళ గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్‌కు అర్హత సాధించకుంటే ట్రై సిరీస్‌కు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. 2023 సీజన్‌లో 10 మ్యాచ్‌ల్లో 7 వికెట్లు తీసి సత్తా చాటిన ఈ ఐరిస్ పేసర్ ఈ సీజన్‌లో మాత్రం ఒకటే మ్యాచ్ ఆడాడు. ఈ నెల 4న రాయల్ ఛాలెంజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడు 4 ఓవర్లలో 45 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు.

# ఐసిసి అవార్డు రేసులో ప్లేయర్లు



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అవార్డు రేసు పలువురు ప్లేయర్లు పోటీ పడుతున్నారు. క్రికెట్ కౌన్సిల్ తాజాగా ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు నామినీస్‌ను ప్రకటించింది. పురుషుల విభాగంలో పసికూన జట్లకు చెందిన ఇద్దరు పాకిస్థాన్ స్పీడ్‌స్టర్ షాహీస్ అఫ్రిది పోటీ పడుతున్నారు. యూఏఈ కెప్టెన్ మహ్మద్ వసీం, నమీబియా సారథి గిర్హార్డ్ ఎరాస్మాస్‌లు అవార్డు బరిలో నిలిచారు. ఇక మహిళల విభాగంలో హేలీ మాథ్యూస్, చమరి ఆటపట్టు, లారా వోల్వార్డ్‌త్‌లు అవార్డు బరిలో పోటీపడుతున్నారు. ఒమన్ పర్యాటనలో నమీబియా కెప్టెన్ ఎరాస్మస్ ఆల్ రౌండ్ షోతో మెరిశాడు. సిరీస్ డిసైడర్‌లో అతడు ఆరు సిక్సర్లతో 29 బంతుల్లోనే 64 పరుగులు బాదాడు. దాంతో నమీబయా 62 పరుగుల తేడాతో గెలిచింది. యూఏఈ కెప్టెన్ వసీం ఏసీసీ ప్రీమియర్ కప్‌లో చితకొట్టాడు. ఇక ఒమన్‌పై బౌండరీలతో వసీం విరుచుకు పడ్డాడు. టీ 20ల్లో మూడో సెంచరీ నమోదు చేశాడు. అలాగే పాకిస్థాన్ టీ 20 జట్టు మాజీ కెప్టెన్ అఫ్రిది న్యూజిలాండ్‌పై నిప్పులు చెరిగాడు. 3/13, 4/30 గణాంకాలతో పాక్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇక మహిళల విభాగంలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ పోటీలో ఉన్న లారా శ్రీలంక పర్యటనలో అదరగొట్టింది. ఒక హాఫ్ సెంచరీతో కలిపి మూడు వన్డేల సిరీస్‌లో 335 పరుగులు కొట్టింది. అలాగే పాక్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో విండీస్ చిచ్చర పిడుగు మాథ్యూస్ దంచి కొట్టింది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుపొందింది. ఇక చమరి ఆటపట్టు టీ 20 సిరీస్‌లో సఫారీ బౌలర్లకు చుక్కలు చూపింది.

# వాణిజ్యం

# ‘సంపద పన్నుతో బిలియనీర్లు తరలిపోయే ముప్పు’



**ముంబై, మే 8:** దేశంలో సంపద పన్ను విధించడం ద్వారా భారత్ నుంచి వ్యాపార వేత్తలు దుబాయ్ వంటి దేశాలకు తరలిపోయే అవకాశం ఉందని రాజకీయ ఆర్థిక వేత్త, రచయిత గౌతమ్ సేన్ హెచ్చరించారు. సంపద పన్ను అనేది రూ.కోటి కంటే ఎక్కువ ఆదాయం, కంపెనీ ఆదాయం రూ.10 కోట్ల కంటే ఎక్కువ ఉన్న వ్యక్తిపై విధిస్తారు. ఈ పన్ను విధానం వల్ల అంబానీలు, అదానీలు, మహీంద్రాలు, టాటాలు, టాప్ 500 లేదా అంతకంటే తక్కువ మంది ధనవంతులు, బిలియనీర్ వర్గం వారు పన్నులు తక్కువగా ఉండే దేశాలకు వలస వెళ్లడానికి ఆసక్తిచూపిస్తారు. దీని వల్ల దేశం గణనీయమైన సంపదను కోల్పోతుందని ఆయన అన్నరు. దుబాయ్‌లో ఆదాయపు పన్ను లేకపోవడం వల్ల ఇప్పటికే 70 శాతం మంది అక్కడికి వెళ్లారు. సంపద పన్ను ప్రవేశ పెట్టినట్లయితే మిగిలిన వారు సైతం యుఎఇలో తమ వ్యాపారాలను తిరిగి నమోదు చేసుకుంటారని గౌతమ్ సేన్ తెలిపారు. ఉదాహరణకు స్వీడన్ చరిత్రలో ప్రపంచంలోనే అత్యధిక పన్ను విధించే దేశాలలో ఒకటిగా ఉండగా, చాలా మంది ధనవంతులు పన్నుల భారాన్ని భరించలేక ఇతర దేశాలకు తరలిపోవడంతో స్వీడన్ వారసత్వపు పన్నును తీసివేసింది. ఐకియా యజమాని కూడా స్వీడన్ నుంచి వలస వచ్చారని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. సంపద పన్ను విధించడం ద్వారా భారత్‌కు తీవ్ర నష్టమని ఆర్థికవేత్త హెచ్చరిస్తున్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, భారత ఆర్థిక వ్యవస్థ చాలా బాగా పని చేస్తోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ. మనం 8శాతానికి చేరుకోగలిగితే, సాధ్యమేనని నేను భావిస్తున్నాను. ఆర్థిక వ్యవస్థ పరిమాణం 14 సంవత్సరాలలో మూడు రెట్లు పెరుగుతుంది. ఇది 7 లక్షల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని భావిస్తున్నట్లు ఆర్థికవేత్త, రచయిత గౌతమ్ సేన్ అన్నారు.

# స్టోరేజ్ టెక్నాలజీస్ లిస్టింగ్ భేష్


**ముంబై, మే 8:** దేశీయ స్టాక్ మార్కెట్లో స్టోరేజీ టెక్నాలజీస్ అండ్ ఆటోమేషన్ ఐపిఒ ఎంట్రీ ఇచ్చింది. కంపెనీ షేర్లు అలాట్‌మెంట్‌లో పొందిన ఇన్వెస్టర్లు లాభాల మత్తులో సంతోషంగా గడుపుతున్నారు. మార్కెట్లోకి 90శాతం ప్రీమియం రేటుతో ఒక్కో షేరు రూ.148.20 వద్ద అడుగుపెట్టిన విషయం విదితమే. వాస్తవానికి కంపెనీ ఇష్యూ గరిష్ట ధర సబ్‌స్క్రిప్షన్ సమయంలో రూ.78గా ఉంది. రిటైల్ ఇన్వెస్టర్ల బెట్టింగ్ కోసం ఐపిఒ ఏప్రిల్ 30న తెరచుకుని మే 3న ముగిసింది. బంపర్ లిస్టింగ్ నమోదు చేసిన ఐపిఒ అరంగేట్రం తర్వాత నెలకొన్న కొనుగోళ్ల పోటీతో స్టోరేజ్ టెక్నాలజీస్ అండ్ ఆటోమేషన్ షేర్లు 5శాతం ఎగువ సర్క్యూట్‌కు చేరి రూ.155.59కి చేరుకున్నాయి. స్టోరేజ్ టెక్నాలజీస్ షేర్లు మొదట రోజునే పెట్టుబడిదారుల డబ్బును రెట్టింపుచేశాయి. తాజా ఐపిఒ నుంచి కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.29.95 కోట్లను విజయవంతంగా సమీకరించింది. బిఎస్ఇ ఎన్ఎమ్ఇ కేటగిరీలో జాబితా అయిన కంపెనీ అక్టోబర్ 2010లో స్థాపించబడింది. ఈ కంపెనీ స్టోరేజ్ ర్యాకింగ్ సిస్టమ్స్ వ్యాపారంలోఉంది. ఐపిఒ పూర్తికి ముందు కంపెనీలో ప్రమోటర్ల వాటా 100 శాతంగా ఉండగా, ప్రస్తుతం అది 70.90 శాతానికి తగ్గింది. స్టోరేజ్ టెక్నాలజీస్ అండ్




ఆటోమేషన్ యొక్క ఐపిఒ మొత్తం 278.82 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 242.74 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకోటా 577.02 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 117.86 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడి కోసం లాట్ పరిమాణాన్ని 1600 షేర్లుగా నిర్ణయించడంతో వారు పాల్గొనేందుకు కనీస మొత్తంగా రూ.1,24,800 ఇన్వెస్ట్ చేశారు.

# విమాన రంగంలో టాటాలకు గడ్డుకాలం..70 సర్వీసులు రద్దు

**ముంబై, మే 8:** టాటా గ్రూప్ ఏవియేషన్ వ్యాపారం అతిపెద్ద కుదుపులకు లోనవుతోంది. ఒక దాని తర్వాత మరొక కంపెనీలో ఉద్యోగులు వరుస సిక్‌లీవ్ పెడుతూతమ నిరసనను వ్యక్తంచేస్తున్నారు. దీంతో టాటాగ్రూప్ తన విమాన సేవలను భారీగా క్యాన్సిల్‌చేస్తోంది. అప్పుల్లో ఉన్న ఎయిర్ ఇండియాను టాటా గ్రూప్ కొనుగోలు చేసిన విషయం విదితమే. అప్పటికే ఈ గ్రూప్ విస్తారా విమానయాన సంస్థను నడుపుతోంది. అయితే కొనుగోలు తర్వాత విమానయాన సంస్థలను ఏకీకృతం చేయాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఎఐఎక్స్ కనెక్ట్ ఎయిరిండియాలో విస్తారాను విలీనం చేయాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ఈ విలీనంపై ఉద్యోగుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సంస్థాగతంగా నిర్వహణ లోపాలు, ఉద్యోగులపై అనుసరిస్తున్న వైఖరిపైనా ఉద్యోగులు గుర్రుగా ఉన్నారు. వివరాల్లోకి వెళితే గత కొత్త కాలంలో విస్తారా పైలట్లు తమ వేతన సవరింపులకు నిరసనగా సిక్‌లీవ్ పెట్టడం కంపెనీ వ్యాపారాన్ని భారీగా దెబ్బతీసింది.



ఈ క్రమంలో టాటా గ్రూప్ అనేక విమాన సర్వీసులను రద్దు చేయడంపై రెగ్యులేటర్ డిజిసిఎ సైతం వివరణ కోరింది. అయితే ఇప్పుడు టాటాల యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లోనూ సమస్యలు మొదలయ్యాయి. కంపెనీలోని క్రూ ఉద్యోగులు ఏకకాలంలో అనారోగ్య కారణాలు చూపుతూ సెలవు తీసుకోవడంతో 70విమాన సేవలను కంపెనీ నిలిపి వేసినట్లు వెల్లడైంది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు 70కిపైగా అంతర్జాతీయ, దేశీయ విమానాలను రద్దు చేసినట్లు ఎయిర్‌లైన్స్ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. తమ క్యాబిన్ సిబ్బందిలోని ఒకవిభాగం గత రాత్రి నుంచి చివరి నిమిషంలో అనారోగ్యంతో ఉన్నట్లు తెలియటంతో కొన్ని విమానసేవలను ఆలస్యంగా నిర్వహిస్తుండగా, మరికొన్ని ఏకంగా రద్దుచేయాల్సిన పరిస్థితి వచ్చినట్లు కంపెనీ వెల్లడించింది. అయితే దీని వెనక కారణాలను తెలుసుకునేందుకు సిబ్బందితో చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. దీంతో ప్రయాణికులకు కలిగే అసౌకర్యాన్ని వీలైనంత త్వరగా తగ్గించాలని ప్రయత్నిస్తున్నట్లు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పేర్కొన్నారు. ఈ క్రమంలో టిక్కెట్ క్యాన్సిల్‌అయిన వారికి రీఫండ్‌తో పాటు కాంప్లిమెంటరీ రీషెడ్యూలింగ్ అవకాశాన్నికల్పిస్తోంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బుధవారం ఉదయం కొచ్చిన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి మధ్యప్రాచ్య నగరాలకు అనేక విమానసేవలను రద్దుచేసింది. దీనిపై వందలాది మంది ప్రయాణికులు నిరసనవ్యక్తం చేశారు. తమ ప్రయాణాన్ని సులభతరం చేయడానికి తాజా టిక్కెట్లు లేదా వెంటనే రీఫండ్‌లనుడిమాండ్ చేశారు. విమానాల రద్దు కారణంగా తమ ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని చాలా మంది ఆందోళన చెందుతున్నారు. బుధవారం షార్జా, దామామ్, మస్కట్, బహ్రెయిన్ నుంచి కొచ్చిలో దిగాల్సిన విమానాలు కూడా రద్దు చేయబడినట్లు తెలిసింది.

# హీరో మోటార్స్ ఆదాయం రూ.1,016 కోట్లు..

**న్యూఢిల్లీ, మే 8:** ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ కంపెనీ హీరో మోటోకార్ప్ తన ఆర్థిక ఫలితాలను విడుదల చేసింది. కంపెనీ మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికానికి నికర లాభం యేడాది క్రితంతో పోలిస్తే 18.4 శాతం పెరిగి రూ.1,016 కోట్లకు చేరుకుందని ప్రకటించింది. బలమైన వాల్యూమ్ వృద్ధి, కొత్త ఉత్పత్తులు విపణిలోకి రావడం, కమొడిటీ ఖర్చులను తగ్గించడం, అధిక సగటు అమ్మకపు ధరల నేపథ్యంలో కంపెనీ లాభం గతంతో పోలిస్తే పెరిగిందని హీరో మోటోకార్ప్ ఒక ప్రకటనలో పేర్కొంది. అలాగే యేడాది ప్రాతిపదికన రాబడి ఎఫ్‌వై23లో నాలుగో త్రైమాసికంలో రూ.8,307 కోట్లతో పోలిస్తే ఇప్పుడు 15 శాతం పెరిగి రూ.9,510 కోట్లకు చేరుకుంది. బోర్డు మీటింగ్‌లో ఒక్కో షేరుకు రూ.40 తుది డివిడెండ్‌ఇవ్వడానికి అంగీకరించారు. పూర్తి ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం 11శాతం పెరిగి రూ.37,456 కోట్లకు చేరుకోవడంతో నికర





లాభం యేడాది ప్రాతిపదికన 36శాతం పెరిగి రూ.3,968 కోట్లకు చేరుకుంది. హీరో మోటోకార్ప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నిరంజన్ గుప్తా మాట్లాడుతూ, కొత్త ఉత్పత్తులు లాంచ్ చేయడం, నెట్‌వర్క్ అప్‌గ్రేడ్, కస్టమర్ సంతృప్తిపై మా దృష్టి కేంద్రీకరించడం కొత్త శిఖరాలకు నడిపించిందని అన్నారు. ఎఫ్‌వై24లో ప్రీమియం, 125 సిసి సెగ్మెంట్‌లో కొత్త లాంచ్‌ల నేపథ్యంలో మార్కెట్ షేర్ లాభాలను పెంచుకుంటాము. అలాగే రాబోయే సంవత్సరాల్లో ఎలక్ట్రిక్ వాహనాలలో పెద్ద పురోగతిని చూస్తామని నిరంజన్ గుప్తా పేర్కొన్నారు.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. లోక్‌సభ ఎన్నికల వేళ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడమే దీనికి కారణం. చివరికి సెన్సెక్స్ 45.46పాయింట్లు క్షీణించి 73,466.39 పాయింట్లవద్ద నిలిచింది. నిఫ్టీ మాత్రం క్రితం ముగింపు 22,302.50 పాయింట్ల వద్దే స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.51గా ఉంది. ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎల్‌అండ్‌టి, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధర 82.27 డాలర్లుగా ఉంది.

# కెనరాబ్యాంకు నికరలాభం 18% వృద్ధి

**ముంబయి, మే 8:** ప్రభుత్వరంగంలోని కెనరా బ్యాంకు నాలుగో త్రైమాసికంలో 18శాతం నికర లాభాల్లో వృద్ధిని నమోదుచేసింది. ఎక్కువ రాబడులు, తక్కువ కేటాయింపులతో బ్యాంకు నికర వడ్డీ ఆదాయాన్ని కూడా గణనీయంగా పెంచుకోవడంతో లాభాలు ఆర్జించింది. నికరవడ్డీ ఆదాయం 9580.2కోట్లరూపాయలు ఆర్జించినట్లు వెల్లడించింది. బ్యాంకు నికరలాభాల్లో 18.3శాతం పెరిగింది. 3757 కోట్లరూపాయలు ఆర్జించినట్లు వెల్లడించింది. మార్కెట్‌నిపుణులు అంచనాలు మాత్రం 3744.57కోట్లు అని అంచనావేసినా అంచనాలను అధిగమించి లాభాలు ఆర్జించింది. క్రమానుగతంగాచూస్తే బ్యాంకు 2.7శాతం పెరుగుదలను నమోదుచేసింది. స్థూల నిరర్ధకఆస్తులు 4.39 శాతం నుంచి 4.23శాతానికి పెరిగాయి. నికర నిరర్ధక ఆస్తులుచూస్తే 1.32శాతం నుంచి 1.27శాతానికి తగ్గాయి. బ్యాంకు నికరవడ్డీ ఆదాయం లాభదాయకతను పెంచేవిధంగా మెరుగుపడింది. మూడో త్రైమాసికంలో 3.02 శాతం ఉంటే నాలుగో త్రైమాసికానికి 3.05శాతం పెరిగింది. ఇక బ్యాంకు రానిబాకీల కేటాయింపులు కూడా తగ్గాయి. వార్షిక పద్ధతిలో చూస్తే 20శాతం తగ్గి 2481.8 కోట్లుగా ఉంది. రుణవ్యయాలు 21బేసిస్ పాయింట్లు తగ్గి 0.96శాతంగా ఉన్నాయి. కేటాయింపుల కవరేజి నిష్పత్తి 89.10శాతంగా ఉంది. అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 179 బేసిస్ పాయింట్లుగా ఉంది. నిర్వహణ వ్యయాలు కొంతమేర పెరిగాయి 20.7శాతం పెరిగి 7410 కోట్లుగా ఉన్నాయి. ఈమొత్తంలో ఉదోనయగుల ఖర్చులే 20శాతం పెరిగాయి. 4458 కోట్లు నుంచి 20శాతం పెరిగినట్లు బ్యాంకు స్టాక్ ఎక్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది.



# క్షీణించిన పేటీఎం షేర్లు..

**ముంబై, మే 8:** దేశంలోని ఫిన్‌టెక్ స్టార్టప్ సంస్థ పేటిఎం పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. తాజా డేటా ప్రకారం పేటిఎం డిజిటల్ చెల్లింపుల వ్యాపారం తగ్గుదలనుసూచిస్తోంది. దీంతో వరుసగా 10వ రోజున పేటిఎం షేర్లు దేశీయ స్టాక్ మార్కెట్‌లో క్షీణించాయి. బుధవారం పేటిఎం షేర్లు 4శాతం మేర క్షీణించి రూ.320 స్థాయికి పడిపోయింది. ప్రస్తుతం ఫిన్‌టెక్ సంస్థకు కీలక రుణ భాగస్వాముల్లో ఒకరైన ఆదిత్య బిర్లా ఫైనాన్స్ రుణాలు అందించేందుకు నిరాకరించినట్లు నివేదికలు మార్కెట్లో వస్తున్నాయి. వాస్తవానికి పేటిఎం కస్టమర్ల నుంచి రీపేమెంట్స్ డిఫాల్ట్‌లను బిర్లా ఫైనాన్స్ కారణంగా చూపినట్లు తెలుస్తోంది. ఇది కంపెనీకి ఆర్‌బిఐ ఆంక్షల తర్వాత పెద్ద ఎదురుదెబ్బగా చెప్పుకోవాలి. కొంత మంది పేటిఎం వినియోగదారులకు గతంలో అందించిన ప్రీఅప్రూవ్డ్ రుణ లిమిట్ ఇప్పటికే బిర్లా ఫైనాన్స్ క్లోజ్ చేయడం మరింతగా బలాన్ని జోడిస్తోంది. 2024లో ఇప్పటి వరకు పేటిఎం కంపెనీ షేర్లు దాదాపు 50శాతం క్షీణతను చూశాయి. పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఇటీవల రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కఠిన ఆంక్షల తర్వాత ఆదిత్య బిర్లా ఫైనాన్స్‌తో పాటు, పిరమల్ ఫైనాన్స్, క్లిక్స్ కేపిటల్ వంటి ఇతర రుణదాతలు కూడా ఫిన్‌టెక్ కంపెనీతో భాగస్వామ్యాన్ని ఉపసంహరించుకున్నాయని నివేదికలు తెలిపాయి. అలాగే మార్చిలో 1,230.04 మిలియన్లుగా ఉన్న పేటిఎం యుపిఐ లావాదేవీలు, ఒక్క నెలలో 9శాతం క్షీణించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.